Postel No. MBN/08/2016-2018




పురాతనమైన సమస్తరోగాలకు

ఆయుర్వేద చికిత్స

మూల వ్యాధి, తెల్లమచ్చలు,పక్షవాతములతోపాటు అన్ని రకాల రోగాలకు వనమూలికలతో వైద్యచేయబడును.

శ్రీ దత్తత్రిలింగేశ్వరామాలయము

నారాయణపేట రోడు,ఊట్కూర్‌మండలం

మహబూబ్‌నగర్ జిల్లా సెల్ 9640418895


# వార్తాతరంగాలు

జాతీయ తెలుగు దిన పత్రిక


website: www.vaarthatarangalu.com email:vtarangalu.222208@gmail.com

Published from mahabub nagar | సంపుటి :24 | సంచిక :270 | సంపాదకులు: కోటకొండ ఎల్ల విజయరాజు | గురువారం 22 జనవరి 2026 | పేజీలు :12 | వెల రూ5 /-


# బొంద రాజకీయాలు

**హైదరాబాద్, జనవరి 21:**తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం “బొంద పెట్టాలి” అనే పదం చుట్టూ పెద్ద దుమారమే రేగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు, దానికి బీఆర్‌స్ ఇస్తున్న కౌంటర్లు ఇప్పుడు రాష్ట్రంలో హాట్ టాపిక్ అయ్యాయి. ఖమ్మం వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు తెరలేపాయి. ఒకప్పుడు తాను పెరిగిన తెలుగుదేశం పార్టీని తెలంగాణలో నామరూపాలు లేకుండా చేసిన కేసీఆర్ పై రేవంత్ తన కసిని వెళ్లగక్కారు. అయితే, దీనికి బీఆర?స్ ఇస్తున్న రిటార్ట్ రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది.రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ముఖ్యమంత్రి అయినప్పటికీ, ఆయన రాజకీయ ప్రస్థానం టీడీపీ నుంచే మొదలైంది. తెలంగాణలో నేడు టీడీపీకి బలమైన




నాయకత్వం లేకపోయినా, క్షేత్రస్థాయిలో ఆ పార్టీ సానుభూతిపరులు, కేడర్ ఇంకా ఉన్నారు. గత ఎన్నికల్లో టీడీపీ పోటీకి దూరంగా ఉండటంతో, ఆ ఓటు బ్యాంకులో మెజారిటీ కాంగ్రెస్?కు మళ్లినట్లు విశ్లేషణలు ఉన్నాయి. ఏపీలో చంద్రబాబుకు వ్యతిరేకంగా కేసీఆర్, జగన్ చేతులు కలిపారనే భావన టీడీపీ అభిమానుల్లో బలంగా ఉంది. దీనిని క్యాష్ చేసుకునేందుకే రేవంత్ రెడ్డి “టీడీపీని దెబ్బతీసిన కేసీఆర్ ను, ఆయన బీఆర్‌స్ పార్టీని బొంద పెట్టాలి” అంటూ సెంటిమెంట్ అస్త్రాన్ని ప్రయోగించారు.రేవంత్ వ్యాఖ్యలపై బీఆర?స్ అగ్రనేతలు తీవ్రంగా స్పందిస్తూ ఒక చారిత్రక కోణాన్ని ముందుకు తెచ్చారు. తెలుగుదేశం పార్టీ పుట్టిందే కాంగ్రెస్ వ్యతిరేక భావజాలంపైన..! ఎన్టీఆర్ తన జీవితాంతం - మిగతా3లో

## సొంత ఆయిల్ ఉత్పత్తిపై భారత్ దృష్టి...



**న్యూఢిల్లీ, జనవరి 21:**భారత్ ప్రపంచంలో చమురు వినియోగ దేశాల్లో రెండోస్థానంలో ఉంది. మొదటిస్థానంలో చైనా ఉంది. భారత్? 90 శాతం చమురును విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటోంది. మూడేళ్ళుగా జరుగుతున్న ఉక్రెయిన్?--రష్యా యుద్ధంతో అమెరికా, యూరోపియన్? యూనియన్? దేశాలు రష్యా ఆయిల్? దిగుమతులు నిలిపివేశాయి. ఈ నేపథ్యంలో మిత్రదేశమైన రష్యాకు భారత్ అండగా నిలిచింది. మరోవైపు రష్య కూడా బహిరంగ మార్కెట్? కన్నా తక్కువ ధరకు ఇంధనం సరఫరా చేస్తోంది. అయితే దీనిని అమెరికా జీర్ణించుకోవడం లేదు. ఈ కరణంగానే అమెరికా అధినేత డొనాల్డ్? ట్రంప్ భారత్ పై 25 శాతం అదనపు - మిగతా3లో




## హైదరాబాద్ లో దావోస్ ఫాలో అప్

**హైదరాబాద్ జనవరి 21:**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక కీలక ప్రతిపాదన చేశారు. ప్రపంచ ఆర్థిక సదస్సు ఫాలోఅప్ సదస్సును ప్రతి సంవత్సరం తెలంగాణలో నిర్వహించాలని ఆయన సూచించారు. దావోస్?లో జరుగుతున్న సదస్సులో ఆయన ఈ అంశాన్ని ప్రస్తావించారు. ప్రతి సంవత్సరం జులైలో హైదరాబాద్ నగరంలో ఫాలోఅప్ సదస్సు నిర్వహించాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రి ప్రతిపాదనకు ప్రముఖ వ్యాపారవేత్తలు, పాలసీ నిర్ణేతలు మద్దతు తెలిపారు.ఇదిలా ఉండగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో బ్లైజ్ కో ఫౌండర్ సీఈవో దినకర్ మునగాల సమావేశమయ్యారు. హైదరాబాద్ లో బ్లైజ్ ఆర్ అండ్ డీ సెంటర్ విస్తరణకు తెలంగాణ ప్రభుత్వంతో ఆయన ఎంవోయూ కుదుర్చుకున్నారు. దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ లైఫ్ సైన్సెస్ పాలసీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

**భారత సీఈవోలకు ట్రంప్ విందు**

దావోస్ పర్యటనలో భాగంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏర్పాటు చేయనున్న ప్రత్యేక విందుకు ఏడుగురు భారతీయ సీఈఓలకు ఆహ్వానం అందినట్లు సమాచారం. దావోస్?లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు వివిధ దేశాధినేతలు, వ్యాపారవేత్తలు, రాజకీయ ప్రముఖులు తరలి వస్తున్నారు. ఆరేళ్ల తర్వాత అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఈ సదస్సులో పాల్గొననుండటం విశేషం. ప్రపంచ ఆర్థిక సదస్సులో ఆయన పాల్గొనడం ఇది మూడోసారి.ట్రంప్ - మిగతా3లో

## బ్లైజ్ సంస్థతో తెలంగాణ ప్రభుత్వం అవగాహన ఒప్పందం

**హైదరాబాద్:**ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో చేపడుతున్న కార్యక్రమాలను వేగవంతం చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం దావోస్లో కాలిఫోర్నియాకు చెందిన బ్లైజ్ సంస్థతో అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది. డేటా సెంటర్ ఆర్టిఫిషియల్ కంప్యూటింగ్కు తక్కువ శక్తి వినియోగించే ఏఐ హార్డ్వేర్, ఫుల్-స్టాక్ సాఫ్ట్వేర్ను బ్లైజ్ సంస్థ అభివృద్ధి చేస్తోంది.వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో బ్లైజ్ కో-ఫౌండర్, సీఈఓ దినాకర్ మునగాలా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జరిగిన చర్చల అనంతరం ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇప్పటికే బ్లైజ్ సంస్థ హైదరాబాద్లో రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్, ఇంజినీరింగ్ సెంటర్ను నిర్వహిస్తోంది. తమ ఆర్ అండ్ డీ సెంటర్ను విస్తరించాలని భావిస్తోంది. హెల్త్కేర్ డయాగ్నోస్టిక్స్, మాన్యుఫ్యాక్చరింగ్ ఆటోమేషన్, ఎనర్జీ ఎఫిషియెన్సీ వంటి రంగాల్లో ఏఐ ద్వారా పరిష్కారాలను పైలట్ ప్రాజెక్టులుగా అమలు చేసే అవకాశాలపై కూడా చర్చ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, తెలంగాణను ఏఐ డేటా సెంటర్ హబ్గా తీర్చిదిద్దడం.. వచ్చే రెండు దశాబ్దాల్లో 3 ట్రిలియన్ డాలర్ల - మిగతా3లో



## వివాదాల్లో కొండా సురేఖ..



**హైదరాబాద్, జనవరి 21**:తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వివాదాలలో చిక్కుకోవడం పరిపాటిగా మారిపోయింది. అయితే తొలిసారిగా ఆమె ప్రమేయం లేకుండానే ఈసారి ఆమె శాఖలో వివాదం ఏర్పడింది. అది కాస్త ఏకంగా ఉద్యోగుల నిరసనకు దారి తీసే అవకాశం కనిపిస్తోంది. దీనికి సంబంధించిన కథనాలు మీడియాలో విస్తృతంగా కనిపిస్తున్నాయి.కొండా సురేఖ అటవీశాఖ తో పాటు దేవాదాయ శాఖను కూడా పర్యవేక్షిస్తున్నారు.దేశదేశాలలో ఇతర విభాగాల అధికారుల వలసలను నివారించడానికి ఆమె డిప్యూటేషన్ల ప్రక్రియను రద్దు చేశారు. గత ఏడాది జూన్లోనే సురేఖ ఆదేశాలు జారీ చేశారు. సొంత శాఖ అధికారుల ప్రయోజనాలను కాపాడేందుకు ఆమె ఈ నిర్ణయం తీసుకున్నారు. కానీ దేవాదాయ శాఖలో ఇతర విభాగాల అధికారులు వలసలు మొదలుపెట్టారని తెలుస్తోంది. సురేఖ ఇచ్చిన ఆదేశాలను సైతం ఉన్నత అధికారులు పక్కన పెట్టారని.. డిప్యూటేషన్లను వేగవంతం చేశారని తెలుస్తోంది. ఈ వ్యవహారం దేవాదాయ శాఖలో చర్చనీయాంశంగా మారింది.సచివాలయం స్థాయిలో ఈ దస్త్రాలు కదులుతున్నాయని.. ఆలయ కార్య నిర్వహణ అధికారి నుంచి మొదలు పెడితే సహాయ కమిషనర్ - మిగతా3లో

## మరో ప్రాజెక్టు కోసం 4,200 ఎకరాల భూసేకరణ

**మహబూబ్ నగర్ జనవరి 21:**కొడంగల్-నారాయణపేట ఎత్తిపోతల పథకానికి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ప్రాజెక్టు కోసం 4,200 ఎకరాల భూసేకరణకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. లక్ష ఎకరాలకు సాగునీరు అందించే ఈ పథకానికి త్వరలోనే పర్యావరణ అనుమతులు లభించే అవకాశం ఉంది. రూ.4,885 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ ప్రాజెక్టు పనులు వేగవంతం కానున్నాయి. ఈ ప్రాజెక్టు నిర్మాణం ద్వారా వికారాబాద్, నారాయణపేట జిల్లాలోని పలు మండలాలకు సాగు నీరు అందించనున్నారు.ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో నిర్మించ తలపెట్టిన కొడంగల్-నారాయణపేట ఎత్తిపోతల పథకానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ



ప్రాజెక్టు కోసం 4,200 ఎకరాల భూసేకరణ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. త్వరలోనే ఈ పథకానికి పర్యావరణ అనుమతులు జారీ అయ్యే అవకాశం ఉంది. దీనికోసం రాష్ట్రస్థాయి పర్యావరణ ప్రభావ మదింపు మండలి హైదరాబాద్?లో సోమవారం సమావేశమైంది. గతంలో జరిగిన బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ నివేదికలను పరిశీలించి, ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ ఎత్తిపోతల పథకం ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.ఈ ఎత్తిపోతల పథకం పూర్తయితే.. వికారాబాద్, నారాయణపేట జిల్లాల పరిధిలోని కోస్గి, నారాయణపేట, దౌల్తాబాద్, బొంరాస్?పేట, కొడంగల్, ధన్వాడ, ఊట్కూరు, మక్తల్, మద్దూర్, దామరగిద్ద - మిగతా3లో

## మున్సిపల్ ఎన్నికల బరిలో కవిత

**హైదరాబాద్, జనవరి 21:**బీఆర్‌స్ నుంచి బయటకు వచ్చిన కల్వకుంట్ల కవిత.. కొత్త పార్టీ ఏర్పాటు దిశగా కసరత్తు ముమ్మరం చేస్తున్నారని వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్?తో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారని ప్రచారం జరిగింది. త్వరలోనే కొత్త రాజకీయ పార్టీ ప్రకటించే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ క్రమంలో త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో.. తెలంగాణ జాగృతి నేతలు బరిలోకి దిగే అవకాశం ఉందని.. ఈ మేరకు కవిత కసరత్తు చేస్తున్నారని వార్తలు వస్తున్నాయి.బీఆర్‌స్ నుంచి బయటకు వచ్చిన కల్వకుంట్ల కవిత.. కొత్త పార్టీ ఏర్పాటు దిశగా కసరత్తు ముమ్మరం చేస్తున్నారని వార్తలు వస్తున్నాయి. అందులో భాగంగా రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్?తో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ప్రచారం జరిగింది. త్వరలోనే కొత్త రాజకీయ పార్టీ ప్రకటించే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో మరో వార్త రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కూడా.. కవిత నేతృత్వంలోని తెలంగాణ జాగృతి బరిలోకి దిగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.తెలంగాణలో త్వరలో మున్సిపల్



ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే మేయర్లు, చైర్ పర్సన్ల రిజర్వేషన్లు ఖరారయ్యాయి. మొత్తం పదవుల్లో 50 శాతాన్ని మహిళలకు కేటాయించినట్లు అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ ఎన్నికల్లో జాగృతి నేత లు బరిలో దిగుతార?ని వార్తలు వస్తున్నాయి. ఆశావహులతో - మిగతా3లో

## రైతు భరోసాపై సర్కార్ మౌనం మార్చి వరకు కష్టమేనా.?

**హైదరాబాద్:** రైతుభరోసాపై సర్కార్ మౌనం మార్చి వరకు కష్టమేం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా యాసంగి సాగు జోరందుకున్నప్పటికీ, పెట్టుబడి సాయం రైతుభరోసాపై ప్రభుత్వం నుంచి స్పష్టత లేదు. మేడారంలో జరిగిన క్యాబినెట్ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేస్తారని ఎదురుచూసిన రైతులకు నిరాశే మిగిలింది. సంక్రాంతికి అంటూ గతంలో వచ్చిన లీకులు కూడా ఫలించలేదు. సీఎం ఫిబ్రవరి 1 వరకు విదేశీ పర్యటనలో ఉండటం, మున్సిపల్ ఎన్నికల కోడ్? వచ్చే అవకాశం నేపథ్యంలో మార్చి వరకు రైతుభరోసా




పంపిణీ కష్టమేనని వ్యవసాయశాఖ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.


# సంపాదకీయం

## శాంతి కాముకుడు సరిహద్దు గాంధీ

ఖాన్ అబ్దుల్ గఫర్ ఖాన్.. ఈ పేరును ఈ తరానికి చెందిన చాలా మంది విని ఉండక పోవచ్చు. కాని సరిహద్దు గాంధీ అంటే కొంతమందికి అయినా గుర్తుకు రావచ్చు. పాకిస్థాన్‌లోని పంఖ్తూన్ రాష్ట్రంలో ఒక పఠాన్‌గా జన్మించి, జాతిపిత గాంధీ అహింసా మార్గంలో అడుగులు వేసి బ్రిటీష్ పాలకుల గుండెల్లో రైళ్లు పరుగెత్తించిన స్వాతంత్ర్య సమరయోధుడు సరిహద్దు గాంధీ. ఆయుధం పట్టుకొని యుద్ధం చేసే పఠాన్ కన్నా అహింసా మార్గమే ఆయుధంగా ధరించిన పఠాన్ ప్రమాద కరమైన వ్యక్తి అని బ్రిటీష్ పాలకులతో అనిపించుకున్న గొప్ప ధీరుడు. 'నేను ఎట్టి పరిస్థితుల్లో అహింసామార్గాన్ని వీడను. పగ, ప్రతీకారం జోలికి వెళ్లను. నన్ను అణచివేసిన, హింసించిన వ్యక్తులను కూడా క్షమిస్తాను' అన్న ప్రతిజ్ఞతతో 'కుదాయ్ కిద్మత్ గర్' పేరిట భారత స్వాతంత్ర్య పోరాటానికి స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసిన శాంతికాముకుడు సరిహద్దు గాంధీ. బాద్షా ఖాన్ గా సరిహద్దు గాంధీ గా పేరుగాంచాడు. స్వాతంత్ర్య సమరయోధుడు, గాంధేయవాది. భారతరత్న పురస్కారమును పొందిన తొలి భారతీయేతరుడు. "ఎర్రచొక్కాల ఉద్యమం" ప్రారంభించిన ప్రముఖుడు. ఇతని అనుచరులను "ఖుదాయీ ఖిద్మత్‌గార్" (భగవత్సేవకులు) అని పిలిచేవారు. ఇతను పష్తో లేదా పక్తూనిస్తాన్ కు చెందిన రాజకీయ, ధార్మిక నాయకుడు. అబ్దుల్ గఫర్ ఖాన్ భారతదేశంలో బ్రిటిష్ ఆక్రమణకు వ్యతిరేకంగా పోరాడిన పష్టున్ స్వాతంత్ర్య కార్యకర్త. 'బచా ఖాన్' గా ప్రసిద్ది చెందిన అతను మహాత్మా గాంధీకి చాలా సన్నిహితుడు మరియు మిత్రుడు, అయన భారతదేశంలో సరిహద్దు గాంధీగా, పాకిస్తాన్లో బచా ఖాన్ గా సుపరిచితులు. జనవరి 30, 1948 న మహాత్మా గాంధీ హత్యకు 40 సంవత్సరాల తరువాత అతను జనవరి 20, 1988 న మరణించాడు. ఇస్లాం యొక్క గొప్ప అహింసా సైనికుడు'. 'వేలాది అహింసా పఠాన్‌ల విధేయతను పొందిన గొప్ప జాతీయవాద నాయకుడు. అబ్దుల్ గఫర్ ఖాన్ 1890 ఫిబ్రవరి 6 న నాటి అవిభక్త భారత దేశంలోని, నేటి పాకిస్తాన్లో ఉన్న వాయువ్య సరిహద్దు నగరమైన ఉత్మాన్జైలో జన్మించాడు. 1910 లో, 20 సంవత్సరాల వయస్సులో, బెచే ఉట్మాన్జైలోని ఒక మసీదులో ఒక పాఠశాలను స్థాపించాడు. 1921 లో 'అంజుమాన్-ఇ ఇస్లా-ఇ ఆఫ్ఘనియా' (ఆఫ్ఘన్ రిఫార్మ్ సొసైటీ), మరియు 1927 లో యువ ఉద్యమమైన 'పాక్తున్ జిర్గా' స్థాపించాడు. మే 1928 లో, బచా ఖాన్ తీర్థయాత్ర నుండి మక్కాకు తిరిగి వచ్చిన తరువాత , అతను పాష్టో భాషలో నెలవారీ రాజకీయ పత్రిక 'పాక్తున్' (పాష్తున్) ను స్థాపించాడు. భారత స్వాతంత్ర్యం కోసం ఖాన్, ఐక్య, లౌకిక, స్వతంత్ర దేశం యొక్క లక్ష్యాన్ని సాధించగల ఏకైక స్థిరమైన మార్గం గాంధీ 'సత్యాగ్రహం' సూత్రాలను గట్టిగా అవలంబించడం ద్వారా మాత్రమే అని నిర్ధారణకు వచ్చాడు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమం ఊపందుకుంది, అతను 1920 లలో 'ఖుదై ఖిద్మత్గర్' (దేవుని సేవకులు) ను స్థాపించాడు. 1928 లో ఖాన్ మొట్టమొదటి సారిగా మహాత్మా గాంధీని కలుసుకున్నాడు. భారత కాంగ్రెస్ పార్టీతో సంబంధం కలిగి ఉన్నాడు. అతి త్వరలో ఆయన గాంధీకి అత్యంత సన్నిహితుడు అయ్యాడు. వారు స్వతంత్ర, అవిభక్త, లౌకిక... హిందువులు, ముస్లింలు కలిసి శాంతితో జీవించే భారతదేశం గురించి కలలు కన్నారు. 1931 లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి వారించినా, "నేను ఒక సాధారణ సైనికుడిని మరియు ఖుదై ఖిద్మత్గర్, మరియు నేను మాత్రమే సేవ చేయాలను కుంటున్నాను" అని చెప్పి గౌరవాన్ని తిరస్కరించారు. అతను చాలాకాలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీలో సభ్యుడిగా ఉన్నాడు. భారత భూభాగంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా మహాత్మా గాంధీ పోరాడుతుండగా, అప్పటి వాయువ్య సరిహద్దు ప్రావిన్స్ అని పిలువబడే ఇప్పుడు ఆఫ్ఘనిస్తాన్లో భాగమైన ఆ దేశంలోని వాయువ్య ప్రాంతంలో లక్ష మందిని తుపాకులు వాడమని, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా అహింసాత్మకంగా పోరాడటానికి ప్రతిజ్ఞ చేయమని ఒప్పించాడు. అతను ఈ సైన్యాన్ని అల్లాహ్ సేవకులు ఖుదై ఖిద్మత్గర్ అని పిలిచాడు. లక్ష మంది ముస్లింలు అతని "ఖుదై ఖిద్మత్గర్" లేదా "అల్లాహ్ యొక్క సర్వర్లు" ఉద్యమంలో చేరారు. మహాత్మా గాంధీ తత్వాన్ని అనుసరించాల్సిన అవసరాన్ని ఖాన్ వారికి ఒప్పించాడు. బ్రిటీష్ పాలన ముగిసిన తరువాత భారతదేశాన్ని విభజించ కూడదని డిమాండ్ చేయడం ద్వారా, ఖాన్ ముస్లింలలో చాలా మంది శత్రువుగా మారాడు. తన ప్రజల హక్కుల కోసం నిరంతరం ఆయుధాలు ఎత్తకుండా నిరంతరం కష్టపడ్డాడు. గాంధీ మాదిరిగానే, గఫర్ ఖాన్ తన ప్రజల అభ్యున్నతి స్వాతంత్ర్య సాదనే అవసరమైన నిజాయితీగా నమ్మాడు. ఖాన్ ప్రావిన్స్లో పాఠశాలలను తెరిచాడు, మహిళలను సమాజంలో ప్రధాన స్రవంతిలోకి తీసుకువచ్చాడు మరియు తన అహింసా సైనికులను రోజుకు కనీసం రెండు గంటల సామాజిక పని చేయమని ప్రతిజ్ఞ చేయమని ప్రోత్సహించాడు. భారత విభజనకు తీవ్రంగా వ్యతిరేకించిన ఆయన భారత రాజకీయ నాయకులతో కలసి స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నాడు. భారతదేశ రాజకీయనాయకులతో మరీ ముఖ్యంగా గాంధీ నెహ్రూ, కాంగ్రెస్ పార్టీతో కలసి పోరాటం సలిపాడు. సరిహద్దు ప్రాంతపు ముస్లింలీడర్లు, ఇతను ముస్లింల ద్రోహి అని 1946 లో హత్యా ప్రయత్నం చేసారు.మొదటి నుంచి దేశ విభజనను వ్యతిరేకిస్తూ వచ్చిన ఖాన్ చివరకు నిర్ణయాన్ని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీకే వదిలేశారు. ఆ సమావేశం అత్యధిక మెజారిటీతో దేశ విభజన తీర్మానాన్ని ఆమోదించింది. ఆ సమావేశంలో గఫర్ ఖాన్‌తో పాటు మహాత్మాగాంధీ, రామ్ మనోహర్ లోహియా, జయప్రకాష్ నారాయణ్‌లు పాల్గొనలేదు. 'మీకు అండగా నిలబడ్డాం. మీతో పాటు పఠాన్లు దేశ స్వాతంత్ర్యం కోసం ఎన్నో త్యాగాలు చేశారు. చివరకు మీరు మమ్మల్ని నక్కల పాలు చేశారు' అని సీడబ్ల్యూసీను ఉద్దేశించి ఖాన్ వ్యాఖ్యానించాడట. సరిహద్దు ప్రాంతవాసులకు ద్వేషి అయ్యాడు, అటు దేశ విభజన ఆగలేదు. అబ్దుల్ గఫార్ ఖాన్ పరిస్థితి అగమ్యగోచరమయ్యింది. బాద్షా ఖాన్, అనుయాయులు, భారత పాకిస్తాన్ లు తీవ్రంగా ద్రోహం చేశాయని భావించారు. కాంగ్రెస్ పార్టీని, భారత రాజకీయ నాయకులను ఉద్దేశించి బాద్షాహ్ ఖాన్ అన్న ఆఖరి మాటలు, "మీరు మమ్మల్ని తోడేళ్ళ ముందు విసిరేసారు" అల్లర్లు, హింసతో ఏమీ సాధించలేమని, శాంతి, సౌభ్రాతృత్వాలతో సంపాదించింది శాశ్వతంగా మిగిలిపోతుందని పిలుపునిచ్చాడు. ఇటు బ్రిటీష్ ఇండియాలో, అటూ పాకిస్థాన్‌లో 27 ఏళ్లపాటు జైలు జీవితాన్ని అనుభవించిన సరిహద్దు గాంధీ అఫ్ఘనిస్థాన్‌లోని కాబూల్ నగరానికి వెళ్లి ప్రవాస జీవితం గడిపాడు. 1969లో మహాత్మాగాంధీ శతజయంతి ఉత్సవాల సందర్భంగా గఫర్ ఖాన్ భారత్‌కు వచ్చారు. ఆయనకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఢిల్లీకి వచ్చి అంతర్జాతీయ అవగాహన కింద ఇచ్చే 'జవహర్ లాల్ నెహ్రూ అవార్డు' అందుకున్నాడు. పార్లమెంట్ సంయుక్త సమావేశంలో మాట్లాడుతూ 'మీరు బుద్ధుడిని మరచిపోయినట్లుగానే గాంధీని మరచిపోతున్నారు' అంటూ ఆవేదన వ్యక్తం చేశాడు. తుది శ్వాస విడిచేంత వరకు

# నేడు స్వామి రామానంద తీర్థ వర్ధంతి

## హైద్రాబాద్ సంస్థాన విమోచనానికి పాటు పడ్డ మహానాయకుడు స్వామి రామానంద తీర్థ



స్వామి రామానంద తీర్థ స్వాతంత్ర సమరయోధుడు, హైద్రాబాద్ సంస్థాన విమోచనానికి పాటు పడ్డ మహానాయకుడు, భారత పార్లమెంట్ మాజి సభ్యుడు, సన్యాసి, కార్మిక నాయకుడు, విద్యావేత్త.ఈయన అసలు పేరు వెంకటరావు ఖేడ్గీకర్?. తండ్రి భాపూరావు, తల్లి యసుబాయి.1903 అక్టోబరు 3వ తేదీన అప్పటి హైదరాబాదు సంస్థానంలోని గుల్బర్గా జిల్లా, ఝువర్గీ తాలూకా సింధ్గీ గ్రామంలో ఆయన జన్మించారు. ఉన్నత పాఠశాల విద్యార్థిగా ఉండగానే 1920 జూలై 31 వ తేదీ రాత్రి లోకమాన్య బాలగంగాధర తిలక్? కాలధర్మం చెందారన్న వార్త విని బ్రహ్మచారిగా తన జీవితాన్నంతా మాతృభూమి సేవకే అంకితం చేయగలను అని ప్రతిజ్ఞ చేసి, ఆ ప్రకారమే ఉండిపోయిన ధీరోధాత్తుడు ఆయన. కళాశాల చదువుకు స్వస్తి చెప్పి, పూనాలోని తిలక్? విద్యాపీఠ్?లో మూడేళ్ళు అధ్యయనం చేసి, ప్రజాస్వామ్యం, దాని క్రమాభివృద్ధి అనే అంశంపై సిద్ధాంత వ్యాసం రాసి పూనా విశ్వవిద్యాలయానికి సమర్పించి ఎం.ఏ పట్టాని పొందారు. తొలుత కార్మిక రంగంలో పనిచేసి, కారాగార శిక్ష అనుభవించి ఆరోగ్యం అనుకూలించక, మరాఠ్వాడాలో ఉస్మానాబాదు జిల్లాలోని హిప్పర్గిలో నెలకొల్పబడిన జాతీయ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులై, ఆరు సంవత్సరాలపాటు ఆ విద్యా సంస్థను గురుకుల పద్ధతిపై చక్కగా ఆయన నిర్వహించారు. 1932లో స్వామి నారాయణ అనే గురువు వీరికి 'విద్వత్? సన్యాసం ' అనే పద్ధతి ప్రకారం సన్యాస దీక్ష ఇచ్చి, ఈయనకు 'స్వామీ రామానంద తీర్థ' అని నామకరణం చేశారు. 1938లో రాజకీయరంగంలోకి ప్రవేశించి ఆయన మహారాష్ట్ర పరిషత్తుకు కార్యదర్శిగా పనిచేసి, ఆ సంవత్సరమే తన నివాసాన్ని మోమినాబాదు నుంచి హైదరాబాదుకు ఆయన మార్చారు. స్టేట్? కాంగ్రెస్? అనే సంస్థను నెలకొల్పడానికి స్వామీజీ ప్రయత్నం చేస్తుండగా, స్టేట్? కాంగ్రెస్? సంస్థను నిజాం ప్రభుత్వం 1938 సెప్టెంబర్లో నిషేధించింది.ఆ నిషేధాజ్ఞలకు నిరశనగా స్వామి రామానంద తీర్థ హైదరాబాదులో 1938 అక్టోబరు 27వ తేదీన సత్యాగ్రహం చేయగా ప్రభుత్వం ఆయన్ను బంధించి, 18 నెలలు కఠిన శిక్షనమలుచేశారు. స్టేట్? కాంగ్రెస్? సంస్థపై నిషేధం తొలగించని కారణంగా, తాను వ్యక్తిగత సత్యాగ్రహం చేస్తానని స్వామీజీ అప్పటి హైదరాబాద్? నిజాం ప్రభుత్వానికి తెలియచేయగా, 1940 సెప్టెంబర్? 11 వ తేదీన ఆయనను బంధించి, ప్రజారక్షణ నిబంధనల క్రింద నిజామాబాద్? కారాగారంలో నిర్బంధంలో ఉంచారు.1942-1950 సంవత్సరాల మధ్య హైదరాబాదు స్టేట్? కాంగ్రెస్? అధ్యక్షులుగా ఉన్నారు.దేశీయ సంస్థానాల మహాసభ కార్యనిర్వాహక వర్గ సభ్యులుగా ఉన్నారు. 1942 ఆగస్ట్?లో క్విట్? ఇండియా ఉద్యమ తీర్మానం ఆమోదింపబడ్డ బొంబాయి కాంగ్రెస్? సభలో పాల్గొని షోలాపూర్? నుంచి వీరు తిరిగిరాగానే ఆయనను నిజాం ప్రభుత్వం బంధించి1943 డిసెంబరులో విడుదల చేసింది.హైదరాబాదు సంస్థానం భారత యూనియన్?లో విలీనం కావాలని ఉద్యమాన్ని ప్రారంభించినందుకు ఆయనను 1948 జనవరిలో బంధించి, అనేక జైళ్ళల్లో ఉంచారు. నిజాం సైన్యం భారత ప్రభుత్వ సైన్యానికి లొంగిపోయిన 1948 సెప్టెంబర్? 17వ తేదీన రామానంద తీర్థ స్వామి నిర్బంధం నుండి విడుదల పొందారు.రామానంద తీర్థ నాం దేడ్?లోని పీపుల్స్? కాలేజి వ్యవస్థాపకులు.హైదరాబాదు ఖాదీ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు. హైదరాబాదు హిందీ ప్రచార సంఘానికి అధ్యక్షులుగాను, 1952లో హైదరాబాదు కాంగ్రెస్? కమిటీకి అధ్యక్షులుగాను ఆయన పనిచేశారు.1952 నుండి 1962 వరకు లోకసభ సభ్యులుగా ఉన్నారు.1953లో హైదరాబాదు నగరంలో ప్రప్రథమంగా జరిగిన అఖిల భారత కాంగ్రెస్? మహాసభకు స్వామీజీ ఆహ్వానసంఘాధ్యక్షులుగా వ్యవహరించారు. హైదరాబాదు సంస్థానాన్ని భాషా ప్రాతిపదికపై విభజించాలని 1953లోనే గట్టిగా కోరిన స్వామీజీ ఎనిమిది తెలంగాణా జిల్లాలను మద్రాసు రాష్ట్రం నుండి విడిపడ్డ ఆంధ్ర ప్రాంతంలో కలిపేసి తెలుగు ప్రజల చిరకాల వాంఛయైన విశాలాంధ్రను ఏర్పాటు చేయాలని ఒక ప్రకటన చేశారు.అంధ్రప్రదేశ్? ఏర్పడిన తర్వాత ఆయన అంధ్రప్రదేశ్? పౌరుడుగానే హైదరాబాదులో నివాసమేర్పరు చుకొన్నారు.1957 నుండి ఆయన ఉస్మానియా సెనేట్?లో శాశ్వత సభ్యులుగా కొంతకాలం ఉన్నారు. వినోభాజీ ప్రారంభించిన భూదాన్? ఉద్యమాలకు ఆయన చేయూత నిచ్చారు. స్వామీజి 1972 జనవరి 22 వ తేదీన హైదరా బాదులో నిర్యాణం చెందారు.

# పోలీసుల అదుపులో ఆదివతి....



**తిరువనంతపురం, జనవరి 21**:అబద్ధం ఊరు మొత్తం తిరిగేలోపు నిజం గడప దాటుతుంది అంటారు. కానీ, అబద్ధాల వల్ల చాలామంది జీవితాలు ప్రభావితం అవుతుంటాయి. ఊహించని విధంగా మారిపోతుంటాయి.. కొన్ని సందర్భాలలో జరగకూడని దారుణాలు చోటు చేసుకుంటాయి. అటువంటిదే ఈ సంఘటన కూడా.ఆ వ్యక్తి పేరు దీపక్. కేరళ రాష్ట్రంలో ఓ వస్త్ర పరిశ్రమలో పనిచేస్తున్నాడు. ఇటీవల అతడు కేరళ రాష్ట్రంలోని ప్రభుత్వం నడిపే బస్సులో ప్రయాణించాడు. ఆ సమయంలో బస్సులో సీట్ లేకపోవడంతో నిలబడి ప్రయాణించాడు. అతని ముందు ఒక యువతి ఉంది. ఆ యువతికి, అతనికి చాలా దూరమే ఉంది. అయినప్పటికీ ఆమె సెల్ఫీ వీడియో తీసుకొని.. తనను అతడు అసభ్యంగా తాకాడు అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. వాస్తవానికి ఆ వీడియోలో అతడు ఆమెను తాకుతున్నట్టుగాని.. ఇబ్బంది పెడుతున్నట్టు గాని కనిపించలేదు.సోషల్ మీడియాలో ఆ వీడియో విస్తృతంగా కనిపించడంతో దీపక్ అవమానానికి గురయ్యాడు. అసలే సున్నిత మనస్కుడైన దీపక్ తన గదిలో బలవన్మరణానికి పాల్పడ్డాడు. దీంతో అతడు నివసించే గోవిందాపురం గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. దీపక్ వ్యవహారం కేరళ రాష్ట్రంలో సంచలనం సృష్టించింది. ఎవరితోనూ గొడవలు పెట్టుకోకుండా.. మర్యాదపూర్వకంగా వ్యవహరించే దీపక్ మీద ఆ యువతి ఆ స్థాయిలో ఆరోపణలు చేయడం కలకలం సృష్టించింది. దీంతో స్థానికులు ఈ విషయాన్ని మీడియా ద్వారా బయటపెట్టారు. అది కాస్త సోషల్ మీడియా లోకి ఎక్కింది. ద్వారా దీపక్ కు దేశ వ్యాప్తంగా సానుభూతి పెరిగింది.ఈ వ్యవహారం కేరళ రాష్ట్ర ప్రభుత్వ పెద్దల వరకు వెళ్లడంతో.. విచారణకు ఆదేశించారు. దీంతో పోలీసులు రంగంలోకి దిగి వాస్తవాలను బయటపెట్టే ప్రయత్నం చేశారు. వాస్తవానికి ఈ వ్యవహారంలో దీపక్ ప్రమేయం లేదని.. అతడు ఎటువంటి అసభ్యకరమైన ప్రవర్తనకు పాల్పడలేదని తేలింది. దీంతో కేరళ రాష్ట్రంలోని కోజికోడ్ ప్రాంత పోలీసులు ఆ యువతిపై కేసు నమోదు చేశారు.. ప్రస్తుతం ఆదివతి పోలీసుల అదుపులో ఉంది. దీపక్ మీద ఆమె ఆరోపణ చేయడం వెనక బలమైన కారణం ఉందని తెలుస్తోంది. సోషల్ మీడియాలో ఫేమస్ కావడానికి ఆమె ఈ ప్రయత్నం చేసిందని.. కానీ ఆమె చేసిన ఈ పని వల్ల ఒక వ్యక్తి నిండు జీవితం బలైపోయిందని నెటిజన్లు వాపోతున్నారు.

# బీజేపీలో యువతరం...



భారతీయ జనతా పార్టీలో తరాల మార్పు మొదలైంది. కొంతకాలంగా వినిపిస్తున్న ఊహాగానాలకు తెరదించుతూ, బీజేపీ జాతీయ సారథ్య బాధ్యతలను యువ నాయకుడు నితిన్ నబిన్?కు అప్పగించడం భారత రాజకీయాల్లో పెను సంచలనంగా మారింది. కేవలం 45 ఏళ్ల వయసులో ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీకి అధ్యక్షుడవ్వడం అంటే అది సామాన్య విషయం కాదు. ఇది కేవలం ఒక నియామకం మాత్రమే కాదు, రాబోయే రెండు దశాబ్దాల రాజకీయాలను శాసించేలా మోదీ-షా ద్వయం రచించిన ఒక పకడ్బందీ వ్యూహం అని చెప్పొచ్చు.నితిన్ నబిన్ ఎదుగుదల వెనుక వారసత్వ రాజకీయాల నీడ లేదు.. కేవలం కఠోర శ్రమ, అంకితభావం మాత్రమే ఉన్నాయి. ఆయన రాజకీయ ప్రస్థానం బీహార్ గల్లీల నుండి మొదలైంది. భారతీయ జనతా యువమోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శిగా, బీహార్ యువమోర్చా అధ్యక్షుడిగా ఆయన పార్టీ క్యాడర్?ను కింది స్థాయి నుండి నిర్మించారు. 2006లో మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచిన నితిన్, అప్పటి నుండి వెనుదిరిగి చూడలేదు. పాట్నాలోని బంకీపూర్ నియోజకవర్గం నుంచి వరుసగా ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందడం ఆయన ప్రజాదరణకు నిదర్శనం. బీహార్ ప్రభుత్వంలో రోడ్లు, న్యాయశాఖ, పట్టణాభివృద్ధి వంటి కీలక శాఖల మంత్రిగా పనిచేసిన అనుభవం ఆయనకు ఉంది. కేవలం పార్టీని నడపడమే కాకుండా, ప్రభుత్వాన్ని ఎలా నడపాలో కూడా తెలిసిన నాయకుడు కావడంతో అధిష్టానం ఆయన వైపు మొగ్గు చూపింది.బీజేపీలో ఎంతోమంది సీనియర్లు, హేమాహేమీలు ఉన్నప్పటికీ నితిన్ నబిన్ వైపే మొగ్గు చూపడానికి ప్రధాన కారణం ఆయనకున్న 'సమన్వయ కర్త' అనే ఇమేజ్. మోదీ-షాల వ్యూహాలను తు.చ. తప్పకుండా అమలు చేయడంలో ఆయన దిట్ట. పార్టీ గీసిన గీతను దాటకుండా, అందరినీ కలుపుకుపోవడం ఆయన ప్రత్యేకత. ఆయన కాయస్థ సామాజిక వర్గానికి చెందినవారు. ఇది రాజకీయంగా తటస్థ వర్గంగా పరిగణించబడుతుంది. ఏ ఇతర బలమైన కుల వర్గాలతోనూ ఘర్షణ లేని నేపథ్యం కావడం వల్ల, దేశవ్యాప్తంగా ఉన్న వివిధ కుల సమీకరణాలను సమన్వయం చేయడం ఆయనకు సులభమవుతుంది. కాంగ్రెస్ పార్టీ 80 ఏళ్లు పైబడిన సీనియర్ నేత మల్లికార్జున ఖర్గే సారథ్యంలో నడుస్తుంటే, బీజేపీ 45 ఏళ్ల యువకుడిని తెరపైకి తెచ్చి దేశ యువతకు ఒక బలమైన సంకేతాన్ని పంపింది.నితిన్ నబిన్ సామర్థ్యంపై అధిష్టానానికి పూర్తి నమ్మకం కలిగించింది 2023 ఛత్తీస్?గఢ్ ఎన్నికలే. అప్పట్లో అక్కడ కాంగ్రెస్ ముఖ్యమంత్రి భూపేశ్ బఘేల్ తిరుగులేని శక్తిగా ఉండేవారు. సర్వేలన్నీ బీజేపీ ఓడిపోతుందని చెప్పాయి. ఆ క్లిష్ట సమయంలో పార్టీ ఇన్?చార్జ్?గా వెళ్లిన నబిన్, తన మైక్రో మేనేజ్?మెంట్ వ్యూహంతో అద్భుతం చేశారు. గ్రౌండ్ లెవల్?లో బూత్ కమిటీలను బలోపేతం చేసి, కాంగ్రెస్ కోటను బద్దలు కొట్టి బీజేపీని అధికారంలోకి తెచ్చారు. ఇటీవల ఢిల్లీలో బీజేపీ తిరిగి తన ఉనికిని చాటుకోవడంలో కూడా ఆయన కీలక పాత్ర పోషించారు. కష్టమైన టాస్క్?లను సైతం సైలెంట్?గా పూర్తి చేసే 'ట్రబుల్ షూటర్'గా ఆయన పేరు తెచ్చుకున్నారు.నితిన్ నబిన్ ముందు ఇప్పుడు పూలపాన్పు లేదు, ముళ్ల బాట ఉంది. బీజేపీకి ఇప్పటికీ సవాల్?గా ఉన్న దక్షిణాది రాష్ట్రాల్లో పార్టీని విస్తరించడం ఆయన ప్రాథమిక లక్ష్యం. త్వరలో జరగబోయే బెంగాల్, ఉత్తరప్రదేశ్, అస్సాం ఎన్నికల్లో పార్టీ విజయం సాధించడం ఆయన సారథ్యానికి పరీక్షగా నిలవనుంది. 2029 సార్వత్రిక ఎన్నికల నాటికి దేశంలో కొత్తగా చేరే కోట్లాది మంది యువ ఓటర్లను బీజేపీ వైపు తిప్పుకోవడం కోసం ఆయన తనదైన శైలిలో పార్టీని డిజిటల్, క్షేత్రస్థాయిలో ఆధునీకరించాల్సి ఉంది. తిన్ నబిన్ 1980 మే 23న జార్ఖండ్?లోని రాంచీలో జన్మించారు. ఆయన తండ్రి నబిన్ కిశోర్ ప్రసాద్ సిన్హా, తల్లి మీరా సిన్హా. కిశోర్ సిన్హా సీనియర్ బీజేపీ నాయకుడు. ఆయన పాట్నా వెస్ట్ నియోజకవర్గం నుంచి నాలుగుసార్లు బీహార్ శాసనసభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. కాగా, నితిన్ నబిన్ 1996లో పాట్నాలోని సెయింట్ మైఖేల్స్ హై స్కూల్ నుంచి పదో తరగతి పరీక్షలో పాసయ్యారు. ఆ తర్వాత ఢిల్లీలోని సీఎస్?కేఎం పబ్లిక్ స్కూల్? నుంచి 1998లో ఇంటర్మీడియట్ పూర్తి చేశారు.నితిన్ నబిన్.. దీప్?మాలా శ్రీవాస్తవను వివాహం చేసుకున్నారు. ఈ దంపతులకు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఇదిలా ఉండగా.. నితిన్ నబిన్ రాజకీయ ప్రస్థానం 2006 ప్రారంభమైంది. పాట్నా వెస్ట్? నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికలో గెలిచి.. రాజకీయాల్లోకి ప్రవేశించారు నితిన్. నియోజకవర్గాల పునర్విభజన తర్వాత.. ఆయన బాంకిపూర్?కు మారారు. అప్పటి నుంచి 2010, 2015, 2020, 2025 అసెంబ్లీ ఎన్నికల్లోనూ విజయం సాధిస్తూ.. తన కంచుకోటను కాపాడుకున్నారు.నితీష్ కుమార్ నేతృత్వంలోని బీహార్ ప్రభుత్వంలో కూడా నితిన్ నబిన్ కీలక పదవుల్లో పనిచేశారు. 2021 ఫిబ్రవరి నుంచి 2022 ఆగస్టు వరకు రహదారుల నిర్మాణ శాఖ మంత్రిగా పనిచేశారు. 2025 ఫిబ్రవరి నుంచి 2025 డిసెంబర్ వరకు తిరిగి అదే శాఖ బాధ్యతలను చేపట్టారు. ఇక 2024 మార్చి 2025 ఫిబ్రవరి మధ్య.. ఆయన పట్టణాభివృద్ధి, గృహనిర్మాణ శాఖతో పాటు న్యాయ మంత్రిత్వ శాఖను కూడా నిర్వహించారు. ఆయన మంత్రిగా ఉన్న కాలంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పట్టణ గృహనిర్మాణ కార్యక్రమాలు, సంక్షేమ చర్యలపై దృష్టి సారించారు.బీజేపీ యువ విభాగం నుంచి వచ్చిన నబిన్.. సంస్థాగతంగా పార్టీ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు. గతంలో నితిన్ బీజేపీ యువ మోర్చా (బీజేవైఎం) జాతీయ ప్రధాన కార్యదర్శిగా, బీజేవైఎం బీహార్ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశారు. ఇదే సమయంలో జమ్మూకాశ్మీర్?లో జరిగిన జాతీయ ఐక్యతా యాత్ర, 1965 యుద్ధంలో వీరమరణం పొందిన అమరవీరులకు నివాళులర్పిస్తూ గౌహతి నుంచి తవాంగ్ వరకు నిర్వహించిన పాదయాత్ర సహా అనేక పార్టీ ప్రచార కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారు.మరోవైపు, బీజేపీ సిక్కిం ఇంచార్జిగా, ఛత్తీస్?గఢ్ కో- ఇంచార్జిగా నితిన్ నబిన్ పనిచేశారు. ఆయా రాష్ట్రాల్లో పార్టీ బలోపేతంలో కీలక పాత్ర పోషించారు. 2025 డిసెంబర్?లో బీజేపీ పార్లమెంటరీ బోర్డు.. ఆయన్ను పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్?గా నియమించింది.మొత్తానికి, నితిన్ నబిన్ నియామకంతో బీజేపీ ఒక కొత్త శకానికి నాంది పలికింది. అమిత్ షా చాణక్యం, మోదీ చరిష్మాకు నితిన్ నబిన్ యువశక్తి తోడైతే.. రాబోయే ఎన్నికల్లో బీజేపీ దూసుకుపోవడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇది కేవలం పార్టీ అధ్యక్ష పదవి మార్పు కాదు, 2029లో సరికొత్త రికార్డులను సృష్టించేందుకు వేసిన 'మాస్టర్ ప్లాన్'.

# మరో ప్రాజెక్టు కోసం 4,200 ఎకరాల భూసేకరణ

- మొదటి పేజీ తరువాయి

మండలాల్లోని భూములకు సాగు నీరందుతుంది. భూసేకరణలో భాగంగా ఎకరాకు గరిష్ఠంగా రూ. 20 లక్షల పరిహారం చెల్లించనున్నట్లు ఇంజినీర్లు రాజుగారూగారూ తెలిపారు. ఈ ప్రాజెక్టు కోసం 4,425 చెట్లను తొలగించాల్సి ఉంది. అలా తొలగించిన చెట్ల స్థానంలో కాలువలు, చెరువుకట్టలపై పదింతల చెట్లను పెంచుతామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ ఎత్తిపోతల పథకం కోసం రూ. 4,885 కోట్ల వ్యయం అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇంత భారీ మొత్తంతో నిర్మిస్తున్న ఈ పథకంలో 209 మెగావాట్ల సామర్థ్యం గల పంపులను ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే పంపుహౌస్ లు, ప్రెజర్ మెయిన్ల నిర్మాణానికి



ప్రభుత్వం టెండర్లు పిలిచి, పనులు అప్పగించింది. పర్యావరణ అనుమతులు మంజూరై, భూసేకరణ పూర్తయితే.. ప్రాజెక్టు నిర్మాణ పనులు శరవేగంగా ముందుకు సాగుతాయి. డిసెంబర్ 8నకాలుష్య నియంత్రణ మండలి, నీటిపారుదల శాఖలు ఈ ప్రాజెక్టు పరిధిలోని రెండు ప్రాంతాల్లో బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ సభలు నిర్వహించాయి. ఆ నివేదికల ఆధారంగానే రాజుగారూగారూ సమావేశం జరిగింది. ఇంజినీర్ల అంచనా ప్రకారం, కొద్దిరోజుల్లోనే పర్యావరణ అనుమతులు జారీ అయ్యే అవకాశాలున్నాయి. ఆ వెంటనే భూసేకరణ జరిపి.. పనులు వేగవంతం చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

# బొంద రాజకీయాలు

- మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ అరాచక పాలనపైనే పోరాడారు. "ఎన్టీఆర్ ఆత్మ శాంతించాలంటే ఆయన బద్ధశత్రువైన కాంగ్రెస్?నే బొంద పెట్టాలి కానీ, ఆయన శిష్యుడైన కేసీఆర్?ను కాదు" అనేది బీఆర?స్ వాదన. రేవంత్ రెడ్డి ఇప్పటికీ టీడీపీ ఏజెంట్ గా కాంగ్రెస్ లో పనిచేస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో నెటిజన్లు ఈ వ్యవహారంపై సెటైర్ల వర్షం కురిపిస్తున్నారు. ఒకవైపు రేవంత్ ఏమో బీఆర్ఎస్ ను బొంద పెట్టాలంటున్నారు. మరోవైపు బీఆర?స్ ఏమో కాంగ్రెస్ ను బొంద పెట్టాలంటోంది. మరికొందరు నెటిజన్లు "అసలు ఒకప్పుడు టీడీపీలో కలిసి పనిచేసిన రేవంత్, కేసీఆర్.. ఇప్పుడు ఒకరినొకరు బొంద పెట్టుకుంటామనడం విడ్డూరంగా




ఉంది" అని కామెంట్ చేస్తున్నారు. తెలంగాణలో టీడీపీ ఉనికి కోల్పోవడానికి కేసీఆర్ ఆపరేషన్ ఆకర్ష్ ప్రధాన కారణం అనడంలో సందేహం లేదు. ఓటుకు నోటు కేసు తర్వాత చంద్రబాబు ఏపీకి పరిమితం కావడం, ఇక్కడి నేతలంతా బీఆర్ఎస్ లో చేరిపోవడం చకచకా జరిగిపోయాయి. ఇప్పుడు రేవంత్ రెడ్డి పిలుపుతో పాత టీడీపీ శ్రేణులు ఆలోచనలో పడ్డాయి. అయితే, రేవంత్ కాంగ్రెస్ లో ఉండి టీడీపీ గురించి మాట్లాడటాన్ని కొంతమంది కాంగ్రెస్ విధేయులు కూడా జీర్ణించుకోలేకపోతున్నారు. తెలంగాణలో ఇప్పుడు పాత కక్షలు, పార్టీల మనుగడ చుట్టూ తిరుగుతోంది. రేవంత్ రెడ్డి తన 'టీడీపీ మూలాలను' వాడుకొని బీఆర?స్ ను దెబ్బతీయాలని చూస్తుంటే, బీఆర్ఎస్ అదే 'ఎన్టీఆర్ సెంటిమెంట్'తో రేవంత్ ను ఇరకాటంలో పెట్టాలని చూస్తోంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ 'బొంద' రాజకీయం ఎవరికి లాభిస్తుందో చూడాలి.

# బ్లైజ్ సంస్థతో తెలంగాణ ప్రభుత్వం అవగాహన ఒప్పందం...

- మొదటి పేజీ తరువాయి

ఆర్థిక వృద్ధి లక్ష్యానికి అత్యంత కీలకమని అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సెంటర్లు, క్వాంటం కంప్యూటింగ్, హార్డ్వేర్, ఆటోమేషన్ రంగాల్లో తెలంగాణ వేగంగా ముందుకు సాగుతోందని అన్నారు. దేశంలోనే టెక్నాలజీ హబ్గా తెలంగాణ వృద్ధి సాధిస్తోందని పేర్కొన్నారు. బ్లైజ్ సంస్థ హైదరాబాద్ ఆర్ అండ్ డీ యూనిట్ విస్తరణకు ప్రభుత్వం తగిన




మద్దతు అందిస్తుందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, రాష్ట్రంలో తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్ ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఏఐ రంగంలో పెట్టుబడులు, పరిశోధనలు, ఆవిష్కరణలకు ఇది వ్యూహాత్మక కేంద్రంగా పని చేస్తుందని వివరించారు. హైదరాబాద్ను ప్రపంచ స్థాయి ఏఐ గమ్యస్థానంగా తీర్చిదిద్దాలనేది తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

# 6 గ్యారంటీలు 420 హామీలను అమలు చేయాలి

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నర్సంపేట అంబేత్కర్ సెంటర్ లో ప్రజా నిరసన ర్యాలీ......

## భారీగా తరలి వచ్చిన పార్టీ శ్రేణులు......

## అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వినతి పత్రం ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే.... పెద్ది

**నర్సంపేట:** మాయ మాటలు చెప్పి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయినప్పటికి ఆనాడు ఇచ్చినా 6 గ్యారెంటీలు 420 హామీలు నెరవేర్చకుండా స్థానిక ఎమ్మెల్యే,ముఖ్యమంత్రి తప్పించుకు తిరుగుతున్నారని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విమర్శించారు. బుధవారం నర్సంపేట పట్టణంలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలంటు బిఆర?స?స్ పట్టణ అధ్యక్షులు నాగెల్లి వెంకట్ నారాయణ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి మఖ్యాతిధిగా హాజరైన పెద్ది మాట్లాడుతూ,మున్సిపాలిటీ ఎన్నికలు వస్తున్నాయనే నేపథ్యంలో ప్రజలు నిలదీస్తారనే భయంతో పునాదిరాళ్ల పేరు మీద వందల చోట్ల గుర్తింపు లేనటువంటి పనులకు శిలాఫలకాల వేస్తున్నారని అన్నారు. అవన్నీకూడా మోసపూరితమైన శిలాపలకలే నంటూ,రెండేళ్ల కిందట కాంగ్రెస్ పార్టీ మార్పు అని చెప్పి నినాదం ఇచ్చి ప్రజలను మోసం చేసిందని,మున్సిపల్ ఎన్నికల్లో కూడా అదే మోసానికి కాంగ్రెస్ పార్టీ ఒడిగడుతుందన్నారు. ఈ నిధులన్నీ నేను శాసనసభ్యుడిగ కెసిఆర్ నాయకత్వంలో నర్సంపేట అభివృద్ధి కోసం ప్రతి ఇంచు సిసి రోడ్డు గ్యాపు లేకుండా తీసుకొచ్చిన నిదులేనని అన్నారు. నాడు మిషన్ భగీరథ పైప్లైన్ మంచినీటి సరఫరా కోసం పైపులను తవ్వకాలు, ఇంటర్నెట్ కొరకు పైపు, నేచురల్ గ్యాస్ మూడు పైపులైన్లు వేసి పనులు ప్రారంభించలనుకున్నాం,ఇంతలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని,బిఆర?స్ ప్రభుత్వం ఓడిపోయిన తర్వాత ఆ పనులను కొనసాగించకుండా ఎమ్మెల్యే దొంతి మాధ రెడ్డి నిధులను పక్కకు పెట్టిండన్నారు. నేను తీసుకువచ్చిన నిధులనే కొత్త కాగితం పెట్టి ఆయనే తీసుకొచ్చినట్లు శంకుస్థాపన చేస్తున్నాడన్నారు. రెండేళ్ల నుంచి అభివృద్ధి కుంటుపడిందని నేను శాసనసభ్యులుగా ఉన్నప్పుడు మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ నీ ఒప్పించి పాకాల ఆడిటోరియం ఏసీ ఫంక్షన్ హాల్ ఏడు కోట్ల రూపాయల తో తీసుకువచ్చి పని పూర్తి చేసి నర్సంపేట ప్రజలకు పెళ్లిళ్లకు అన్ని రకాల ఫంక్షన్లకు అన్ని రకాలుగా ఉపయోగపడే అవకాశాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రజలకు రాకుండా అడ్డుకుంటున్నారని



అన్నారు. ఎన్నిసార్లు నిరసన వ్యక్తం చేసిన నోరు విప్పి మాట్లాడడం లేదు ఇంటిగ్రేటెడ్ వెజ్ నాన్ వెజ్ మార్కెట్ కూడా ఎక్కడికక్కడ ఆగిపోయింది,నర్సంపేట లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను ఆపింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అని ఆవేదన వ్యక్తం చేశారు. కుల సంఘాలకు సంబంధించి నాడు నేను శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారం చేసి ఆ జీవో చెల్లదని చెప్పారని,డిసెంబర్ 30వ తేదీన మున్సిపాలిటీకి బిఆర్ ఓ రిలీజ్ కేటాయిస్తూ ఆ జీవోను పొడిగించిందన్నారు. దీనిపై ఇటీవల నేను ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడితే కాంగ్రెస్ నాయకులు రెచ్చగొట్టే మాటలు, చిల్లర మాటలు మాట్లాడుతూ వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారని,రెచ్చగొట్టే మాటలు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడిస్తున్నారని అన్నారు. జరుగుతున్న పనుల గురించి ఏమాత్రం మాట్లాడకుండా కొత్త డ్రామా కు తెరలేపుతున్నాడని,36 కుల సంఘాలకు సంబంధించిన భవనాలు ఎక్కడికక్కడ ఆగిపోయాయని కొన్ని పూర్తాయి పోయాయాని, కొన్ని టెండర్ల దశలో ఉన్నాయన్నారు, వీటి మీద సమీక్ష లేదు సమావేశం లేడు,కేవలం దుష్ప్రచారం చేసి పబ్బం గడుపుకునే స్థితిలో ఉన్నారని విమర్శించాడు. నాడు మహిళలకు 2500 అని చెప్పి హామీ ఇచ్చారు. 25 నెలల పేరు మీద మహిళలకు 62కోట్ల 500 బాకీ ఉన్నారని,రేపు ఎన్నికల్లో నిలబడ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతి అక్కకు, చెల్లెకు 62,000 500 రూపాయలు ఖాతాలో వేసినాకనే ప్రతి మహిళను ఓటు అడగాలనిఅన్నారు. రైతులను మోసం చేశారు, విద్యార్థులకు స్కూటీని ఇస్తామని మోసం చేశారు,పెళ్లిలైన అక్క చెల్లెలను తులం బంగారం అని చెప్పి మోసం చేశారు, సిగ్గులేకుండా మళ్ళీ కాంగ్రెస్ పార్టీ ఓట్ల కొరకు కొత్త డ్రామ తెరలేపిందన్నారు. రూల్ ప్రకారం దరఖాస్తు చాలాన్ నిన్ననే సబ్మిట్ చేసాం, పోలీస్ అధికారులు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఒత్తిడి మేరకు నిరసన ర్యాలీ విజయవంతం అయితేమున్సిపాలిటీ ఎన్నికల మీద ప్రభావం పడతదని చెప్పి వారి పట్ల ఉన్న వ్యతిరేకత బయటికి వస్తుందని నిరసన ర్యాలీకి మేము అనుమతి ఇవ్వమని చెప్పారని అన్నారు. ఒకవేళ మీరు నిరసన చేస్తే కేసులు పెడతాం అని తప్పుడు మాటలు మాట్లాడినారు. చట్టంలో అందరికీ సమాన హక్కులు ఉన్నాయి, బిఆర?స్ పార్టీ నక్సలైట్ల పార్టీ కాదు, నిషేధిత పార్టీ కాదు,బిఆర?స్ పార్టీ ప్రాణాలను అడ్డంపెట్టి తెలంగాణ తెచ్చిన పార్టీ, స్వరాష్ట్ర తెలంగాణ కొరకు కొట్లాడిన పార్టీ,ఎవరైతే దొంగలుగా తప్పించుకుని తిరుగుతున్నారో వారికి ప్రజలు అవకాశం కల్పించారని,నిరసన ర్యాలీ నీ అడ్డుకునే ప్రయత్నం చేశారు, వీటన్నిటికీ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధిచెప్తారని,మార్పు నినాదాన్ని ప్రజలు మళ్ళీ ఎత్తుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు భరించలేనీ అరాషకాలను, అక్రమ దందాలను చేస్తున్నారని,నర్సంపేటలో కాంగ్రెస్ వస్తే వ్యాపారాలు నడవవు, ప్రశాంతత వాతావరణము ఉండదు, వార్డుకు ఒక రౌడీ తయారవుతాడు, రౌడీ షీటర్లు పెరిగిపోతారు, రౌడీయిజం పెరుగుతుందాన్నారు. ప్రజలు ఆలోచిస్తున్నారు, కాంగ్రెస్ పార్టీని మున్సిపల్ ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించి సరైన బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర?స?స్ రాష్ట్ర మాజీ డైరెక్టర్, నియోజకవర్గ కోఆర్డినేటర్, పట్టణ పార్టీ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, మాజీ ఎంపీపీ, పట్టణ ప్రధాన కార్యదర్శి, బిఆర్టియు జిల్లా అధ్యక్షులు,మాజీ కౌన్సిలర్లు, క్లస్టర్ బాధ్యులు, మహిళా అధ్యక్షురాలు, మహిళా కమిటీ బాధ్యులు,అనుబంధ సంఘాల నాయకులు యూత్ నాయకులు, అన్ని వార్డుల అధ్యక్షులు , వార్డు ఇన్చార్జి లు, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు .

# సొంత ఆయిల్ ఉత్పత్తిపై భారత్ దృష్టి...

- మొదటి పేజీ తరువాయి

సుంకాలు విధించారు. ఇంకా విధిస్తామని బెదిరిస్తున్నాడు. మరోవైపు వెనుజువెలా ఆక్రమణ నేపథ్యంలో రష్యాలోని షెల్ ఆయిల్?ను భారత్ కు సరఫరా చేయాలని ప్లాన్ వేస్తున్నాడు. ఈ క్రమంలో భారత్ వైవిధ్యమైన మార్గాలు అన్వేషిస్తోంది. ఇంధన భద్రతను బలోపేతం చేస్తోంది. తాజాగా యూఏఈ



అధ్యక్షుడు మొహమ్మద్ బిన్ జాయెద్ పర్యటన సందర్భంగా మోదీతో కీలక చర్చలు జరిపారువెనెజువెలాలోని 'సాన్ క్రిస్టోబల్ ' ప్రాజెక్టుల్లో ఓఎన్జీసీకి పెద్ద వాటాలు ఉన్నాయి. 600 మిలియన్ డాలర్ల లాభాలు చమురు రూపంలో అందుతాయి. కానీ అక్కడి ముదురో ప్రభుత్వం కూలిపోవడంతో ఇప్పుడు సరఫరా ప్రశ్నార్థకంగా మారింది. మరోవైపు గయానాలో 11 బిలియన్ బ్యారెళ్ల నిల్వల్లో ఓఎన్జీసీ, రిలయన్స్ 2026 వేలంలో పాల్గొని ఉత్పత్తి హక్కులు సాధించబోతున్నాయిరష్యాలో ఓఎన్జీసీకి సాఖాలిన్?--1లో 20%, వాంకోర్? క్షేత్రంలో 26% వాటాలు. 2009లో టామ్సక్? ప్రాంతంలో ఇంపీరియల్? ఎనర్జీని పూర్తిగా స్వాధీనం చేసుకుంది. ఈ ప్రాజెక్టులు భారత ఇంధన అవసరాలకు స్థిరమైన మద్దతు. అబుదాబిలో బీపీసీఎల్, ఐవోసీ కలిసి ః ఉర్జా భారత్?' సంస్థ ఆన్?షోర్? బ్లాక్?--1లో చమురు కనుగొన్నాయి. తాజాగా ఎక్స్?ఎన్?--76 (షిలైఫ్?) బావిలో తేలిక ముడి చమురు, ఎక్స్?ఎన్?--79 (హబ్షాన్?)లో కొత్త నిక్షేపాలు లభించాయి. 6,162 చ.కి.మీ. విస్తీర్ణంలో 100% హక్కులతో పూర్తి ఉత్పత్తి అనుమతి. 2019 నుంచి సాగుతున్న అన్వేషణ దశ ముగిసి, భారీ పెట్టుబడులతో తవ్వకాలు మొదలయ్యాయి. యూఏఈ ఇంధన ఉత్పత్తిలో కూడా ఇప్పుడు భారత్?కు అతిపెద్ద భాగస్వామిగా మారింది. సౌదీ సరఫరాలు, రష్యా--వెనెజువెలా--గయానా ప్రాజెక్టులు, అబుదాబి ఉత్పత్తి -- ఇవి భారతాన్ని దిగుమత ఆధారాల నుంచి స్వావలంబన వైపు నడిపిస్తున్నాయి. అమెరికా ఒత్తిడికి భారత్? స్వయం సమృద్ధి మార్గం ఎంపిక చేసుకుంది.

# మున్సిపల్ ఎన్నికల బరిలో కవిత

- మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ లోని తన నివాసంలో కవిత భేటీ అయినట్లు సమాచారం. ఎన్నిక?ల్లో అనుసరించాల్సిన వ్యూహాలు.. ఇత?ర అంశాల?పై క?విత చ?ర్చించినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా ఈ మున్సిపల్ ఎన్నికల్లో నిజామాబాద్ లో 20- 30 స్థానాల్లో జాగృతి అభ్యర్థులు బ రిలోకి దిగే అవకాశాలు ఉన్నట్లు రాజకీయ




వర్గాల్లో చర్చ జరుగుతోంది. కాగా, తెలంగాణ జగృతి అభ్యర్థులు సింహం గుర్తుపై బరిలోకి దిగే అవ?కాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. మున్సిపల్ ఎన్నికల్లో పోటీపై కవిత గానీ, తెలంగాణ జాగృతి ప్రతినిధులు గానీ అధికారికంగా ప్రకటించలేదు. వారు అధికారికంగా వెల్లడిస్తేనే ఈ వార్తలపై ఒక క్లారిటీ వస్తుంది. అయితే ఎన్నికలకు ముందే ప్రజల్లో గుర్తింపు పొందాలన్న వ్యూహంతోనే కవిత ఇలాంటి నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో తాము పోటీ చేస్తామని జనసేన పార్టీ ప్రకటించింది. ఇప్పటికే కార్యాచరణ ప్రారంభించామని తెలిపింది. సాధ్యమైనన్ని స్థానాల్లో పోటీ చేస్తామని తెలిపింది. ఇప్పుడు జాగృతి కూడా ఇదే విధంగా అడుగులు వేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీంతో ఈసారి జరగనున్న తెలంగాణ మున్సిపల్ ఎన్నికలపై ఆసక్తి నెలకొంది. అయితే జనసేన, జాగృతి వల్ల ఎవరి ఓటు బ్యాంకుకు గండిపడుతుంది.. ఏ పార్టీపై ప్రభావం చూపిస్తుందని ప్రజల్లో చర్చ మొదలైంది. కాగా, తెలంగాణ మున్సిపల్ ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఇటీవల మార్గదర్శకాలు విడుదల చేసింది. అభ్యర్థుల అర్హతలు, నామినేషన్ పత్రాలు, డిపాజిట్ వివరాలు, వ్యయ పరిమితులపై క్లారిటీ ఇచ్చింది. కార్పొరేషన్?లలో పోటీ చేసే అభ్యర్థులకు రూ. 10 లక్షలు, మున్సిపాలిటీలకు రూ. 5 లక్షల వ్యయ పరిమితి విధించింది. అంతేకాకుండా ప్రత్యేక బ్యాంకు ఖాతా తప్పనిసరి చేసింది.

# వివాదాల్లో కొండా సురేఖ..

- మొదటి పేజీ తరువాయి

వరకు ఇలా అనేక రకాల పోస్టులలో ఇతర విభాగాల వారిని డిప్యూటేషన్ మీద తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలుస్తోంది. సొంత శాఖలో అధికారుల ప్రయోజనాలు కాపాడేందుకు గతంలోనే డిప్యూటేషన్ల ప్రక్రియను రద్దు చేస్తూ మంత్రి సురేఖ నిర్ణయం తీసుకున్నారు. ఆమె నిర్ణయాన్ని పక్కనపెట్టి కొంతమంది ఉన్నతాధికారులు పంచాయతీరాజ్, మున్సిపాలిటీ, రెవెన్యూ విభాగాలలో పనిచేస్తున్న వారిని.. దేవాదాయ శాఖలకు తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. సచివాలయం స్థాయిలో దస్త్రాలు కదులుతున్న నేపథ్యంలో దేవాదాయ శాఖ ఉద్యోగుల జేఏసీ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. సంవత్సరాలుగా ఒకే హోదాలో పనిచేసిన తమకు ఉద్యోగ ఉన్నతి కల్పించకుండా.. ఇతర శాఖల సిబ్బందితో భర్తీ చేయడం ఎంతవరకు సమంజసమని జేఏసీ ఆరోపిస్తున్నారు. సీనియార్టీ ఉన్నప్పటికీ పదోన్నతి కల్పించకుండా.. సర్వీస్ రూల్స్ అమలు చేయడం లేదని ఉద్యోగుల జేఏసీ ఆరోపిస్తోంది. కాగా, ముఖ్య కార్యదర్శి నుంచి డైరెక్టర్ కు లేఖ రావడంతో దేవాదాయ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. మరి దీనిపై మంత్రి సురేఖ ఎటువంటి నిర్ణయం తీసుకుంటారో చూడాల్సి ఉంది.

# హైదరాబాద్ లో దావోస్ ఫాలో అప్




- మొదటి పేజీ తరువాయి

ఏర్పాటు చేయనున్న ఈ విందుకు టాటా సన్స్ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్, భారతీ ఎంటర్?ప్రైజెస్ ఛైర్మన్ సునీల్ మిట్టల్, విప్రో సీఈఓ శ్రీని పల్లియా, ఇన్ఫోసిస్ సీఈఓ సలీల్ పరేఖ్, బజాజ్ ఫిన్ సర్వ్ సీఎండీ సంజీవ్ బజాజ్, మహీంద్రా గ్రూపు సీఈఓ అనీశ్ షా, జుబిలెంట్ భర్తియా గ్రూప్ సహ వ్యవస్థాపకుడు హరి భర్తియాలు హాజరయ్యే అవకాశం ఉంది. ప్రపంచ ఆర్థిక సదస్సుకు 130 దేశాల నుంచి 3 వేలకు పైగా ప్రతినిధులు హాజరు కానున్నారు.

వార్తాతరంగాలు

గురువారం 22 జనవరి 2026

## అవగాహనతోనే రోడ్డు ప్రమాదాలకు అడ్డుకట్ట...

**జిల్లా రవాణా శాఖ అధికారి మహమ్మద్ సంధాని**



**జయశంకర్ భూపాలపల్లి:**దేశం అభివృద్ధి చెందుతున్న దేశాల జాబితాలో 4వ స్థానంలో ఉన్నప్పటికీ, రోడ్డు ప్రమాదాల్లో మొదటి స్థానంలో ఉండటం ఆందోళనకరమని జిల్లా రవాణా శాఖ అధికారి మహమ్మద్ సంధాని అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలు గత 37 సంవత్సరాలుగా వారోత్సవాలు నిర్వహిస్తున్నప్పటికీ ప్రమాదాలు తగ్గడం లేదని పేర్కొన్నారు. అందుకే నెల రోజుల పాటు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.బుధవారం మంజూరు నగర్ లోని మైనార్టీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలల్లో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం--2026 సందర్భంగా విద్యార్థులకు బుధవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మీ ద్వారా తల్లిదండ్రులకు కూడా రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించాలని విద్యార్థులను సూచించారు. నడిచేటప్పుడు, వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని అన్నారు.మోటారు సైకిళ్ల ద్వారానే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని, చిన్న చిన్న లోపాలను సరిదిద్దుకొని మన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని తెలిపారు. సక్రమంగా వెళ్లకపోవడం, అశ్రద్ధ, సెల్?ఫోన్ మాట్లాడుతూ నడవడం లేదా వాహనం నడపడం, జిగ్ జాగ్ గా వెళ్లడం, అతివేగం వంటి కారణాల వల్ల వాహనం నడిపే సమయంలో ధ్యాస లేక ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు.ద్విచక్ర వాహనం నడిపే వ్యక్తితో పాటు వెనుక కూర్చునే వ్యక్తి కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని స్పష్టం చేశారు. అనంతరం విద్యార్థులచే రోడ్డు భద్రతా నియమాలపై ప్రతిజ్ఞ చేయించారు. రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్వో శ్రీనివాస్,కళాశాల ప్రిన్సిపాల్ రవి, ఏఎంవిఐలు శ్రీనివాస్, సుందర్ లాల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## శౌర్య ఇండోర్ గేమ్స్ హాల్?ను ప్రారంభించిన పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం



**కరీంనగర్:** పోలీస్ అధికారులు మరియు సిబ్బంది సంక్షేమంలో భాగంగా, వారి మానసిక ఉల్లాసం కోసం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో అత్యాధునిక వసతులతో ఏర్పాటు చేసిన 'శౌర్య' ఇండోర్ గేమ్స్ హాల్?ను బుధవారం పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, అధికారికంగా ప్రారంభించారు.

**పునరుద్ధరణ నూతన రూపం:**
కమిషనరేట్ లోని అగ్ని కన్వెన్షన్ హాలు పక్కన గతంలో వాడుకలో లేక, శిథిలావస్థలో ఉన్న పాత యూనిట్ హాస్పిటల్ భవనాన్ని సీపీ ప్రత్యేక చొరవతో ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దారు. దీనికి 'శౌర్య ఇండోర్ గేమ్స్ హాల్' అని నామకరణం చేసి, సిబ్బందికి అన్ని రకాల క్రీడా సౌకర్యాలు అందుబాటులోకి వచ్చేలా పునర్నిర్మించారు.ఈ క్రీడా వేదికలో అధికారులు మరియు సిబ్బంది కోసం ఈ క్రింది వసతులను కల్పించారు. టేబుల్ టెన్నిస్ మరియు స్నూకర్స్, క్యారం బోర్డ్స్ మసాజ్ చైర్ విశ్రాంతి కోసం, టీవీ హాల్ ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. ఈ ఇండోర్ గేమ్స్ హాల్ హోమ్ గార్డ్ స్థాయి నుండి కమిషనర్ వరకు అందరికీ అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. నిరంతరం విధులతో బిజీగా ఉండే పోలీసులు తమ మానసిక ఒత్తిడిని దూరం చేసుకునేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని, తద్వారా వారు మరింత ఉత్సాహంగా, సమర్థవంతంగా విధులు నిర్వహించగలరని ఆయన అభిప్రాయపడ్డారు.పోలీసుల ఆరోగ్యం మరియు మానసిక ఉల్లాసంపై ప్రత్యేక శ్రద్ధ వహించి, ఈ హాల్?ను అందుబాటులోకి తీసుకువచ్చినందుకు కమిషనరేట్ సిబ్బంది సీపీ కి కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ సోహం, అడిషనల్ డిసిపిలు వెంకటరమణ, భీంరావు ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు మరియు కరీంనగర్ కమిషనరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రీన్ అమ్మోనియా తయారీ కేంద్రాల్లో పెట్టుబడులు పెట్టండి

**జెరా గ్లోబల్ సీఈవో యుకియో కానితో మంత్రి లోకేష్ భేటీ**




**దావోస్ (స్విట్జర్లాండ్):** జపాన్ కు చెందిన ప్రముఖ రెన్యువబుల్ ఎనర్జీ సంస్థ జెరా (జేఈఆర్ఏ) గ్లోబల్ సీఈవో & చైర్ యుకియో కానితో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ దావోస్ లో భేటీ అయ్యారు. జపాన్, ఇతర ఆసియా మార్కెట్లకు లో-కార్బన్ అమ్మోనియాను సరఫరా చేయడానికి ఆంధ్రప్రదేశ్ లోని మూలపేట, కృష్ణపట్నం, కాకినాడ పోర్టుల వన్ ఫ్రాస్ట్రక్చర్ ఉపయోగించుకొని సమీపంలోని గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి కేంద్రాల్లో పెట్టుబడులు పెట్టండి. పారిశ్రామిక వినియోగదారులకు దృఢమైన క్లీన్ ఎనర్జీ (భవిష్యత్తులో సంభావ్యంగా అమ్మోనియా ఎనేబుల్ చేయబడిన) సరఫరా చేయడానికి రాయలసీమలో సౌర-పవన హైబ్రిడ్ ప్రాజెక్టులను అభివృద్ధి చేయండి. విశాఖపట్నం, కాకినాడ, కృష్ణపట్నం వంటి ఓడరేవు నేతృత్వంలోని పారిశ్రామిక నోడ్?లు పునరుత్పాదక ఇంధన వనరులు, / లో- కార్బన్ అమ్మోనియా మౌలిక సదుపాయాలు, తయారీని సహ-స్థాపనకు అనుమతిస్తాయి, ఇక్కడ జెరా యాంకర్ పరిశ్రమల కోసం ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ ప్లాట్?ఫారమ్?లను రూపొందించండి. గ్రిడ్ విశ్వసనీయతను కొనసాగిస్తూనే ఆంధ్రప్రదేశ్ లో ఉద్గారాలను తగ్గించడంలో సహాయపడటానికి, కాలక్రమేణా అమ్మోనియా కో ఫైరింగ్?ను పరిశీలించడానికి, థర్మల్ ప్లాంట్లలో పైలట్ ప్రాజెక్టులను అంచనా వేయడం, రూపొందించడంలో ఏపీ జెన్కో, ఎన్ టీపీసీ వంటి సంస్థలతో భాగస్వామ్యం వహించాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. యుకియో కాని మాట్లాడుతూ... జపాన్ భవిష్యత్తు క్లీన్ ఇంధన దిగుమతులకు మద్దతు ఇవ్వడానికి భారతదేశంలో గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా వాల్యూ చైన్లను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. రెన్యూ ఎనర్జీ గ్లోబల్ తో భాగస్వామ్యం ద్వారా యుటిలిటీ-స్కేల్ పునరుత్పాదక శక్తి తయారీలో భాగస్వామ్యం వహిస్తున్నట్లు చెప్పారు. పునరుత్పాదక శక్తితో పాటు ఎల్?ఎన్ జీ ఆధారిత విద్యుత్ పరివర్తన, గ్రిడ్-బ్యాలెన్సింగ్ పరిష్కారాలపై దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని యుకియో కాని పేర్కొన్నారు.

# 5 వేల కోట్ల కోసం 42 ఎకరాల భూమి అమ్మకం

**హైదరాబాద్, జనవరి 21:**హైదరాబాద్లో మరోసారి భూములు వేలం వేయడానికి తెలంగాణ ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. మూసాపేట, బంజారాహిల్స్, కొండాపూర్?లో మొత్తం 42 ఎకరాలను వేలం వేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. దీని ద్వారా సుమారు రూ. 5 వేల కోట్లు సేకరించాలని టార్గెట్ గా పెట్టుకుంది. దీనికి సంబంధించి హెచ్ ఎండీఏ ఇప్పటికే కసరత్తు ప్రారంభించింది. అయితే గతంలో హైదరాబాద్?లో జరిగిన భూముల వేలాల్లో రికార్డు ధరలు పలికాయి. దీంతో ఈసారి కూడా భారీ స్పందన వస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ లో మరోసారి భూములు వేలం వేయడానికి సిద్ధమవుతోంది. మొత్తం 42 ఎకరాల భూమి వేలం వేయాలని నిర్ణయించింది. దీని ద్వారా దాదాపు రూ. 5 వేల కోట్లు సేకరించాలని టార్గెట్ గా పెట్టుకుంది. కాగా, భాగ్యనగరంలో భూములు వేలం వేసిన ప్రతిసారి రికార్డు ధరలు పలుకుతున్నాయి. ఇటీవల కోకాపేటలో ఎకరం రూ. 151 కోట్లు పలికింది. అంతకుముందు రాయదుర్గంలో జరిగిన వేలంలో ఎకరం ఏకంగా రూ. 177 కోట్లు పలికి రికార్డు సృష్టించింది. ఈ తరుణంలో త్వరలో జరగబోయే వేలంలో ఎకరం ఎంత పలుకుతుంది అనేది ఆసక్తిగా మారింది.మూసాపేటలో 14 ఎకరాలు, బంజారాహిల్స్?లో 8.37 ఎకరాలు, కొండాపూర్ లో 20 ఎకరాలు వేలం వేయడానికి హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్ మెంట్




అథారిటీ (హెచ?ఎండీఏ) కసరత్తు చేస్తోంది. దాదాపు రెండు నెలల క్రితం కోకాపేటలో భూములను వేలం వేసినప్పుడే.. మూసాపేటలో భూములను కూడా విక్రయించాలని ప్రభుత్వం భావించింది. అయితే భూముల వేలం వేయొద్దంటూ స్థానికులు, ప్రజాప్రతినిధుల నుంచి వ్యతిరేకత రావడం వల్ల.. ప్రభుత్వం వెనక్కి తగ్గింది. కాగా, ఆ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని, రాత్రికి రాత్రే నిర్మాణాలు చేపడుతున్నారని అధికారులు ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడంతో మరోసారి ఈ భూముల వేలం మరోసారి తెరపైకి వచ్చింది. ఆ నివేదికను పరిశీలించిన ప్రభుత్వం.. స్థానిక ప్రజాప్రతినిధులతో చర్చలు జరిపి భూములను వేలం వేసేందుకు ఆమోదం తెలిపింది.బంజారా హిల్స్?లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. సుమారు 15 ఎకరాల వరకు ఉన్న భూమి.. చాలా వరకు కబ్జాకు గురైంది. ప్రభుత్వ స్థలంలోకి నిర్మాణాలు చొచ్చుకొచ్చాయి. దీంతో కొంత ప్రాంతాన్ని పక్కకు పెట్టి.. 8.37 ఎకరాలను విక్రయించాలని ప్రభుత్వం భావించింది. కొండాపూర్?లో 20 ఎకరాలు, మూసాపేటలోని 14 ఎకరాలు కలిపి మొత్తం 42 ఎకరాలను ఆన్ లైన్ లో వేలం వేసేందుకు హెచ్?ఎండీఏ కసరత్తు చేస్తోంది.మరోవైపు, హైదరాబాద్ ప్రపంచస్థాయి నగరంగా అభివృద్ధి చెందుతోంది. భారత్?లోని టాప్ నగరాలతో పోటీ పడుతూ అత్యంత నివాసయోగ్యమైన ప్రాంతంగా గుర్తింపు పొందుతోంది. మౌలిక సదుపాయాలు, మానవవనరులు పుష్కలంగా ఉండటంతో.. ప్రపంచ ప్రసిద్ధి గాంచిన సంస్థలు హైదరాబాద్?లో తమ కార్యాలయాలను ప్రారంభించడానికి ఆసక్తి చూపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో భారీ నిర్మాణ ప్రాజెక్టులు చేపట్టేందుకు సంస్థలకు భూములు దొరకడం కష్టంగా మారింది. ప్రైవేటు స్థలాలు వివిధ ప్రాంతాల్లో ఉన్నా.. విక్రయించడానికి యజమానులు ముందుకు రావడం లేదు. ఈ నేపథ్యంలో గతంలో టీజీఐఐసీ, హెచ?ఎండీఏలు వేలం వేసిన భూములకు మంచి రెస్పాన్స్ వచ్చింది. మూసాపేట, బంజారాహిల్స్, కొండాపూర్ లో కూడా అలాంటి రెస్పాన్స్ వచ్చి.. రూ. 5 వేల కోట్ల టార్గెట్ చేరుకుంటామని ప్రభుత్వం భావిస్తోంది.

# కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సంకల్పానికి కదులుతున్న పల్లెలు

**బెల్ట్ షాపు రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుకోవడానికి ర్యాలీలు**

**చాటుమాటుగా కిరాణా షాపుల్లో మద్యం అమ్ముతున్న వాళ్లకి యూత్ కౌన్సిలింగ్**

**మద్యం నియంత్రణ దిశగా మునుగోడు లో మారుతున్న ముఖచిత్రం**

**మునుగోడు:**నియోజకవర్గంలో మద్యం నియంత్రణపై మద్యం షాపుల సమయపాలన పై వెనక్కి తగ్గేదే లేదని తమ వద్దకు వచ్చిన మద్యం వ్యాపారులకు తేల్చి చెప్పిన గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సంకల్పానికి మునుగోడు నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీ స్పందన వస్తుంది... ప్రజల ఆరోగ్యాలను దెబ్బతీసే వ్యాపారం ఎందుకని పొద్దంతా మీరు తాగిన తర్వాతే ప్రజలకు తాపించడమని మద్యం వ్యాపారాలను ఉద్దేశించి అన్న మాటలకు ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు, చదువుకున్న మేధావులు, సామాజిక అనుభవజ్ఞులు శభాష్ అంటున్నారు.. రాజగోపాల్ రెడ్డి మద్యం విషయంలో మాట్లాడే మాటలు అక్షర సత్యాలని మద్యం మహమ్మారి వల్ల అనేక కుటుంబాలు రోడ్డున పడ్డాయని, గ్రామాలలో యుక్త వయసులోనే మహిళలు వితంతువులు గా మారుతున్నారని సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రజలు తమ అభిప్రాయాన్ని చెబుతున్నారు... 2018లో తాను మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యుడి గా గెలిచిన తర్వాత గ్రామాలలో బెల్ట్ షాపులను నిర్మూలిస్తానని మునుగోడు నియోజకవర్గ ప్రజలకు హామీ ఇచ్చారు..గెలవగానే బెల్ట్ షాపులను నిర్మూలించాలని పిలుపునిచ్చారు..ఆ పిలుపు అందుకున్న కొన్ని గ్రామ పంచాయతీలు గ్రామ సభ తీర్మానం చేసి బెల్ట్ షాపులను నిర్మూలించాయి.. బెల్టు షాపులను నిర్మూలించిన గ్రామాలకు తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ తరఫున ఐదు లక్షల ఆర్థిక సహాయం కూడా చేశారు.. కానీ రాష్ట్రంలో టిఆర్?ఎస్ పార్టీ అధికారంలో ఉండడం వల్ల గ్రామాలలో బెల్ట్ షాపుల నిర్మూలన అనేది సక్సెస్ కాలేదు... తిరిగి 2023లో గెలిచిన తర్వాత మునుగోడు నియోజకవర్గంలో బెల్ట్ షాపులు నిర్మూలన లేకుండా చేశారు.. అక్కడితో ఆగకుండా నూతన మద్యం పాలసీ రాగానే మునుగోడు నియోజకవర్గంలో వైన్ షాపులు దక్కించుకునే వాళ్లకు పలు సూచనలు చేశారు ఆ సూచనల ప్రకారం మధ్యాహ్నం ఒంటిగంటకు మాత్రమే వైన్ షాపులు తెరవాలని, సాయంత్రం 6 గంటల తరవాత పర్మిట్ రూములను ప్రారంభించాలని ఆదేశించారు... గౌరవ ఎమ్మెల్యే గారి ఆదేశాల మేరకు మునుగోడులో మద్యం నియంత్రణ మద్యం షాపుల సమయపాలన కొనసాగుతోంది.. అయితే ఇటీవల కొందరు మద్యం షాపుల యజమానులు సమయపాలనలో కొద్దిగా మార్పులు తీసుకురావాలని కోరడానికి రావడంతో మద్యం షాపుల సమయపాలనలో ఎటువంటి మార్పు ఉండదని మద్యం వ్యాపారులకు తెగేసి చెప్పారు.. తాను ఎన్నుకున్న తమ నాయకుడు ప్రజల ఆరోగ్యం పట్ల కమిట్మెంట్తో పని చేస్తున్న విధానాన్ని చూసి ఆయన సంకల్పానికి అనుగుణంగా మునుగోడు నియోజకవర్గం లోని గ్రామాలలో చాటుమాటుగా బెల్ట్ షాపులను నిర్వహించొద్దని ర్యాలీలు నిర్వహిస్తున్నారు.. గట్టుప్పల్ మండలం వెల్మకన్నె గ్రామంలో బెల్ట్ షాపులు నిర్వహించద్దని ర్యాలీ తీస్తూ ప్రతి ఒక్క కిరాణా షాప్ యజమాని దగ్గరికి వెళ్లి రాజగోపాల్ రెడ్డి గారి సంకల్పానికి మద్దతుగా ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లో చాటుమాటుగా మద్యం అమ్మకాలు జరిపితే ఊరుకోమని కౌన్సిలింగ్ ఇస్తున్నారు. ప్రకృతికి అనుగుణంగా మనిషి జీవన విధానం కొనసాగుతోంది సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు మనిషి కష్టపడి పని చేయాలని ప్రకృతి నేర్పింది.. ఎన్నో వేల తరాలు ఆ ప్రకృతి నియమాలకు కట్టుబడే జీవనాన్ని కొనసాగిస్తూ తరువాతి తరానికి ఆ జీవన విధానాన్ని అందించారు... కానీ ప్రకృతి విధానానికి విరుద్ధంగా



సూర్యోదయం నుంచి తాగడం మొదలుపెడుతున్నారు పనిచేసుకొని పైసలు సంపాదిస్తూ భార్య పిల్లల్ని సాకాల్సిన సమయాన్ని తాగుడుకు కేటాయిస్తూ బానిసలుగా మారి కుటుంబాలను ఆర్థికంగా ఆరోగ్యంగా దెబ్బ తీసుకుంటున్నారు.. సూర్యోదయం నుండి తాగే విధానానికి స్వస్తి పలికి ప్రజలు పొద్దంతా పనిచేసుకున్న తర్వాతే తాగుడు గురించి ఆలోచించాలనే సంకల్పంతోనే మునుగోడు నియోజకవర్గంలో మద్యం నియంత్రణ మద్యం షాపుల సమయాలలో మార్పు విధానాన్ని కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు తీసుకొచ్చారు.. తాను తాగుడుకు వ్యతిరేకం కాదని పొద్దస్తమానం పనిచేయకుండా అతిగా తాగే విధానానికి మాత్రమే వ్యతిరేకమని ఎన్నో వేదికల మీద స్పష్టం చేశారు..ప్రజల ఆరోగ్యాలను దెబ్బతీసే వ్యాపారం మందెందుకని వైన్ షాపుల యజమానులకు కౌన్సిలింగ్ ఇచ్చారు..అక్కడితో ఆగకుండా మొదట మనం పాటిస్తేనే ప్రజలు పాటిస్తారని తనతో పాటు తిరిగే తన అనుచరులకు అభిమానులను కూడా పగటిపూట మద్యం సేవించొద్దని హుకుం జారీ చేయడంతో నాయకులు అభిమానులు కూడా పగటి పూట మద్యం తీసుకొనే విధానానికి స్వస్తి పలికారు.

## 3 జిల్లాల్లో 6 అర్బన్ ఫారెస్టులు...

**హైదరాబాద్, జనవరి 21:**తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 'నగర్ వన్ యోజన' కింద రాష్ట్రంలోని మూడు జిల్లాల్లో 6 అర్బన్ ఫారెస్టుల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. వీటి అభివృద్ధికి రూ. 8.26 కోట్లు మంజూరు చేసింది. పట్టణాల్లో పచ్చదనం పెంచే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకానికి శ్రీకారం చుట్టింది. కాగా, పట్టణాల్లో ఏర్పాటు చేయబోయే ఈ వనాల్లో స్థానిక వృక్ష జాతులకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలంగాణ అటవీ శాఖ అధికారులు తెలిపారు.తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. తెలంగాణలోని మూడు జిల్లాల్లో 6 అర్బన్ ఫారెస్ట్ లు అభివృద్ధి చేయడానికి ఆమోదం తెలిపింది. ఈ మేరకు 'నగర్ వన్ యోజన' కింద రాష్ట్రానికి రూ. 8.26 కోట్లు మంజూరు చేసింది. అర్బన్ ఫారెస్టుల ఏర్పాటుకు సంబంధించి విడతల వారీగా నిధులు విడుదల చేయనున్నట్లు వెల్లడించింది. అందులో భాగంగా తొలివిడతలో 70 శాతం నిధులు విడుదల చేసింది. ఈ మేరకు తెలంగాణ అటవీ శాఖ అధికారులు వివరాలు వెల్లడించారు.పట్టణ ప్రాంతాల్లో పచ్చదనాన్ని పెంచడానికి కేంద్ర ప్రభుత్వం.. నగర్ వన్ యోజన పథకాన్ని 2020 జూన్ 5న ప్రతిష్టాత్మకంగా ప్రారంభించింది. పట్టణాల పరిధిలో అర్బన్ ఫారెస్ట్?ల ఏర్పాటు ద్వారా.. పర్యావరణ సమతుల్యత కాపాడడం, కాలుష్యాన్ని తగ్గించడం ప్రజలకు ఆరోగ్యకరమైన జీవన వాతావరణాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. కాగా, మొదటి ఐదేళ్లలో 200 పట్టణాల్లో అర్బన్ ఫారెస్టులను అభివృద్ధి చేయాలని టార్గెట్ పెట్టుకుంది. ఇప్పుడు 1000 నగరాల్లో వీటిని అభివృద్ధి చేయాలని కేంద్రం భావిస్తోంది. అందులో భాగంగా తాజాగా తెలంగాణలో 6 అర్బన్ ఫారెస్టులకు ఆమోదం తెలిపింది.మరోవైపు, పట్టణాల్లో నగర్ వన్ యోజన కింద ఏర్పాటయ్యే అర్బన్ ఫారెస్ట్?ల్లో.. స్థానిక వృక్ష జాతికి చెందిన మొక్కలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారని



అటవీ శాఖ అధికారులు తెలిపారు. ఇవి అర్బన్ ప్రజలకు ప్రకృతితో గడిపిన అనుభూతిని అందిస్తాయని చెప్పారు. ఈ పట్టణ వనాల్లో వాకింగ్ ట్రాక్?లు, విశ్రాంతి కేంద్రాలు, పచ్చని మైదానాలు ఏర్పాటు చేయనున్నారు.ఆదిలాబాద్, మంచిర్యాల, మేడ్చల్- మల్కాజ్ గిరి జిల్లాలో ఈ 6 అర్బన్ ఫారెస్టులను అభివృద్ధి చేయనున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో మావల, యాపల్ గూడ పట్టణాల్లో అర్బన్ ఫారెస్టులు ఏర్పాటు కానున్నాయి. ఇక మంచిర్యాల జిల్లాలో ఇందారం (క్యాతనపల్లి మండలం), చెన్నూర్?లలో ఏర్పాటు చేస్తారు. మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలో యెల్లంపేట, చెంగిచెర్లలో పట్టణ వనాలు అభివృద్ధి చేయనున్నారు.మరోవైపు, తెలంగాణలో 9 జిల్లాల్లోని మున్సిపాలిటీల పరిధిలో.. 14 అర్బన్ ఫారెస్టులను ఏర్పాటు చేయనున్నట్లు 2025 డిసెంబర్ లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఒక్కో పార్కుకు రూ. 2 కోట్ల చొప్పున.. రూ. 28 కోట్లను కేటాయించింది. తాజాగా మూడు జిల్లాలో ఆరు పట్టణ వనాలకు నిధులు విడుదల చేసింది. మిగతా వికారాబాద్ (4), భూపాలపల్లి (1), కొత్తగూడెం (1), జగిత్యాల (1), పెద్దపల్లి (1) జిల్లాలోని పట్టణ వనాలకు నిధులు మంజూరు చేయాల్సి ఉంది.

## అవసరమైతే హరీశ్ రావును మళ్లీ విచారిస్తాం

**సజ్జనార్**



**హైదరాబాద్:**హైదరాబాద్ సీపీ,సిట్ చీఫ్ సజ్జనార్ కీలక ప్రకటన చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో అవసరమైతే మాజీ మంత్రి హరీశ్ రావును మళ్లీ విచారణకు పిలుస్తామని తెలిపారు. హరీశ్ రావును విచారించామని, ఆయనకు సుప్రీంకోర్టులో స్టే రాలేదని చెప్పారు. తన కుమారుడు అమెరికా వెళ్తున్నందున ముందుగా బయల్దేరి వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని పేర్కొన్నారు. కేసులో సాక్షులను ప్రభావితం చేయవద్దని సూచించామని తెలిపారు.

## రేషన్ కార్డుల టెండర్ పిటిషన్ కొట్టివేత

**హైకోర్టు**

**హైదరాబాద్:**తెలంగాణ రేషన్ కార్డుల టెండర్ ప్రక్రియలో న్యాయ సమీక్ష పరిమితమని హైకోర్టు స్పష్టం చేసింది. క్యూఆర్ కోడ్ తో కూడిన రేషన్ కార్డుల తయారీకి సంబంధించి సాంకేతిక బిడ్?ను తిరస్కరించడాన్ని సవాల్ చేస్తూ రోస్మెర్టా టెక్నాలజీస్ లిమిటెడ్ దాఖలు చేసిన పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసింది. సాంకేతిక అర్హత లేక పోవడంతోనే బిడ్ ను తిరస్కరించినట్టు ప్రభుత్వ న్యాయవాది తెలిపారు. టెండర్ షరతులో పక్షపాతం చూపినట్లు ఆధారాలు లేవని, సాంకేతిక టెండర్ వ్యవహారాల్లో న్యాయ సమీక్ష అధికారం పరిమితమని సుప్రీంకోర్టు తీర్పుల నేపథ్యంలో జోక్యం చేసుకోలేమని కోర్టు పేర్కొంది.

## సామాజిక బాధ్యతతో విస్తృతంగా...
# అవగాహన కల్పించాలి

**ఇష్టారాజ్యా ప్రయాణాలతోనే ప్రమాదాలు**

**నిబంధనలు పాటిస్తే సురక్షిత ప్రయాణం**

**నాగర్ కర్నూల్ జనవరి 21 (స్కై న్యూస్)** రోడ్డు నిబంధనలను వాహనదారులకు వివరించి రోడ్డు ప్రమాదాలను నివారించే బాధ్యతను ప్రతి ఒక్కరూ నిర్వర్తిస్తూ సామాజిక స్పృహతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రవికుమార్ డిటిఓ బాలు నాయక్ సూచించారు మంగళవారం జిల్లా కేంద్రంలో రోడ్డు భద్రత మసోత్సవాల సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణ నుండి నిర్వహించిన ర్యాలీని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సమావేశానికి డీఎస్పి బుర్రి శ్రీనివాస్ అధ్యక్షత వహించగా వారు ప్రసంగించారు. సాంస్కృతిక సారథి కళాకారులు చైతన్య గీతాలను ఆలపించగా పోలీసు శాఖ కళాకారులు ప్రదర్శించిన లఘు చిత్రం ఆకట్టుకుంది. మెడికల్ కళాశాల విద్యార్థులు రోడ్డు ప్రమాదం సంభవించినప్పుడు సామాజిక బాధ్యతతో నిర్వర్తించవలసిన కార్యక్రమాలను ప్రత్యక్షంగా వివరించారు అనంతరం డిగ్రీ కళాశాల విద్యార్థులు హెల్మెట్ వాడకపోవడం వల్ల జరిగే అనర్థాలను వివరించారు ఈ సందర్భంగా డిటిఓ బాలు నాయక్ మాట్లాడుతూ ప్రయాణాల కంటే ముందు వారి వాహనాలను పరిశీలించిన తర్వాతే ప్రయాణాలను మొదలు పెట్టాలని కోరారు. భద్రతా నియమాలతో వాహనాలను నడుపుతూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని కోరారు సమావేశంలో జిల్లా వైద్య శాఖ అధికారి రవి నాయక్ మాట్లాడుతూ అనేకమంది ప్రమాదాలు జరిగిన సందర్భంలో ఆసుపత్రిలో చేరడం జరుగుతుందని వారిలో అధిక శాతం మద్యం సేవించి వాహనాలను నడపటం వల్ల లేదంటే వాహనాలు నడుపుతూ సెల్ఫోన్లను వాడటం వల్ల జరుగుతున్నట్లు గుర్తించడం జరిగిందని వివరించారు. ప్రమాదాలు సంభవించినప్పుడు వాహనదారులే కాకుండా సాధారణ ప్రజలు వారి కుటుంబాలు కూడా వీధిన పడే ప్రమాదం ఉన్నందున ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని కోరారు. జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ మాట్లాడుతూ జీవితం ఎంతో విలువైనదని దానిని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై జాగ్రత్తలు పాటిస్తూనే రోడ్డు నియమాలను పాటించి ప్రయాణాలను కొనసాగించాలని కోరారు. వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని కారు ప్రయాణంలో డ్రైవర్ సీట్ బెల్ట్ ను వాడాలని సెల్ఫోన్ వాడడం వల్ల దృష్టి మరలడం సహజమని దీనివల్ల ఎక్కువ ప్రమాదాలు జరుగుతాయన్నారు. భద్రత అందరూ సామాజిక బాధ్యతతో గుర్తించి ముందుకు సాగుతూనే ప్రమాదాలను



నివారించవచ్చని వివరించారు జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ మాట్లాడుతూ ప్రతి గంటలో 55 ప్రమాదాలు జరుగుతున్నాయని వీటిలో అధిక శాతం యువత ప్రమాదాలకు గురవుతున్నారని నిబంధనలను విస్మరిస్తూ ఇష్టానుసారంగా రాజ్యాంగ వాహనాలను నడపటం వల్లే మృత్యువాత పడుతున్నారని వివరించారు. యువత తల్లిదండ్రులను గ్రామాలలో ప్రజలను చైతన్యం చేయాలని కోరారు అనంతరం ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహణలో పోలీసులకు సహకరించాలని ప్రజాప్రతినిదులను కోరారు. ప్రమాదాలను నివారించడం సామాజిక బాధ్యతతో స్వీకరించి విస్తృతంగా అవగాహన కల్పించాలని ప్రభుత్వం రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు సిగ్నల్ వ్యవస్థను మెరుగుపరచామని త్వరలో జిల్లా కేంద్రానికి కూడా సిగ్నల్ వ్యవస్థను మంజూరు చేయడం జరిగిందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలను నడపడం కుటుంబాలకు దూరం కావడమేనని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు డిఎస్పీ శ్రీనివాస్ సిఐ అశోక్ రెడ్డి తో పాటు పోలీస్ మరియు వైద్య అధికారులు మెడికల్ కళాశాల విద్యార్థులు డిగ్రీ కళాశాల విద్యార్థులు హాజరయ్యారు

# జర్నలిస్టులే జనసారథులు







వార్త తరంగాలు జాతీయ తెలుగు దినపత్రిక నూతన సంవత్సరం 2026 క్యాలెండర్ ను జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఎమ్ డి. మొయిజ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి 'వార్త తరంగాలు' జాతీయ తెలుగు దినపత్రిక నూతన సంవత్సరం 2026 క్యాలెండర్ ను షాద్ నగర్ పట్టణ సీఐ విజయకుమార్ కు అందించిన జిల్లా స్టాఫ్ రిపోర్టర్.. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 'వార్త తరంగాలు' జాతీయ తెలుగు దినపత్రిక రంగారెడ్డి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఎండి. మొయిజొద్దీన్ ఆధ్వర్యంలో షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి చేతుల మీదుగా వార్తా తరంగాలు జాతీయ తెలుగు దినపత్రిక నూతన సంవత్సరం 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ తమ అక్షరాలతో సమాజాన్ని సరైన మార్గంలో నడిపే జర్నలిస్టులే నిజమైన జనసారథులని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వతంత్ర పోరాటం నుంచి నేటిదాకా సమాజాన్ని ముందుకు నడిపించడంలో పత్రికలు పోషిస్తున్న పాత్ర అనిర్వచనియమని అన్నారు తెలంగాణ ఉద్యమంలోనూ పత్రికలు తమ భాగస్వామ్యాన్ని అందించాలని పేర్కొన్నారు పాత్రికేయులు నిజాయితీగా వార్తలు రాసినప్పుడే సమాజంలో ఉన్న సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని వారు అభిప్రాయపడ్డారు నాయకులు ఎన్ని పనులు చేసిన వాటిని దృష్టికి తెచ్చేది జర్నలిస్టులు రాసే వార్తలు మాత్రమేనని అన్నారు ఇటు ప్రభుత్వానికి, అటు ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా పక్షాన నడుచుకుంటూ నిత్యం వారి శ్రేయసుకు కృషి చేస్తారని అన్నారు అందుకే పత్రికలు అయిన జర్నలిస్టులు అయిన తనకు అమితమైన అభిమానం ఉందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, చెంది తిరుపతిరెడ్డి, తెలంగాణ ఉద్యమ జేఏసీ నాయకులు వెంకట్రామిరెడ్డి, మురళీమోహన్(అప్పి) జమ్రుద్ ఖాన్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, డిప్యూటీ సర్పంచ్ ఎ. అశోక్, శ్రీధర్, షర్ఫుద్దీన్, శ్రీనివాస్, రాణా, వార్తాపరంగాలు జాతీయ తెలుగు దినపత్రిక రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఎండి. మొయిజొద్దిన్, జర్నలిస్టులు ఎండి. షకీల్, రియాజ్, తదితరులు పాల్గొన్నారు ఇందులో భాగంగా 'వార్త తరంగాలు' జాతీయ తెలుగు దినపత్రిక నూతన సంవత్సరం 2026 క్యాలెండర్ ను రంగారెడ్డి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఎండి. మొయిజొద్దీన్ షాద్ నగర్ పట్టణ సిఐ విజయ్ కుమార్, ఇన్స్పెక్టర్లకు కు అందించారు ఈ సందర్భంగా పట్టణ సిఐ విజయకుమార్ మాట్లాడుతూ ప్రజల్లో చట్టాలపై అవగాహన కల్పించడంలో వార్తా తరంగాలు జాతీయ తెలుగు దినపత్రిక కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు సమాజంలో న్యాయం, భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు మీడియా బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు ప్రజలకు సత్యనిష్ఠమైన సమాచారం అందిస్తూ చట్టబద్ధమైన సమాజ నిర్మాణానికి తోడ్పడుతున్నందుకు వార్తా తరంగాలు జాతీయ తెలుగు దినపత్రిక యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ విజయకుమార్, సబ్ ఇన్స్పెక్టర్లు, వార్త తరంగాలు రంగారెడ్డి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఎండి. మొయిజ్, స్థానిక జర్నలిస్టులలు ఎండి రియాజ్, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

## మునిసిపాలిటీ కైవసానికి సైనికుల్లా కృషి చేయాలి

**కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న మాజీ కౌన్సిలర్లు**



**నాగర్ కర్నూల్ జనవరి 21( స్కై న్యూస్)** త్వరలో జరగబోయే మునిసిపాలిటీ ఎన్నికలలో జిల్లా కేంద్రంలోని మునిసిపాలిటీపై కాంగ్రెస్ జెండాను ఎగురవేసి అన్ని స్థానాలను కైవసం చేసుకునేందుకు నాయకులు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి లు కోరారు మంగళవారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో మాజీ కౌన్సిలర్లు ఖాజాఖాన్ తిరుమల్ యాదవ్ తో పాటు నాయకులు శంకర్ ఇమ్రాన్ బిఆర?స్ ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మరియు ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నియోజకవర్గ అభివృద్ధికి నిర్విరామంగా కృషి చేస్తూ 1000 కోట్ల నిధులతో సీసీ రోడ్లు డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు కాలనీల అభివృద్ధికి పాటుపడడం జరిగిందని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను రాజకీయాలకు అతీతంగా పరిష్కరించడం జరుగుతుందని ఎన్నికలలో ప్రజలను చైతన్యం చేసి పథకాలను వివరిస్తూ హస్తం గుర్తు విజయానికి కృషి చేయాలన్నారు

## పత్రికలు కరదీపికలుగా పని చేయాలి

**నాగర్ కర్నూల్ జనవరి 21 (స్కై న్యూస్)** ప్రజాస్వామ్య పరిరక్షణలో నాలుగవ స్తంభంగా పనిచేస్తున్న పత్రికలు సామాజిక బాధ్యతతో కరదీపికలుగా ఉంటూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేయాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ కోరారు మంగళవారం జిల్లా కేంద్రంలో వార్త తరంగాలు జాతీయ తెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ వారు ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో ప్రారంభించిన వార్తా తరంగాలు జాతీయ పత్రిక నేడు రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి పరిష్కారానికి కృషి చేయడం అభినందనీయమన్నారు. సంస్థ యాజమాన్యం జర్నలిస్టులు సామాజిక సేవా కార్యక్రమాలలో కూడా భాగస్వాములు కావడం హర్షనీయమన్నారు. సామాజిక మాధ్యమాలలో పెట్టే పోస్టింగులను ఆధారంగా చేసుకొని వార్తలు రాయడం వల్ల అధికారులు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతుందని వాటిని దృష్టిలో ఉంచుకొని వాస్తవాలనే ప్రజలకు పత్రికలలో వార్తల రూపంలో అందించాలని కోరారు పత్రిక మరింత ఆర్థిక అభివృద్ధి సాధించి



జర్నలిస్టులను ఆదుకోవడంతోపాటు మంచి మంచి కథనాలను ప్రచురించాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా స్టాఫ్ రిపోర్టర్ హకీం కిషోర్ జిల్లా అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి రవి నాయక్ డిటిఓ బాలు నాయక్ డిఎస్పి బుర్రి శ్రీనివాస్ రెడ్డి సీనియర్ జర్నలిస్టులు పరిపూర్ణం పాత్రికేయులు బాదం పరమేశ్వర్ చిగుళ్లపల్లి రమణ కుమార్ హకీమ్ భరత్ తో పాటు పలువురు జర్నలిస్టులు వైద్య కళాశాల విద్యార్థులు పోలీస్ అధికారులు పాల్గొన్నారు

## కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో బస్తీ దవాఖాన ను ప్రారంభించిన ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి

**దేవరకద్ర కొత్తకోట జనవరి 21 (స్కై న్యూస్);** కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో బస్తీ దవాఖాన ను బుధవారం ప్రారంభించి, అనంతరం మానసిక వికలాంగుల సంస్థ ఆధ్వర్యంలోని ఎన్ హెచ్ సి సెంటర్ ను పరిశీలించి, చిన్నారులతో ఆత్మీయంగా సంభాషించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి .అనంతరం కొత్తకోట మున్సిపాలిటీలో సిసి రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి శంకుస్థాపన చేశారు.



## క్రీడా నైపుణ్యంతోనే విజయాలు

**జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్**



**నాగర్ కర్నూల్ జనవరి 21 (స్కై న్యూస్)** జాతీయస్థాయిలో ప్రతిభను కనబరిచి పోలీసు శాఖకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ కోరారు మంగళవారం జాతీయస్థాయి పోలీస్ అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొనందుకు అర్హత సాధించిన కానిస్టేబుల్ దేశెట్టి శివ ను ప్రశంసించారు ఈ సందర్భంగా 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 24న జార్ఖండ్ రాజధాని రాంచీలో నిర్వహించే జాతీయ స్థాయి పోటీలలో రాష్ట్రం నుండి పది కిలోమీటర్ల పదివేల పోటీలలో ఆయన పాల్గొననున్నారని తెలిపారు. ఫిబ్రవరి రాష్ట్రంలో నిర్వహించే జాతీయస్థాయి పోలీస్ క్రాస్ కంట్రీ ఛాంపియన్షిప్ లో తెలంగాణ పోలీస్ టీం ఆధ్వర్యంలో పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. మార్చిలో నిర్వహించే పంజాబ్ రాష్ట్రంలోని జలంధర్లో నిర్వహించే పోటీలలో కూడా పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర? జగన్ ఆర్ ఎస్ ఐ గౌస్ పాషా పాల్గొన్నారు

## విద్యుత్ షాక్ తో యువ రైతు మృతి

**రైతు కుటుంబాన్ని ఆదుకోవాలి బి కే ఎస్**



**నారాయణపేట జనవరి 21:( స్కైన్యూస్)** దామరగిద్ద మండలం బాపనపల్లి గ్రామానికి బుడ్డ పోల నారాయణ బుధవారం కరెంట్ షాక్ తో మృతి చెందారు .తన పొలానికి పోయి వరి నాటు కోసం పొలంలో అంచులు చేస్తున్న సమయంలో విద్యుత్ తీగ తగలడం వల్ల విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందారు. పక్కనున్న రైతులు విద్యుత్ ఫీజులు తీసి విద్యుత్తు లైను నిలుపుదల చేసి రక్షించాలని ప్రయత్నించారు.కానీ అంత లోపలనే మృత్యువాత పద్దాడు .రైతు నారాయణ కు భార్య ఒక కుమారుడు ఉన్నాడు. కుటుంబమంతా ఆందోళనలో ఇబ్బందుల ఉన్నారు.పెద్ద దిక్కు ను కోల్పోవడంతో కుటుంబ సభ్యులు రోదనలు అందరికీ కంట తడి తెప్పించా యి. ఆ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని జిల్లా బి కె ఎస్ సహకార్యాదర్శి మున్నాన్ పల్లి మల్లికార్జున్,నాయకులు శరణమయ్యప్ప స్వామి, భారతీయ కిసాన్ సంఘ్ దామరగిద్ద మండల అధ్యక్షులు సుభాష్, మధ్యల బెడ్ జిల్లా విద్యుత్ ప్రముఖ మహిపాల్, పిడ్డంపల్లి కమిటీ సభ్యులు విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకు పోవడం జరిగింది.ఇట్టి విషయాన్ని నారాయణపేట భారతీయ కిసాన్ సాంగ్ రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబ గారికి ఇట్టి సమాచారాన్ని మాకు కుటుంబానికి న్యాయం చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరారు.

## వార్త తరంగాలు 2026 క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్పీ రోహిత్ రాజ్



**కొత్తగూడెం జనవరి 21 (స్కై న్యూస్ ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయంలో బుధవారం వార్త తరంగాలు జాతీయ దినపత్రిక స్టాఫ్ రిపోర్టర్ రత్నకుమార్ ఆధ్వర్యంలో 2026 సంవత్సర నూతన క్యాలెండర్?ను ఆవిష్కరించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రోహిత్ రాజ్ ఐపీఎస్.ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్ మాట్లాడుతూ వార్త తరంగాలు పత్రిక ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ నిష్పక్షపాతమైన వార్తలను మంచి మంచి కథనాల రూపంలో అందిస్తూ మంచి గుర్తింపు పొందిందని నిజా నిజాలు తెలుసుకొని వార్తలను ప్రచురించాలని ఎస్పి అన్నారు. ఈ సందర్భంగా వార్త తరంగాలు స్టాఫ్ రిపోర్టర్ రత్నకుమార్ కి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## పర్దిపూర్ లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**సర్పంచ్ తెలుగు శివకుమార్**



**చిన్న చింతకుంట జనవరి 21 (స్కై న్యూస్);** చిన్న చింతకుంట మండల పరిధిలోని పర్దీపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం ముందు బుధవారం ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద కుమ్మరి బాల కిష్టన్న, కురవ జయమ్మలకు సర్పంచ్ శివకుమార్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో తోడ్పాటు ఉంటుందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కురుమన్న,ఉప సర్పంచ్ నేరటి నర్సింహా రెడ్డి, మాజీ ఎం పి టి సి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ ప్రెసిడెంట్ బురనప్ప కటికే పీరు మహమ్మద్, వెంకటేష్, ఉప్పరి కృష్ణయ్య, హన్మిరెడ్డి, బ్రాహ్మ నందారెడ్డి, కృష్ణారెడ్డి, డోలు మల్లప్ప, రత్నంసీనియర్ కమ్యూనిస్టు రాష్ట్ర నాయకులు కొల్ల వెంకటన్న,తెలుగు వెంకటేష్, విజయలక్ష్మి, ప్రకాశ్, వార్డు మెంబర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు. పంచాయతీ కార్యదర్శి కురుమన్న గారు, మరియు గ్రామానికి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

## రైతుల పడిగాపులపై మర్రి ఆగ్రహం



**నాగర్ కర్నూల్ జనవరి 21( స్కై న్యూస్)** ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం వల్లే యూరియా కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారని తమ ప్రభుత్వం ఆయాంలో ఏనాడు రైతుల గోసలు ఈ స్థితిలో లేవని స్థానిక మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు మంగళవారం తాడూరు సింగిల్ విండో కార్యాలయాన్ని ఆకస్మికంగా పరిశీలించారు ఈ సందర్భంగా రైతులు యూరియా అందడం లేదని యూరియా కోసం తెల్లవారుజామునుండే గత నాలుగు రోజులుగా ఎదురు చూస్తున్నామని ఆయన దృష్టికి తీసుకురావడంతో ప్రభుత్వాన్ని విమర్శించారు. వ్యవసాయనీరు రావడంలేదని యూరియా దొరకడం లేదని తెలపడంతో ఇంకో మూడు సంవత్సరాలు ఎదురు చూడాల్సిందే తప్ప చేసేది ఏమీ లేదని రాబోయే రోజులలో ఎన్నికలు ఏవి వచ్చినా అధికార పార్టీకి బుద్ధి చెబుతేనే రైతుల సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు ఈ కార్యక్రమంలో తాడూరు మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా జరిగిన శ్రీ భక్త మార్కండేయ స్వామి జయంతోత్సవం



**జోగులాంబ గద్వాల, జనవరి 21(స్కై న్యూస్):**జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణం రాజా వీధి నందు శ్రీ భక్త మార్కండేయ స్వామి ఆలయంలో గద్వాల పట్టణ పద్మశాలి సేవా సంఘం, పట్టణ పద్మశాలి యువజన సంఘం, కుల బంధువుల ఆధ్వర్యంలో భక్త మార్కండేయ స్వామి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం ఉదయం ఏడు గంటలకు శ్రీ భక్త మార్కండేయ స్వామి వారి అభిషేకం,పూజ, అర్చన, మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. దేవాలయ ప్రాంగణంలో పద్మశాలియ పతావిష్కరణ పట్టణ పద్మశాలి అధ్యక్షుడు నామాల శ్రీకాంత్, పట్టణ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు అక్కల కుమార్, పద్మశాలి బంధువుల ఆధ్వర్యంలో పతాకావిష్కరణ గావించారు. తదనంతరం శ్రీ భక్త మార్కండేయ స్వామి వారి పల్లకి సేవ పట్టణ పురవీధుల గుండా భజన బృందంతో, మహిళా మణులు కోలాటాలతో అంగరంగ వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. తదుపరి పద్మశాలి మహిళా మణులచే శ్రీ భక్త మార్కండేయ స్వామి వారి డోలారోహణము భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పద్మశాలి కుల బంధువులు ,ఆలయ కమిటీ మెంబర్లు ,పద్మశాలీలు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగు పై రైతులకు అవగాహన సదస్సు జిల్లా సహకార అధికారి డి, కృష్ణ





**చిన్న చింతకుంట జనవరి 21 (స్కై న్యూస్);** చిన్న చింతకుంట మండల పరిధిలోని అప్పంపల్లి గ్రామంలో బుధవారం మహబూబ్ నగర్ జిల్లా సహకార అధికారి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము అప్పంపల్లి సందర్శించారు. ఈ సందర్భంగా అధికారి డి కృష్ణ మాట్లాడుతూ ప్రస్తుతము రైతులకు సాగుకు కావలసిన రసాయన ఎరువులు యూరియా మరియు గ్రోమోర్ సరిపడంత ఉన్నదా అని పి ఎ సి ఎస్ సెక్రటరీ బషీర్ కి అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎరువులు తక్కువ పడకుండా ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలన్నారు. తెలంగాణ సహకార కమిషనర్ ఆదేశాల మేరకు పి ఏ సి ఎస్ అప్పంపల్లి పరిధిలో రైతులకు ఆయిల్ ఫామ్ సాగు రైతులకు అవగాహన కార్యక్రమము ఏర్పాటుచేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమములో జాయింట్ రిజిస్ట్రార్ / జిల్లా సహకార అధికారి డి. కృష్ణ, ఉద్యానవన శాఖ హెచ్ ఓ,శ్రుతి, అగ్రికల్చర్ ఏవో రాజేష్ ఖన్నా, దేవరకద్ర వ్యవసాయ సంఘం అధ్యక్షులు కథలప్పరైతులకు ఆయిల్ ఫామ్ సాగు కు సబ్సిడీ, డ్రిప్పు సబ్సిడీ విషయములో రైతుల సందేశాలను నివృత్తి చేయడము జరిగింది.ఇట్టి కార్యక్రమములో ఓ పి ఐ సి, సి .నారాయణరెడ్డి పి ఏ సి ఎస్ అప్పంపల్లి సీనియర్ ఇన్స్పెక్టర్ ఓ.శ్రీనివాసులు, పి ఎ సి ఎస్ పరిధిలోని రైతులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## రంజాన్ మాసంలో ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు



**జోగులాంబ గద్వాల, జనవరి 21(స్కై న్యూస్):**రంజాన్ మాసంను ముస్లింలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునేందుకు వీలుగా ప్రభుత్వం తరఫున అవసరమైన ఏర్పాట్లన్నీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ తెలిపారు.బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో రంజాన్ మాసంలో మసీదులు, ఈద్గాల వద్ద చేయాల్సిన ఏర్పాట్లు, ఇతర అంశాలపై ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి, ఎస్పీ శ్రీనివాసరావు తో కలిసి కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ మాట్లాడుతూ మన దేశం లౌకిక వాదంతో మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని ముస్లింల పవిత్ర రంజాన్ మాసంలో వారికి అవసరమైన సహకారం అందించనున్నట్లు చెప్పారు. మసీదుల వద్ద పారిశుధ్యం, నీటి వసతి, విద్యుత్ సౌకర్యం, తదితర మౌలిక సౌకర్యాలను కల్పిస్తామన్నారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏటా ముస్లిం సోదరులు రంజాన్ మాసంను ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునేందుకు వీలుగా సహకరిస్తున్నామన్నారు. వారికి ఏ సమస్య ఉన్నా అధికారులు, తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి రంజాన్ మాసంలో ముస్లింలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలో అన్ని వర్గాల ప్రజలు కలిసి మెలిసి జీవిస్తున్నారని, ఈ విషయంలో ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. మతసామరస్యం, సౌభ్రాతృత్వం విషయంలో మన జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉందని కొనియాడారు. పోలీసు శాఖ తరపున రంజాన్ మాసంను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పూర్తిస్థాయిలో సహకరిస్తామన్నారు. అనంతరం పలువురు ముస్లిం సంఘాల ప్రతినిధులు మాట్లాడారు. ఈ సమావేశంలో ఆర్డీవో అలివేలు, మైనారిటీ సంక్షేమ శాఖ ఇన్చార్జి అధికారిని నుషిత, డిఎంహెచ్వో సంధ్య కిరణ్మయి, పౌరసరఫరాల శాఖ మేనేజర్ విమల, గద్వాల మునిసిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్, పలు ముస్లిం సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ రాజ్ క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్



**నారాయణపేట జనవరి 21: (స్కైన్యూస్)** నారాయణపేట జిల్లా పంచా యతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం 2026 సంవత్సర క్యాలెండర్ ను బుధవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, రెవెన్యూ అదన పు కలెక్టర్ శ్రీను, జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్య నిర్వ హణ అధికారి మొగులప్పతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పంచాయ తీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యో గులందరికీ నూతన సంవత్స ర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం నారాయణపేట జిల్లా అధ్య క్షులు శ్రీ.నార్యా నాయక్, ప్రధాన కార్యదర్శి జి. రామ కృష్ణారెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు కొండన్న, కోశా ధికారి చైతన్య, మరియు స్టేట్ కౌన్సిల్ మెంబర్లు, జిల్లా కార్య వర్గ సభ్యులు, ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.

# మేయర్ బరిలో దారావత్ ఉష చౌహాన్

### 23 వ వార్డు కార్పొరేటర్ గా బరిలోకి ఉష

### వార్డ్ పరిధిలో 3 వేల ఓట్లకు గాను 2000 ఓట్లు ఎస్టి



**కొత్తగూడెం జనవరి 21 (స్కై న్యూస్ ):** కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ బరిలో ప్రముఖ విద్యావంతురాలు దారావత్ ఉష శ్రీను చౌహాన్ ఉంటున్నట్టు సమాచారం.ఉష శ్రీను చౌహాన్ ను పార్టీ లో చేర్చుకుని పార్టీని బలోపేతం చేసుకునే దిశగా పావులు కదుపుతున్న ప్రధాన పార్టీల నేతలు స్థానికురాలి గా వారి ప్రస్థానం కొనసాగింది. 23 వ వార్డ్ లొ నర్సింహా సాగర్ ,మంగపేట, వేపలగడ్డ ఆనాటి గ్రామ పంచాయతీ లు ఉన్నాయి.నర్సింహాసాగర్ ఓట్స్ 1200 మంగపేట ఓట్స్ 700 వేపలగడ్డ ఓట్స్ 1100 మొత్తం ఓట్లు 3000 ఉన్నాయి ఇందులో ఎస్టీ సామాజిక వర్గం ఓట్లు 2000 ఉండడంతో గెలుపే లక్ష్యం గా 23 వార్డ్ కార్పొరేట్ గా బరిలో ఉండబోతున్నారు కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ప్రముఖ డాక్టర్ కుటంబం. పోలీస్ కుటుంబంగా గుర్తింపు దశబ్ద కాలానికి పైగా కొత్తగూడెంలో అనేక సేవా కార్యక్రమలు.క్యాంపులు ఏర్పాటు చేసి సామాజిక సేవాలు అందించడమే కాకుండా అనేక సామాజిక,సేవ కార్యక్రమాలు నిరంతరం చేస్తూనే ప్రజలకు అందుబాటులో ఉంటూ యువతను ప్రోత్సహిస్తూ క్రమశిక్షణ, క్రీడ స్ఫూర్తిని పెంపొందించడం కోసం అనేక టోర్నమెంట్లు నిర్వహించి యువతకు ఆదర్శంగా ఉంటూ పేద ప్రజలకు తన వంతు సహకారం అందిస్తూ ప్రజల అభిమానాన్ని సొంతం చేసుకున్న గొప్ప మానవత్వాన్ని చాటుకున్న ఉషా శ్రీను చౌహాన్ .పేద ప్రజలను అమితంగా ప్రేమించే ఉష శ్రీను చౌహాన్ పచ్చదనం, పర్యావరణ పరిరక్షణలో భాగంగా వేలాది మొక్కలను నాటడంతో పాటు ప్రతి గ్రామంలో చనిపోయిన కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడం వారి ఫంక్షన్ కు సంబంధించిన సరుకులు అన్ని రకాల సహకారాలు చేస్తూ ఏర్పాటు చేయడం ఉష శ్రీను చౌహాన్ సామాజిక బాధ్యతగా భావిస్తారు, ఆర్థిక సహకారం కోసం తన వద్దకు వచ్చే ప్రతి ఒక్కరిని ఆదరించే గొప్ప మానవత్వం మూర్తులు, తదితర పళ్ళ జాతి మొక్కలను అందిస్తూ పర్యావరణ పరిరక్షణ లో ప్రజలను సైతం భాగ స్వామి చేస్తూ ఇప్పటికీ కొన్ని వేలకు పైగా మొక్కలను, అనేక సేవ కార్యక్రమాలు అందించి, పేద ప్రజలపైన ప్రకృతి పై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు, కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో అందరికీ సుపరిచితురాలు స్థానికురాలు ఉషా శ్రీను చౌహాన్ బరిలో దింపే పార్టీకే మేయర్ పీఠం దక్కడం దాదాపు ఖరారు. అనూహ్యంగా కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ రిజర్వేషన్ ఎస్ టి జనరల్ కు కేటాయించడంతో అన్ని ప్రధాన పార్టీలు, రాజకీయ వర్గాల సమాచారం ప్రకారం ఉష శ్రీను చౌహాన్ పేరును ప్రముఖంగా ప్రస్తావిస్తున్నట్లు కార్పొరేషన్ పరిధిలో చర్చ జరుగుతుంది.

# అధికారులు రహదారి భద్రతపై ప్రజలకు ఆదర్శంగా నిలవాలి

**జోగులాంబ గద్వాల, జనవరి 21(స్కై న్యూస్,):**అధికారులు రోడ్డు నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ రహదారి భద్రత విషయంలో ప్రజలకు ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ పిలుపునిచ్చారు.జోగులాంబ గద్వాల జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఐడిఓసి సమావేశపు మందిరంలో నిర్వహించిన చేరుకోండి(ఖతీతీఱజవ), జీవించండి(ఖశ్రీఱజవ) అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి, ఎస్పి శ్రీనివాసరావు తో కలిసి కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ మాట్లాడుతూ అధికారులు ప్రతి నిత్యం తమ కార్యాలయాలకు ద్విచక్ర వాహనాలు, కార్లలో వస్తుంటారు కాబట్టి తాము తప్పకుండా రహదారి నియమాలను పాటించాలన్నారు. ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖ రహదారులు నిర్మించేటప్పుడు నాణ్యతతో పాటు, రోడ్డు భద్రత ఉండేలా డిజైన్ చేసే విషయంలో అధికారులు నిబంధనలను పాటించాలని, అలాంటప్పుడే వాహనదారులకు ప్రమాదాలు జరగకుండా చూడవచ్చు అన్నారు. తాను హైదరాబాదులో ఔటర్ రింగ్ రోడ్డు ఎండీ గా పనిచేసిన సమయంలో అక్కడ జరిగిన ప్రమాదాలకు కారణాలను విశ్లేషించడం జరిగిందని, స్పీడ్ లిమిట్ ఒక రకంగా డిజైన్ చేసి ఉంటే వాహనదారులు అధిక వేగంతో పోవడం, అకస్మాత్తుగా రహదారులపై వాహనాలను నిలపడం వంటివి ప్రమాదాలకు కారణమవుతున్నాయన్నారు. కర్నూల్ జిల్లాలో గతేడాది జరిగిన బస్సు ప్రమాదంలో 20 మంది మృత్యువాత పడడం, ఇతర సంఘటనలను దృష్టిలో ఉంచుకొని డ్రైవర్లు ఎంతో బాధ్యతాయుతంగా ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేయాల్సి ఉందన్నారు. ప్రమాదాల కారణంగా ఆయా వ్యక్తుల నుంచి రావాల్సిన వస్తు ఉత్పత్తి తగ్గిపోతుందని, ఫలితంగా దేశ జిడిపి పై దాని ప్రభావం ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు.ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ



ప్రతిరోజు ఎక్కడో ఒకచోట ప్రమాదాలు జరుగుతుండడం ప్రస్తుతం సర్వసాధారణమైందని, ఈ పరిస్థితుల్లో మార్పు రావాలంటే ప్రతి ఒక్కరూ రహదారి భద్రతపై అవగాహనతో ముందుకెళ్లాలన్నారు. మద్యం సేవించి, సెల్ ఫోన్లు మాట్లాడుతూ వాహనాలు నడపడం వంటి కారణాలతో ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు. ఇలా జరగకుండా ఉండాలంటే సంబంధిత రవాణా శాఖ, ట్రాఫిక్, పోలీస్ అధికారులు కఠినంగా వ్యవహరించాలని అప్పుడే ప్రతి ఒక్కరూ రహదారి నియమాలను పాటిస్తారన్నారు. కొన్ని దేశాల్లో రహదారి భద్రతపై ప్రజలకు మంచి అవగాహన ఉందని, మన వద్ద కూడా ప్రమాదాల నివారణకు ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉందన్నారు.జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ పౌరుల బాధ్యతాయుతమైన ప్రవర్తనతోనే రహదారి ప్రమాదాలను నివారించవచ్చని, రోడ్డు భద్రత ప్రతి కుటుంబానికి సంబంధించిన విషయమని పేర్కొన్నారు. ఇంటి యజమాని, పిల్లలు, జీవిత భాగస్వామి అనుకోని ప్రమాదాలతో మృతిచెందితే ఆయా కుటుంబాలు అనుభవించే ఆర్థిక, మానసిక వేదనను పూడ్చడం చాలా కష్టమన్నారు. ప్రతి ప్రభుత్వ శాఖలో పనిచేసే ఉద్యోగులు ద్విచక్ర వాహనంపై వచ్చేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలనే నిబంధన ఉండాలన్నారు. ద్విచక్ర వాహనంపై మహిళలను, చిన్నారులను ఎక్కించుకునీ నడిపేటప్పుడు వారిని గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చే విషయంపై జాగ్రత్తలు పాటించాల్సి ఉందన్నారు. ప్రమాదాల బారిన పడిన క్షతగాత్రులకు సరైన సమయంలో చికిత్స అందించడం వైద్య శాఖ అధికారుల బాధ్యత అని గుర్తు చేశారు. విద్యాశాఖ అధికారులు కూడా పాఠశాల బస్సులు సరైన కండిషన్లో ఉండేలా చూడాల్సిన అవసరం ఉందని, ఫలితంగా విద్యార్థులను సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేర్చవచ్చన్నారు. ఆటోలు, ఇతర ప్రైవేటు వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోకుండా రవాణా శాఖ, ఇతర అధికారులు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా పౌరులకు డ్రైవింగ్ లైసెన్స్ ఇచ్చేటప్పుడు వారికి ఆ వాహనాలను సరిగ్గా నడపడం వస్తుందో, లేదో పరిశీలించాలని రవాణా శాఖ అధికారులకు సూచించారు. ప్రతి ఒక్కరూ సామాజిక స్పృహతో, తమ కుటుంబ సభ్యులను దృష్టిలో ఉంచుకొని వాహనాలను నడపడం వలన ప్రమాదాలను చాలావరకు తగ్గించవచ్చని ఎస్పీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రహదారి ప్రమాదాల నివారణపై ముద్రించిన పోస్టర్లను అతిథులు విడుదల చేశారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో కలిసి అతిథులు రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, అదనపు ఎస్పి శంకర్, ఆర్డీవో అలివేలు, పలువురు ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు, పోలీసు శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ ఎన్నికల ప్రచారజోరు పెంచిన సిపిఐ

### రామవరం 6డివిషన్ల విస్తృత సమావేశం

### రామవరం డివిజన్లలో మరింత పట్టు సాధించాలి : సాబీర్ పాషా





**కొత్తగూడెం జనవరి21( స్కై న్యూస్):** త్వరలో జరగనున్న కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచార జోరును సిపిఐ పెంచింది. ఎన్నికలకు పార్టీ నాయకులు, కార్యకర్తలను సంసిద్ధులను చేసేందుకు జరుగుతున్న డివిజన్ల స్థాయి సమావేశాల్లో భాగంగా రామవరం పరిధిలోని ఆరు డివిజన్ల విస్తృత స్థాయి సమావేశం బుధవారం పార్టీ కార్యాలయం విఠల్ రావు మెమోరియల్ హాల్లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పాల్గొని మాట్లాడారు. కొత్తగూడెం మున్సిపాలిటీలో అంతర్భాగంగా ఉన్న రామవరం పట్టణంలో సిపిఐకి తిరుగులేదని, అనాదిగా ఇక్కడి ప్రజలు సిపిఐని ఆదరిస్తున్నారని, ప్రజలకు సిపిఐ అందిస్తున్న సేవలే ఇందుకు కారణమన్నారు. కొత్తగూడెం పట్టణ అభివృద్ధి సిపిఐతోనే సాధ్యమని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడేది తమ పార్టీయేనని స్పష్టం చేశారు. ముఖ్యంగా రామవరం ప్రాంతంలోని డివిజన్లలో పార్టీకి బలమైన పట్టు ఉందని, రాబోయే ఎన్నికల్లో ఈ ఆరు డివిజన్లలో సిపిఐ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని కోరారు. వార్డుల వారీగా ఉన్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రజలతో కలిసి పోరాడాలని సూచించారు. స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు కృషితో కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో జరిగిన, జరుగుతున్న అభివృద్ధి, నిష్పక్షపాతంగా అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి వెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. రామవరం ప్రాంత ప్రజలకు పోజేషన్ సర్టిఫికెట్లు, మాజీ కార్మికులు, పేదలు నివసిస్తున్న సింగరేణి క్వార్టర్లపై హక్కు కల్పించేందుకు కృషి జరుగుతోందన్నారు. కార్యకర్తలు ఐక్యమత్యంతో శ్రమించి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని, అప్పుడే మున్సిపల్ కార్పొరేషన్?లో సమస్యలన్యుల గొంతు వినిపిస్తుందని సాబీర్ పాషా ఉద్ఘాటించారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, ఎస్ కె ఫహీమ్, జిల్లా సమితి సభ్యులు భూక్యా శ్రీనివాస్, మునిగడప వెంకటేశ్వర్లు, మునిగడప పద్మ, నాయకులు గోపి కృష్ణ, రంగా రావు, గుత్తుల శ్రీనివాస్, తూముల శ్రీను, మండల రాజు, సుధాకర్, ఖయూమ్, సత్యనారాయణ చారి, జలీల్, షాహీన్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత అందరి బాధ్యత సీఐ శివశంకర్

**నారాయణపేట జనవరి 21:**రోడ్డు భద్రత అందరి బాధ్యత అని నారాయణపేట పోలీస్ సి ఐ.శివశంకర్ అన్నారు.జిల్లాఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు, తెలంగాణ పోలీస్ శాఖ చేపట్టిన ‘అరైవ్ అలైవ్’ కార్యక్రమంలో భాగంగా బుధవారం నారాయణపేట పట్టణంలోని చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అదే విధంగా పత్రికా సమావేశం ఏర్పాటు చేసి రోడ్డు భద్రతా నియమాలపై ప్రెస్ మీట్ ద్వారా వివరించా రు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద రోడ్డు భద్రత నియమా లకు సంబంధించిన వాల్ పోస్టర్లు అతికించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సీఐ శివశంకర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు మానవ నిర్లక్ష్య మేనని, మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, హెల్మెట్, సీటుబెల్ట్




ధరించకపోవడం వంటి వాటి వల్ల ప్రమాదాలు జరుగుతు న్నాయని తెలిపారు. రోడ్డు భద్రత నియమాలు పాటించి నప్పుడే ప్రమాదాలను తగ్గిం చవచ్చని స్పష్టం చేశారు.అనంతరం ‘అరైవ్ అలైవ్’ కార్యక్రమాన్ని పది రోజుల పాటు నిరంతరంగా నిర్వహి స్తూ గ్రామాలు, పట్టణాలు, బ్లాక్ స్పాట్లలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు, యువతే మార్పుకు నాంది పలకాలని, మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్సైలు వెంకటేశ్వర్లు, గాయత్రి, విద్యార్థులు లెక్చరర్స్, తదితరులు పాల్గొన్నారు.ఫోటో రైట్ అప్:3.అవగాహన కల్పిస్తున్న పోలీసులు

వార్తాతరంగాలు



# సింగరేణి సంస్థ మనుగడకే ముప్పు







**సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు భారీ ధర్నా**

**కొత్తగూడెం జనవరి 21( స్కై న్యూస్):** సింగరేణి బొగ్గు పరిశ్రమ మనుగడకే ముప్పు తీసుకువస్తున్న రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ విధానాల నుంచి రక్షించుకుంటూ సమగ్ర విచారణ చేయాలని కోరుతూ కొత్తగూడెం సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు బిఆర?స్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ముందుగా తెలంగాణ భవనం నుండి బైక్ పై ర్యాలీగా పోస్ట్ ఆఫీస్ నుండి సింగరేణి హెడ్ ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి హెడ్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు ఉపాధినిస్తూ, రాష్ట్ర అభివృద్ధికి వెన్నముకగా నిలిచిన సింగరేణి సంస్థను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏ టీఎంగా మార్చివేసింది. సింగరేణి సంస్థ ఉనికికే ప్రమాదాన్ని తీసుకువస్తున్నది.కాంగ్రెస్ పెద్దలు సింగరేణి నీ కొత్త కొత్త అక్రమాలతో దోచుకుంటున్నారు. సాక్షాత్తు సీఎం, డిప్యూటీ సీఎం, మరో మంత్రి అనుయాయులకు కట్టబెట్టేందుకు చేసిన కుట్రలు బహిర్గతం అయ్యాయి. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క పెట్టిన మీడియా సమావేశమే దానికి సాక్ష్యం. సీఎం బంధువు కంపెనీ, భట్టి విక్రమార్క అనుచరులు,మరో మంత్రి కంపెనీకి దక్కేలా సైట్ విజిటింగ్ సర్టిఫికెట్ అనే కొత్త విధానానికి తెరలేపారు. ఒరిస్సా లోని నైనీ బ్లాక్ గనులు సైట్ విజిటింగ్ సర్టిఫికెట్ ద్వారా కాంగ్రెస్ పెద్దలు సింగరేణిని దోచుకునే కుట్రలు చేశారు. కోల్ ఇండియాలో ఎక్కడ లేని సైట్ విజిటింగ్ సర్టిఫికెట్ సింగరేణిలో ఎందుకు? సైట్ విజిటింగ్ సర్టిఫికెట్ ద్వారా కాంట్రాక్టర్లను బయట పెట్టి, మధ్యపెట్టి రింగ్ గా ఏర్పడి సింగరేణిని దోచుకోవాలని కుట్రలు చేస్తున్నారు. అంతే కాకుండా గతంలో డీజిల్ సింగరేణి బల్క్ గా సప్లై చేసేది. ఇప్పుడు కాంట్రాక్టర్లకే కేటాయించడంతో మరింత దోపిడీ చేస్తున్నారు. గతంలో మైనస్ 20 టెండర్ కోట్ చేస్తే, కాంగ్రెస్ పెద్దలు ప్లస్ 10కి పెంచి మరింత దోపిడి చేస్తున్నారు. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఇప్పుడు వరకు టెండర్ల దోపిడి పై ఎందుకు స్పందించడం లేదు? కేసీఆర్ హయంలో సింగరేణి సంరక్షించబడింది. కాంగ్రెస్ వచ్చిన రెండేండ్లలో సింగరేణి సంస్థను మొత్తంగా దోపిడి చేస్తున్నారుఅని పలు డిమాండ్స్ తో సింగరేణి తల్లి విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. టెండర్లలో జరిగిన దోపిడీ పై సీబీఐ దర్యాప్తు చేయాలని దోపిడికి సంబంధం ఉన్న ప్రతి అధికారిని, కాంగ్రెస్ పెద్దలను కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ కబంద హస్తాల నుండి సింగరేణిని కాపాడాలని సింగరేణిలో మెడికల్ బోర్డు యధావిధిగా కొనసాగించాలని కారుణ్య నియమాకాలను అమలుపరచాలని .రిటైర్డ్ ఉద్యోగులకు లాభాల వాటా, దీపావళి బోనస్ ఎలాంటి షరతులు లేకుండా తక్షణమే చెల్లించాలని . రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన 48 వేల కోట్ల రూపాయల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని కోరుతూ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం జనరల్ సెక్రటరీ కాపుకృష్ణ సింగరేణి హెడ్ ఆఫీస్ ఎదుట ధర్నా అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి వినతి పత్రం అందచేసినారు. ఈ కార్యక్రమంలో రాష్ట నాయకులు వనమా రాఘవేంద్రరావు కొత్తగూడెం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి మాజీ ఎంపీపీలు శాంతి సోనా చుంచుపల్లి మండల అధ్యక్షులు ముత్యాల రాజేష్ సర్పంచులు ఉపసర్పంచులు సింగరేణి కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం పేరు మార్చడంపై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిరసన, దీక్ష, క్రీడా శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి





**దేవరకద్ర అమరచింత జనవరి 21 (స్కై న్యూస్);** కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం పేరు మార్చడం పై మక్తల్ నియోజకవర్గం అమరచింత లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిరసన దీక్షా కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమానికి క్రీడా శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి హాజరై వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఉపాధి హామీ తీసివేసి విబీజీ రాంజీ పేరు పెట్టడం వల్ల లాభం ఏంటని ప్రశ్నించారు. పైగా ఈ పథకం లో కోత విధించారన్నారు.బాపు అద్దాల గుర్తు పెట్టుకొని స్వచ్ఛ భారత్ అనే కార్యక్రమం పెట్టుకుని ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరు తీసివేయడమేంటని ప్రశ్నించారు.బాపూజీ పేరు చెప్పుకొని ప్రపంచ దేశాలు శాంతి మంత్రం జపిస్తుంటే ఇక్కడ మన దేశం లో మాత్రం గాంధీ పేరు ఉనికి లో లేకుండా చేస్తున్నారని కేంద్ర ప్రభుత్వ తీరును దుయ్యబట్టారు.రెక్కాడితే కానీ డొక్కాడని పేదలకు ఉపాధి హామీ పథకాన్ని దూరం చేస్తున్నారని మంత్రి తీవ్రంగా ఆక్షేపించారు.ఆనాడు గాంధీజీ ఆలోచనలతో డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ చేసిన చట్టాలతోనే ప్రతీ పేదవాడు బ్రతకగలుగుతున్నాడని తెలిపారు.బారిష్టర్ లో చదివిన గాంధీ విలాసవంతమైన జీవితం గడిపే అవకాశం ఉన్నా కేవలం ఒక్క వస్త్రం తోనే స్వాతంత్ర్య సమరంలో అనేక పోరాటాలు చేసి బ్రిటిష్ పాలన నుండి భారతదేశాన్ని విముక్తి చేశాడన్నారు.ప్రతీ పేద వాడి గుండెల్లో బాపు పేరు చిరస్థాయిగా నిలిచి ఉంటుందని స్పష్టం చేశారు.బాపు ఇచ్చిన స్వరాజ్యం కోసం కాంగ్రెస్ శ్రేణులంతా పాటుపడతాయన్నారు. ఉపాధి హామీ పథకంలో పేరు మార్పుపై నిర్ణయాన్ని వెనక్కు తీసుకోకపోతే ఉపేక్షించేది లేదని తెగేసి చెప్పారు. మళ్ళీ బాపు పేరు పెట్టే దాకా పోరాటం కొనసాగిస్తామని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కల్లు గీత సొసైటీ అధ్యక్షులు నాగరాజు గౌడ్, అమరచింత మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అరుణ్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ఉపాధ్యక్షులు అయూబ్ ఖాన్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియాలో డబ్ల్యూ పీఎస్ జి ఏ వార్షికోత్సవం

**సింగరేణి జనవరి 21 ( స్కై న్యూస్):** కొత్తగూడెం ఏరియాలోని ఆర్?సి?ఓ?ఏ క్లబ్ నందు మంగళవారంన సాయంత్రం డబ్ల్యూ పీఎస్డ జి ఏ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ముఖ్య అతిధిగా విచ్చేసారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమమును నిర్వహించి, అనంతరం ఈ ఆర్థిక సంవత్సరం 2025-26 లో నిర్వహించిన వివిద ఆటల పోటీల కు సంబంధించిన ఆన్యువల్ రిపోర్ట్ (వార్షిక) ను హానరరీ సెక్రెటరీ తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా జి?ఎం మాట్లాడుతూ కార్మికులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని అన్నారు. కార్మికులలో టీమ్ స్పిరిట్ పెంపొందించడానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ టీమ్ స్పిరిట్ తో బొగ్గు ఉత్పత్తి రక్షణలో కూడా మెరుగుదల ఉందని అన్నారు. సింగరేణిలో అధిక సంఖ్యలో యువ రక్తం ఉందని, క్రీడలపై ఆసక్తి చూపించే విధంగా కార్మికులు క్రీడలు ఆడేలా వెటరన్ క్రీడాకారులు కో-ఆర్డినేటర్ లు ప్రోత్సహించాలని సూచించారు. క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తితో ఆటలు ఆడాలని, కొత్తగూడెం ఏరియాకి కంపెనీ లెవెల్ లో అధిక సంఖ్యలో బహుమతులు గెలచి, కోల్ ఇండియాలో కొత్తగూడెం ఏరియా ప్రతిభ కనబరిచినందుకు అభినందించారు. డిపార్ట్మెంటల్ క్రీడలు మరియు ఆటలు పరదర్శకంగా మరియు విజయవంతంగా నిర్వహించినందుకు సంబంధించిన అధికారులకు డబల్యూ?పి?ఎస్డజి?ఏ టీమ్ సభ్యులను అభినందించారు.అనంతరం కోల్ ఇండియా లో బాడీ బిల్డింగ్ విభాగంలో పాల్గొని గోల్డ్ మెడల్స్ సాధించిన ఎం. రామకృష్ణ, అసిస్టెంట్ చైర్మెన్, జేవిఆర్ ఓ?సి.×× ను శాలువాతో సత్కరించి చెక్కులను అంధించారు. అదేవిధంగా డిపార్ట్మెంటల్ క్రీడలలో పాల్గొన్ని గెలుపొందిన క్రీడాకారులకు బహుమతుల ప్రధాన కార్యక్రమం జరిగింది.అనంతరం సేవా సభ్యులకు అధికారులకు బహుమతులను బహుకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిఎం తో పాటు కొత్తగూడెం ఏరియా ఏ?ఐ?టి?యూ?సి యూనియన్ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ జక్కుల గట్టయ్య, ఐ?ఎన్?టి?యూ?సి యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఎం?డి. రజాక్, కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం ప్రెసిడెంట్ ఎం.వి నరసింహారావు, ఎస?టు జిఎం జి.వి కోటి రెడ్డి, ఏజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు,అధికారులు ఉపేంద్ర బాబు, అజ్మీరా శ్రీనివాస్, జి. హరీష్, ఎం. మురళీ, యూ.అభిలాష్, స్పోర్ట్స్ కొ ఆర్డినేటర్ భూక్యా భీముడు, జనరల్ కెప్టెన్ బి. వెంకటేశ్వర్లు, స్పోర్ట్స్ మెంబర్స్ సి?హెచ్. సాగర్, కె. శ్రీనివాస రెడ్డి, ఎన్.వెంకటేశ్వర్లు, ఏ. మహేశ్ ఇతర క్రీడాకారులు పాల్గొన్నారు.






# ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పాత్ర కీలకము...

**అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు**

**ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి**



**నాగర్ కర్నూల్ జనవరి 21 (స్కై న్యూస్)** ప్రభుత్వ కార్యాలయాలలో ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు మంగళవారం క్యాంపు కార్యాలయంలో తెలంగాణ స్టేట్ మెడికల్ అండ్ హెల్త్ కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆయన ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులంతా అంకితభావంతో పనిచేసినప్పుడే ప్రజలలో గుర్తింపు పొందుతారని అన్నారు. అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రతినెల వేతనాలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని వివరించారు ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు వంకేశ్వరం నిరంజన్ జిల్లా అధ్యక్షులు రామచందర్ కరామచంద్రయ్యక అధ్యక్షులు రామచంద్రయ్య ఉపాధ్యక్షులు నరేష్ కోశాధికారి సందీప్ తో పాటు రాజశేఖర్ ప్రధాన కార్యదర్శి శ్రీను నిరంజన్ కార్యనిర్వాహక కార్యదర్శి బంగారయ్య భూపతి కృష్ణ జయప్రకాష్ బాలస్వామి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు

## వార్త తరంగాలు 2026 క్యాలెండర్ ఆవిష్కరించిన అడిషనల్ కలెక్టర్




**కొత్తగూడెం జనవరి 21 (స్కై న్యూస్ ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం వార్త తరంగాలు జాతీయ దినపత్రిక స్టాప్ రిపోర్టర్ రత్నకుమార్ ఆధ్వర్యంలో 2026 సంవత్సర నూతన క్యాలెండర్?ను ఆవిష్కరించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడిషనల్ కలెక్టర్ వేణు గోపాల్ .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్త తరంగాలు పత్రిక ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ నిష్పక్షపాతమైన వార్తలను మంచి మంచి కథనాల రూపంలో అందిస్తూ మంచి గుర్తింపు పొందిందని నిజా నిజాలు తెలుసుకొని వార్తలను ప్రచురించాలని ఎస్పి అన్నారు. ఈ సందర్భంగా వార్త తరంగాలు స్టాప్ రిపోర్టర్ రత్నకుమార్ కి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ లో అడ్మిషన్లు ప్రారంభం

**జోగులాంబ గద్వాల, జనవరి 21(స్కై న్యూస్):** ఉండవెల్లి మండల కేంద్రంలోని ఉచిత విద్య - వసతి సౌకర్యం కల్పిస్తున్న తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూలు మరియు కళాశాలలో విద్యా సంవత్సరము 2026-27 ప్రవేశాలకై 5వ తరగతి మరియు ఇంటర్మీడియట్ చదువుటకై స్కూలు మరియు కళాశాల ప్రిన్సిపల్ సుహాసిని ఎలిజబెత్ ఆధ్వర్యంలో ఆవాజ్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతికుర్ రెహమాన్ విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో ప్రవేశానికి సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. మైనారిటీ విద్యార్థులకు అండ మైనారిటీ గురుకుల పాఠశాలలు ముస్లిం మైనారిటీ విద్యార్థులు విద్యలో ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి మైనారిటీ గురుకుల పాఠశాలలో ఎంతో తోడ్పాటును అందిస్తాయని ఆవాజ్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతికుర్ రెహమాన్ అన్నారు. బుధవారం ఉండవల్లిలో గల ముస్లిం మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్లో విద్యార్థుల తల్లిదండ్రుల తో సమావేశం నిర్వహించి మైనారిటీ విద్యార్థులు గురుకుల పాఠశాలలో చేర్పించే విధంగా ముందస్తు రిజిస్ట్రేషన్లు కార్యక్రమం గురించి వివరించారు. ఈ సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లాలో ముస్లిం మైనారిటీ విద్యార్థినులను అధిక సంఖ్యలో గురుకుల పాఠశాలలో చేర్పించాలని కోరారు. ప్రభుత్వ సహాయ సహకారాలతో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యను అందిస్తుందని తెలిపారు. మైనారిటీ గురుకుల పాఠశాలలో ప్రతి మైనారిటీ విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆవాజ్ కమిటీ మండల అధ్యక్షుడు మహబూబ్ అహ్మద్,రఫీ ముక్తార్ భాష, భాషమీయా ఎగ్బాల్ ఆమీన్ ఎండి రఫీక్ నిజాముద్దీన్ సయ్యద్ యూనిస్ జాన్ పాషా కళాశాల పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## షాద్‌నగర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చీరల పంపిణీ కార్యక్రమం



**రంగారెడ్డి జిల్లా స్కై న్యూ జనవరి 21:-** రంగారెడ్డి జిల్లా షాద్?నగర్ పట్టణంలోని 19, 20, 21 వార్డుల పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం షాద్?నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య ఆధ్వర్యంలో జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద మహిళలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రజాసేవే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని అన్నారు మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కాలనీ ఇంచార్జులు శర్ఫోద్దిన్, నీరటి వాసు పాల్గొనగా, పెద్ద సంఖ్యలో మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆమ్ ఆద్మీ పార్టీలో చేరిన బొట్ల సాయిలు

**ఆమ్ ఆద్మీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా బుట్ల సాయిలు**

**ఆమ్ ఆద్మీ పార్టీ సొంత గూటికి చేరిన బొట్ల సాయిలు**

**ఉన్నతమైన స్థానాలు కల్పిస్తే పార్టీ కోసం పని చేస్తాం**



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి జనవరి 21 (స్కై న్యూస్):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఉప్పల్ నియోజకవర్గ నివాసి అయిన బొట్ల సాయిలు సొంతగూటికి చేరడం జరిగిందని రాష్ట్ర ఆమ్ ఆద్మీ పార్టీ కో కన్వీనర్ స్థానం కల్పించారని బొట్ల సాయిలు ఆయన మీడియా ముఖంగా తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో ఆమ్ ఆద్మీ పార్టీలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశానని ఆ పార్టీ ప్రజల కోసం పనిచేసే పార్టీ అని బిజెపి ప్రభుత్వం ప్రతిపక్షాలను గొంతు నొక్కే విధంగా వ్యవహారం సాగిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఆమ్ ఆద్మీ పార్టీలో చురుకుగా పార్టీ కోసం పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశామని అందుకు అనుగుణంగానే మళ్లీ పార్టీలోకి ఆహ్వానించడం జరిగిందని ఆయన అన్నారు. పార్టీ మమ్ములను గుర్తించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రాబోయే రోజుల్లో పార్టీ అధికారంలోకి వస్తుందని బిజెపి పార్టీ చేస్తున్న కుట్రాలను తిప్పికొట్టే పార్టీ ఏదైనా ఉందంటే అది ఆమ్ ఆద్మీ పార్టీ అని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. పార్టీ పెద్దలు మమ్ములను ఆహ్వానించడమే కాకుండా మంచి పదవులు ఇచ్చినట్లయితే పార్టీ అధికారంలోకి రావడానికి మా వంతు సహాయ సహకారాలు చేసి అధికారంలోకి వచ్చే విధంగా మా కార్యక్రమాలు ఉంటాయని ఆయన తెలిపారు. పార్టీ కోసం పని చేస్తే పార్టీ ఆ అభ్యర్థిని గుర్తిస్తుందని అందులో భాగంగానే ఉన్నతమైన పదవులు ఇచ్చి వారికి మంచి స్థానాన్ని కల్పిస్తారని మేము ఆశిస్తున్నామని ఆయన అన్నారు.

వార్తాతరంగాలు
గురువారం 22 జనవరి 2026

# కొందుర్గులో మద్యం పై యుద్ధం





**బెల్టు షాపులను తరిమికొట్టి తీరుతాం**
**గ్రామ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలి**
**బెల్టు షాపుల రహిత గ్రామంగా తీర్మానించిన గ్రామస్తులు**

**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్ జనవరి 21:-** రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండల కేంద్రం లో కొందుర్గు గ్రామం చారిత్రాత్మక నిర్ణయానికి వేదికైంది గ్రామాన్ని బెల్టు షాపుల రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామ సర్పంచ్ చౌడపురం ప్రభాకర్ ఆధ్వర్యంలో గ్రామస్తులు నడుం బిగించారు మద్యపాన మహమ్మారి వల్ల సామాన్య కుటుంబాలు చితికిపోతున్నాయని యువత పెడదోవ పడుతోందని ఆందోళన వ్యక్తం చేస్తూ ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ క్షేమం కోసం నేను తీసుకున్న ఈ నిర్ణయంలో ఎటువంటి రాజీ లేదు ఎన్ని ఆటంకాలు ఎదురైనా ఎవరు ఒత్తిడి తెచ్చినా కొందుర్గులో బెల్టు షాపుల నిర్మూలన జరిగి తీరుతుంది అని గ్రామ సర్పంచ్ చౌడపురం ప్రభాకర్ గంభీరంగా ప్రకటించారు గ్రామంలో అధికారికంగా ఉన్న రెండు వైన్ షాపులకు అదనంగా 20కి పైగా బెల్టు షాపులు నడుస్తుండటంపై సర్పంచ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ అక్రమ వ్యాపారాల వల్ల సామాన్యుల బతుకులు ఆగం అవుతున్నాయని ఆవేదన చెందారు బెల్టు షాపులను తొలగించే క్రమంలో తనపై రాజకీయంగా లేదా ఇతర మార్గాల్లో ఒత్తిళ్లు వచ్చే అవకాశం ఉందని, అయితే వేటికీ భయపడకుండా ముందుకు సాగుతానని ఆయన స్పష్టం చేశారు వీధికో బెల్టు షాపు వెలవడంతో గ్రామంలో మద్యం ఏరులై పారుతోంది సుమారు 20కి పైగా బెల్టు షాపులు యథేచ్ఛగా కొనసాగుతూ సామాన్యుల జీవితాలతో చెలగాటమాడుతున్నాయి ఈ పరిస్థితిని అరికట్టాలని గ్రామ సభలో గ్రామస్తులు ఏకగ్రీవంగా తీర్మానించారు తీర్మానం చేసిన అనంతరం సర్పంచ్ ప్రభాకర్ పాలకవర్గ సభ్యులు గ్రామస్తులతో కలిసి నేరుగా వైన్ షాపుల వద్దకు వెళ్లి బెల్టు షాపులకు మద్యం సరఫరా చేయవద్దని యజమానులకు గట్టి హెచ్చరికలు జారీ చేశారు ఒకవేళ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామస్తులందరితో మద్యానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు గ్రామస్తుల నిర్ణయానికి ప్రభుత్వ మద్దతు కోరుతూ బెల్టు షాపులను శాశ్వతంగా మూసివేయించాలని కొందుర్గు తహశీల్దార్?కు వినతిపత్రం అందజేశారు గ్రామ ప్రయోజనాల కోసం సర్పంచ్ గ్రామస్తులు తీసుకున్న ఈ చొరవపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి ఇతర గ్రామాలకు కొందుర్గు ఒక ఆదర్శంగా నిలుస్తుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేఖ, ఉపసర్పంచ్ చంద్రశేఖర్, వార్డు సభ్యులు, వివిధ యువజన సంఘం సభ్యులు, గ్రామ యువకులు, పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## శ్రీ లక్ష్మీ మొబైల్ షాప్ ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే శ్రీ చౌలపల్లి ప్రతాప్ రెడ్డి




**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్ జనవరి 21** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపల్ పరిధి లోని చటాన్ పల్లి రాంనగర్ కాలనీ లో శశిధర్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మీ మొబైల్ షాప్ ను ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించిన షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే శ్రీ చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సి ప్రతాపరెడ్డిని శాలువతో ఘనంగా సన్మానించి, కృతజ్ఞతలు తెలిపిన షాప్ యాజమాన్యం ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ మాజీ జెడ్పిటిసి కొండ నాగేష్, కొత్తూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుదర్శన్ గౌడ్, షాద్ నగర్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ రాజేందర్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిపారసుతో మంజూరైన సీఎంఆరఫ్ చెక్కులు పంపిణి



**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్ జనవరి 21:-** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని ఫరుక్ నగర్ మండలం బూర్గుల గ్రామానికి చెందిన చాకలి జంగమ్మ, లింగరెడ్డిగూడెం నరసింహులు లకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిఫారసు మేరకు మంజూరైన సీఎంఆర?ఫ్ చెక్కులని నేరుగా లబ్ధిదారుని గ్రామంలోని వారి గృహానికి వెళ్లి అందజేశారు ఈ కార్యక్రమంలో ఫరక్ నగర్ మండల్ మాజీ వైస్ ఎంపీపీ మౌనిక హరికృష్ణ గౌడ్, బీఆర?స్ గ్రామ కమిటీ అధ్యక్షులు సంతోష్ కుమార్, వార్డు సభ్యులు పవన్ కుమార్ లింగరెడ్డిగూడెం శేఖర్ రమేష్ సీనియర్ నాయకులు గొంది సాయి రెడ్డి, సి ఎల్లయ్య చక్కటి ప్రభాకర్ సురేష్ పుల్లని రమేష్ ఎల్ నర్సింలు, కుమ్మరి యాదయ్య, యుగెంధర్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడపడుచుల గౌరవమే కాంగ్రెస్ సంకల్పం

**మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్**
**13, 14 వార్డుల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ**



**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్ జనవరి 21** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో 13, 14 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా షాద్నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీ ఖాన్ బాబర్ మాట్లాడుతూ ఆడపడుచుల ఆత్మగౌరవమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని నారీమణులను విజయ మార్గంలో నడిపించడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్షమని ఆయన అన్నారు పట్టణంలోని 13, 14 వార్డుల్లో ఆయన సోదరుడు, కాంగ్రెస్ నాయకుడు ముబారక్ అలీ ఖాన్ తో కలిసి మహిళలకు చీరలు పంపిణీ చేశారన్నారు మహిళలకు వడ్డీ లేని రుణాలను అందించడం ద్వారా వారిని ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు అదేవిధంగా మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక గా చీరల పంపిణీ చేపడుతున్నట్లు వెల్లడించారు మహిళలకు భవిష్యత్తులో మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు ఉచిత బస్సు ద్వారా ఎంతో మంది మహిళలకు మేలు జరుగుతుందని తెలిపారు మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ కట్టుబడి ఉంటుందని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు.

## షాద్ నగర్ పట్టణంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

**ఎమ్మెల్యే శంకర్ ధన్యవాదాలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత చెంది తిరుపతిరెడ్డి**



**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్ జనవరి 21:-** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో పెద్ద ఎత్తున మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్నందుకు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ఆయన పార్టీ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెల్లి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ మహిళలకు రేవంత్ సర్కార్ చీర సారెలతో సత్కరిస్తుందని మహిళల అభ్యున్నతి వారి గౌరవమే తమకు ప్రధానమని స్పష్టం చేశారు ఈ సందర్భంగా చెంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఇందిరా గాంధీ పేరిట పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందనీ తెలిపారు దివంగత ప్రధాని ఇందిరా గాంధీ పాలన బలహీన వర్గాలకు సువర్ణ అధ్యాయమని ఆమె పరిపాలన ఒక మోడల్ అని కొనియాడారు ఇందిరా గాంధీ స్ఫూర్తితో తెలంగాణలో ప్రజాపాలన అందిస్తున్నామని తెలిపారు తెలంగాణ ఆడబిడ్డలకు ప్రభుత్వం తరఫున సారె పెట్టి గౌరవించాలనే ఉద్దేశంతోనే కోటి మంది ఆడబిడ్డలకు కోటి చీరలు పంపిణీ చేయాలని నిర్ణయించారని వెల్లడించారు.


## చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో వివిధ ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య




**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్ జనవరి 21:-** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం పట్టణ కేంద్రంలోని వివిధ ప్రాంతాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య ఇందులో భాగంగా చేవెళ్ల పట్టణం మున్సిపాలిటీ ప్రాంతాలైన ఊరెళ్ల గ్రామంలో 35 లక్షల నిధులతో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు, మొండివాగు గ్రామంలో 33 లక్షల నిధులతో సీసీ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు, దేవుని ఎర్రవల్లి గ్రామంలో 50 లక్షల నిధులతో సీసీ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు, రామన్నగూడ గ్రామంలో 63 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు, దామరగిద్ద గ్రామంలో 48 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు,చేవెళ్ల జాజీగుట్ట వార్డులో 16 లక్షల నిధులతో సీసీ రోడ్డు ఇబ్రహీంపల్లి గేట్ నుండి 34 లక్షల 50 వేల నిధులతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు, ఇబ్రహీంపల్లి వార్డులో 33 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన, రంగారెడ్డి కాలనీ అరుణ గార్డెన్స్ వద్ద 50 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు హౌసింగ్ బోర్డు కాలనీలో 50 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు, రజకనగర్ కాలనీలో 25 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు, పాత హనుమాన్ ఆలయం వద్ద 25 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన, ఇంద్రారెడ్డి నగర్ సాయిబాబా ఆలయం వద్ద 60 లక్షల రూపాయల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు ఎర్రని కొట్టాల వార్డులో 78 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు, కందాడ గ్రామంలో 50 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులకు శంకుస్థాపన చేశారు నారాయణదాస్ గూడ గ్రామంలో 55 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు, పల్గుట్ట గ్రామంలో కోటి రూపాయల నిధులతో బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేశారు కేసారం గ్రామంలో 47 లక్షల రూపాయల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు, పరిధిలోని మల్కాపూర్ గ్రామంలో 8 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, పట్టణాలు, గ్రామాల సమగ్ర అభివృద్దే ప్రభుత్వ ధ్యేయమని చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య స్పష్టం చేశారు ఈ కార్యక్రమాలలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పట్టణవాసులు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యను పరిష్కరించాలి

**మున్సిపల్ కమిషనర్ బాలాజీకి నీటి సమస్యను పరిష్కరించాలని భరత్ నగర్ కాలనీవాసులు వినతి పత్రం అందజేత**
**10 శాతం ఓపెన్ ల్యాండ్ లో వాటర్ ట్యాంకును నిర్మించాలని కాలనీవాసుల డిమాండ్**


**రంగారెడ్డి జిల్లా స్కై న్యూ జనవరి 21:-** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డ్ భరత్ నగర్ కాలనీ ప్రజలు ఏడాదిపాటు నీళ్ల లేక తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు ఈ సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు ఇంటింటికి తిరిగి సంతకాలు సేకరించి మున్సిపల్ కమిషనర్ బాలాజీని కలిసి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ దాదాపు ఏడాది పాటు తాగు నీరు సరఫరా చేసే పైపులు రోడ్డు పనుల్లో ధ్వంసం అయ్యాయని వారు తెలిపారు రోడ్డు పూర్తయిన కూడా నీళ్ల లేక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు వెంటనే మున్సిపల్ కమిషనర్ గారు స్పందించి మా కాలనీకి 10 శాతం లో వాటర్ ట్యాంక్ నిర్మించాలని కాలనీవాసులు కోరారు ఈ కార్యక్రమంలో రూప్సింగ్, యాదగిరి, శ్రీను,లక్ష్మణ్, సురేష్, ప్రభు, రాజశేఖర్, శ్రీకృష్ణ, రాజేందర్ రెడ్డి, సుమన్,తేజ, తదితరులు పాల్గొన్నారు.

## పచ్చదనం-పరిశుభ్రత దిశగా పాఠశాలల అడుగులు వేయాలి

**కలెక్టర్ చేతుల మీదుగా స్వచ్ఛ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పురస్కారాలు అందజేత**




**కొత్తగూడెం జనవరి 21( స్కై న్యూస్):**జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆనందఖని నందు జరిగిన ప్రధానోపాధ్యాయుల సమావేశంలో జిల్లా స్థాయిలో ఎంపిక కాబడిన 8 పాఠశాలలకు స్వచ్ఛ పురస్కారాలను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఐఏఎస్ అందజేశారు. జిల్లాలోని మొత్తం 1673 పాఠశాలలు స్వచ్ఛత ఏవం హరిత విద్యాలయ రేటింగ్స్ నందు రిజిస్టర్ చేసుకొనగా, దాని నుండి 6 పాఠశాలలు రూరల్ ఏరియా నుండి, 2 పాఠశాలలు అర్బన్ ఏరియాలోను, మొత్తం 8 పాఠశాలలను జిల్లా స్థాయిలో ఎంపిక చేసి మెమొంటో, సర్టిఫికెట్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పాఠశాలలన్నీ ఇదేవిధంగా పాఠశాల ఆవరణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలోనూ, మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించడంలోనూ పోటీపడాలని, అన్ని పాఠశాలలు 5 స్టార్ రేటింగ్ ను పొందాలని సూచించారు. జిల్లా విద్యాధికారి శ్రీమతి బి. నాగలక్ష్మి మాట్లాడుతూ, జిల్లాస్థాయిలో ఎంపికైన ఈ పాఠశాలలు రాష్ట్ర స్థాయికి నామినేట్ చేయబడ్డాయని, రాష్ట్రస్థాయిలో కూడా అవార్డును సాధించినట్లయితే జాతీయస్థాయికి ఎంపికై లక్ష రూపాయల నగదు బహుమతి కూడా ఆ పాఠశాలకు అందజేస్తారని తెలియజేశారు. ఎస్ హెచ్ వి ఆర్ జిల్లా స్థాయి అవార్డు గ్రహీతలు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంజనాపురం బూర్గంపాడు మండలం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, సంజయ్ నగర్, ఇల్లందు మండలం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, బుడ్డగూడెం, బూర్గంపాడు మండలం భద్రాచలం పబ్లిక్ స్కూల్, బూర్గంపాడు మండలం ,సెంట్రల్ గవర్నమెంట్ ఆటమిక్ ఎనర్జీ స్కూల్, అశ్వాపురం మండల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మొరంపల్లి బూర్గంపాడు మండలశీ , కేజీబీవీ. పాల్వంచ, పాల్వంచ మండలం,మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, సత్యనారాయణ పురం ఇల్లందు మండలం. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ శంభు ప్రసాద్, కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి యస్. కె. సైదులు, అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ నాగరాజు శేఖర్, మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



# బ్లూటూత్ పెట్టుకోవడం వల్ల క్యాన్సర్ వస్తుందా?

అధునిక యుగంలో వైర్‌లెస్ ఇయర్‌ఫోన్‌లు దైనందిన జీవితంలో భాగమయ్యాయి. ఆఫీస్ కాల్స్ నుండి సంగీతం, సోషల్ మీడియా వరకు, ఈ పరికరాలు గంటల తరబడి చెవుల్లోనే ఉంటాయి. బ్లూటూత్ ఇయర్‌ఫోన్‌ల ద్వారా వెలువడే రేడియేషన్ ఆరోగ్యానికి హానికరమా? క్యాన్సర్‌కు కారణమవుతుందా అనే ప్రశ్నలు తలెత్తున్నాయి. అధునిక యుగంలో వైర్‌లెస్ ఇయర్‌ఫోన్‌లు దైనందిన జీవితంలో భాగమయ్యాయి. ఆఫీస్ కాల్స్ నుండి సంగీతం, సోషల్ మీడియా వరకు, ఈ పరికరాలు గంటల తరబడి చెవుల్లోనే ఉంటాయి. బ్లూటూత్ ఇయర్‌ఫోన్‌ల ద్వారా వెలువడే రేడియేషన్ ఆరోగ్యానికి హానికరమా? క్యాన్సర్‌కు కారణమవుతుందా అనే ప్రశ్నలు తలెత్తున్నాయి. ఇంటర్నెట్‌లో వైరల్ వాదనలు కూడా వాటిని ధరించడం వల్ల తల దగ్గర మైక్రోవేవ్ పట్టుకోవడం లాంటిదని చెబుతున్నాయి. ఈ గందరగోళాన్ని తొలగించడానికి, అమెరికాలోని మిచిగాన్ న్యూరోసర్జరీ ఇన్‌స్టిట్యూట్ న్యూరోసర్జన్ డాక్టర్ జే జగన్నాథన్ ఇటీవల ఒక వీడియో విడుదల చేశారు. ఇందులో శాస్త్రీయ వాస్తవాల ఆధారంగా పరిస్థితిని స్పష్టం చేశారు. అక్టోబర్ 13, 2025న ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఈ వీడియోలో, ఎయిర్‌పాడ్‌లు ధరించడాన్ని మైక్రోవేవ్‌లకు గురికావడాన్ని పోల్చిన వైరల్ క్లిప్‌కు ఆయన స్పందించారు. డాక్టర్ జగన్నాథన్ తెలిపిన వివరాల ప్రకారం, ఈ పోలిక పూర్తిగా తప్పుదారి పట్టించేది. వైర్‌లెస్ ఇయర్‌ఫోన్‌ల ద్వారా వెలువడే రేడియేషన్ "నాన్-అయనీకరణం" అని, ఆఔంని దెబ్బతీసే సామర్థ్యాన్ని కలిగి ఉండదని ఆయన వివరించారు. అందుకే దీనిని క్యాన్సర్‌తో నేరుగా అనుసంధానించే ఖచ్చితమైన ఆధారాలు లేవని కొట్టిపారేశారు. బ్లూటూత్ ఇయర్‌ఫోన్‌ల ద్వారా విడుదలయ్యే రేడియేషన్ మొబైల్ ఫోన్‌ల కంటే చాలా తక్కువగా ఉంటుందని వారు అంటున్నారు. డేటా ప్రకారం, ఎయిర్‌పాడ్‌ల వంటి పరికరాల ద్వారా విడుదలయ్యే రేడియేషన్ మొబైల్ ఫోన్‌ల కంటే 10 నుండి 400 రెట్లు తక్కువగా ఉంటుంది. కాబట్టి, మొబైల్ ఫోన్ వాడకం నుండి క్యాన్సర్‌కు ఎటువంటి నిశ్చయాత్మక ఆధారాలు లేనప్పటికీ, ఇయర్‌ఫోన్‌ల ప్రమాదం ఇంకా తక్కువగా ఉంటుందని అంటున్నారు.క్యాన్సర్ వాదనలకు సంబంధించి ఎక్కువగా ఉదహరించిన పరిశోధన నేషనల్ టాక్సికాలజీ ప్రోగ్రామ్ (ఔఖ) చేసిన అధ్యయనం. ఈ అధ్యయనం ఎలుకలను దీర్ఘకాలిక రేడియోఫ్రీక్వెన్సీ రేడియేషన్‌కు గురిచేసింది. మగ ఎలుకలలో కొన్ని రకాల గుండె క్యాన్సర్ సంభవంలో స్వల్ప పెరుగుదలను ఇది గుర్తించింది. అయితే ఆడ ఎలుకలలో ఎటువంటి స్పష్టమైన ప్రభావం కనిపించలేదు. ఈ అధ్యయనాన్ని తరువాత జూ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ సమీక్షించిందని డాక్టర్ జగన్నాథన్ వివరించారు. ఈ పరిశోధన మానవులలో క్యాన్సర్, రేడియేషన్ మధ్య ప్రత్యక్ష సంబంధాన్ని నిరూపించలేదని ఈఆం స్పష్టంగా పేర్కొంది. ఈ అధ్యయనంలో ఎలుకలకు రేడియేషన్ బహిర్గతం మొబైల్ ఫోన్లు లేదా ఇయర్‌ఫోన్‌ల నుండి నిజ జీవితంలో సాధారణంగా ఎదుర్కొనే పరిస్థితులకు భిన్నంగా ఉందని గమనించడం ముఖ్యం. ప్రస్తుత శాస్త్రీయ ఆధారాల ఆధారంగా, వైర్‌లెస్ ఇయర్‌ఫోన్‌లు క్యాన్సర్‌కు కారణమవుతాయని నిర్ధారించడం తప్పు అని నిపుణులు అంటున్నారు.

# పర్యావరణ విద్యలో.. ప్రపంచవ్యాప్త ఖ్యాతి!



మనం ముందు కాపాడుకోవాల్సింది పర్యావరణాన్ని. అది బాగుంటేనే కదా మిగతావి. కానీ.. జనాల బుర్ర ఇప్పుడు పర్యావరణం గురించి ఆలోచించే స్థితిలో లేదు. ఆలోచింపజేసేలా.. ఆకర్షణీయంగా.. వినూత్నంగా చెప్తేనే జనాల మెదళ్లకు ఎక్కుతుంది. దీనిని గుర్తించిన 17 ఏళ్ల యువతి సిరి వడ్లమూడి పర్యావరణం గురించి ప్రపంచాన్ని ఆలోచింపజేస్తోంది. ఆటలతో ఆకర్షణీయంగా.. సూర్యాపేట.. హైదరాబాద్‌లోని 25 పాఠశాలల్లో పర్యావరణ కాలుష్య పాఠాలు బ్లాక్‌బోర్డు లెక్చర్లతో నడవవు. దానికి బదులుగా ఆ పాఠశాలల్లోని విద్యార్థులు వార్తాపత్రికలతో ఎకో-ఫ్రెండ్లీ బ్యాగ్‌లు మడతపెడుతూ.. మట్టి ఇంకా ఆకులతో వినాయక విగ్రహాలు తయారు చేస్తూ.. బాటిల్ క్యాప్‌ను తడి లేదా డ్రై వేస్ట్‌లో వేస్తూ చర్చిస్తారు. అంటే చెప్పడం ఉండదు. ప్రాక్టికల్‌గా చేసి చూపించడమే అన్నమాట. ఈ మార్పుకు మార్గదర్శకురాలు 17 ఏళ్ల సిరి వడ్లమూడి. హైదరాబాద్‌లోని ఆర్కా గ్లోబల్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఇంటర్మీడియట్ సెకండియర్ చదువుతున్న సిరి పర్యావరణ పాఠాలను ఆటలతో ఆకర్షణీయంగా మార్చింది. ఉత్తమ డిబేటర్.. సిరి సూర్యాపేటలో పుట్టింది. ట్రినిడాడ్‌లో పెరిగింది. పదో తరగతి పూర్తయిన తర్వాత ఇండియాకు తిరిగొచ్చి హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. ట్రినిడాడ్‌లోనే సిరికి పర్యావరణం పట్ల అవగాహన ఏర్పడింది. ఇంటి సమీపంలోని మ్యాంగ్రోవ్ అడవుల నిర్మూలనపై మొదట్లో తనొక వీడియో తయారు చేసింది. మ్యాంగ్రోవ్‌ల నష్టం వల్ల వచ్చే పర్యావరణ హానిని నేరుగా చూసిందామె. ఆ అనుభవమే తనను పర్యావరణం పట్ల మరింత బాధ్యత పెంచింది. 2022లో ట్రస్ట్ ఫర్ సస్టెయినబుల్ లివింగ్ డిబేట్లలో పాల్గొని ఉత్తమ డిబేటర్‌గా ఎంపికైంది. గుర్తింపు సంతోషమిచ్చినా యువత పర్యావరణ గురించి ఎందుకు ఆలోచించట్లేదనే ప్రశ్న మొదలైంది.

యూత్ గేమిఫికేషన్ క్లబ్.. హైదరాబాద్‌కు వచ్చినంక.. బయోడిగ్రేడబుల్.. మైక్రోప్లాస్టిక్స్.. సెగ్రిగేషన్ వంటి పదాలను తెలుగులో వివరించడం కష్టంగా అనిపించింది. ఆటలతో అవగాహన కల్పిస్తే ఎలా ఉంటుంది? అని ఆలోచించింది సిరి. ఆ ఆలోచనే యూత్ గేమిఫికేషన్ క్లబ్ స్థాపించేలా చేసింది. తన తమ్ముడు సార్థక్‌తో కలిసి స్థాపించిన ఈ క్లబ్‌లో కాన్సెప్ట్‌లను సరళంగా.. దృశ్యాత్మకంగా వివరించడం మొదలుపెట్టింది. అలా ఎకోసిస్టమ్.. వరదలు.. కరువులు వంటివి తెలియజేస్తోంది. ప్లాస్టిక్ వ్యర్థాలు పర్యావరణాన్ని ఎలా ప్రభావితం చేస్తాయో చూపిస్తోంది. మాటలతో కాకుండా స్వయంగా అనుభవించేలా కార్యక్రమాలు డిజైన్ చేస్తోంది. సిరి వర్క్‌షాప్‌లు శాశ్వత ప్రభావం చూపిస్తున్నాయి. ప్రతి పాఠశాలలో ఎకో-అంబాసిడర్లను శిక్షణ ఇచ్చి.. సెషన్లు ముగిసిన తర్వాత క్యాంపెయిన్ కొనసాగిస్తుంటారు. వీళ్లు వాళ్ల పరిసరాల్లో క్లీనప్ డ్రైవ్‌లు నిర్వహిస్తారు. కుటుంబాలను సింగిల్-యూజ్ ప్లాస్టిక్స్ తగ్గించమని ఒప్పిస్తారు. అలా 25 పాఠశాలల్లో మార్పు తీసుకొచ్చారు. ఒకప్పుడు పర్యావరణ శాస్త్రం బోరింగ్‌గా అనిపించిన విద్యార్థులు ఇప్పుడు ఆసక్తి.. ఉత్సాహంతో కనిపిస్తున్నారు. ఈ-వేస్ట్‌ను మాక్రోఎకనామిక్ ఫ్యాక్టర్లతో లింక్ చేసే రీసెర్చ్ పేపర్.. ఏఐ అండ్ ఎకనామిక్స్‌పై డిబేట్లో అంతర్జాతీయ స్థాయిలో మొదటి స్థానం సాధించింది.

# మే నెలలో పుట్టిన అమ్మాయిలు చాలా అట్రాక్టివ్ ఉంటారు..!



ఫలానా అమ్మాయి ఎందుకో చాలా అట్రాక్ట్‌గా ఉందని మీరెప్పుడైనా భావించారా? మిగతా వారికంటే ఫలానా మహిళలో ఏదో ఆకర్షణ ఉందబ్బా అని ఎవరైనా పొగడటం విన్నారా? అయితే వారు దాదాపు మే నెలలో జన్మించిన వారై ఉంటారు! ఎందుకంటే ఈ నెలలో జన్మించిన మహిళలు వారి కలర్ నలుపైనా, తెలుపైనా హైట్ అండ్ వెయిట్ ఎలా ఉన్నా చూడ్డానికి మాత్రం.. మిగతా మహిళలతో పోల్చినప్పుడు ఆకర్షణీయంగా అనిపిస్తారని పోలండ్‌లోని యూనివర్సిటీ ఆఫ్ వ్రోక్లా నిర్వహించిన ఒక అధ్యయనం వెల్లడించింది. బోర్న్ టు బీ బ్యూటిఫుల్' అనే స్టడీలో భాగంగా రీసెర్చర్స్ అత్యధికమంది ప్రజలు ఏ విధమైన మహిళల్ని అట్రాక్టివ్ గలవారిగా భావిస్తారో తెలుసుకునేందుకు ప్రయత్నించారు. ఇందులో భాగంగా 21 నుంచి 23 సంవత్సరాలలోపు వయసుగల 5, 294 మహిళల సోషల్ మీడియా ఫొటోలను సైతం అంచనా వేశారు. ప్రత్యక్షంగా, ఆన్‌లైన్ వేదికగా పరిశీలనలు జరిపారు. ఈ సందర్భంగా తేలిందేమిటంటే.. మిగతా వారితో పోలిస్తే.. వసంతకాలం(మే నెల)లో పుట్టిన మహిళలు, శరదృతువులో (సెప్టెంబర్, నవంబర్) పుట్టినవారికంటే చాలా ఆకర్షణీయంగా ఉన్నట్లు రేటింగ్ పొందారు. ఇది ఆకర్షణను కొలిచే స్కేల్‌లో స్పష్టంగా కనిపించింది. మేలో పుట్టినవారి స్కోర్ 10.22గా ఉండగా, సెప్టెంబర్, అలాగే నవంబర్‌లో పుట్టినవారి అట్రాక్టివ్ రేటింగ్ 10.15 అండ్ 10.14గా ఉంది. అంటే మే నెలలో పుట్టినవారు అత్యంతక ఆకర్షణీయంగా ఉంటున్నారు. మే నెలలో పుట్టిన మహిళలు/అమ్మాయిలు సెప్టెంబర్, నవంబర్ నెలల్లో పుట్టినవారికంటే ఎక్కుక ఆకర్షణీయంగా అనిపించడానికి ముఖ్య కారణం.. వారి పుట్టిన సీజన్‌తో ముడిపడిన ఆరోగ్య ప్రయోజనాలేనని అధ్యయనం పేర్కొన్నది. రీసెర్చర్స్ చెప్పినట్లుగా.. వసంతకాలం(మే)లో పుట్టినవారు సహజంగానే పోషకాహారం, చలి, వేడి, డీహైడ్రేషన్ వంటివి సీజనల్ కారకాల వల్ల మెరుగైన ఆరోగ్యాన్ని కలిగి ఉంటారు. ముఖ్యంగా ఫిబ్రవరి నుంచి మే మధ్య పుట్టిన శిశువులు జన్మించిన తర్వాత రెండు నెలల వరకు బాలింతల్లో ఇమ్యూనోగ్లోబులిన్స్ (ఇమ్యూనిటీ ప్రోటీన్లు) వల్ల రోగనిరోధకత బలంగా ఉంటుంది. ఇది శిశువుల్లో డిసీజ్ రిస్క్‌ను తగ్గిస్తుంది. దీని వల్ల వారు పెరిగే కొద్దీ కూడా దీర్ఘకాలంలో శారీరక ఆకర్షణ పెరుగుతుంది. సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ వంటి నెలల్లో పుట్టినవారి కంటే కూడా మే నెలలో పుట్టిన వీరు చాలా తక్కువ హెల్త్ ప్రాబ్లమ్స్‌ను ఎదుర్కొంటారు. అమెరికన్ మెడికల్ ఇన్ఫర్మాటిక్స్ అసోసియేషన్ 2015 స్టడీ కూడా మే నెల పుట్టినవారిలో 55 రకాల డిసీజ్‌ల రిస్క్ తక్కువగా ఉంటుందని నిర్ధారించింది. మొత్తానికి ఈ థియరీల వెనుక శాస్త్రీయ కారణాలు ఉన్నట్లు అనిపించినప్పటికీ పూర్తిగా యూనివర్సల్ మాత్రం కాదు. ఎందుకంటే ఆకర్షణ జన్యువులు, లైఫ్‌స్టైల్ వంటి ఇతర కారకాలపై కూడా ఆధారపడి ఉంటుంది. పైగా సదరు అధ్యయనాలు ముఖ్యంగా పోలిష్ మహిళలపై ఆధారపడినవి. ఇటీవల తరచుగా వైరల్

# ఓవర్ థింకింగ్‌తో నిద్రను కోల్పోతున్న మహిళలు..!



స్త్రీలు యావరేజ్‌గా రాత్రిపూట 2 నుంచి 4 గంటల నిద్రను ఓవర్ థింకింగ్ వల్ల కోల్పోతున్నారని, ఇది వారి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుందనే వాదన ఈ మధ్య సోషల్ మీడియాలో తరచుగా వైరల్ అవుతోంది. కాగా ఓవర్ థింకింగ్ ప్రమాదకరమే కానీ.. ఇది కేవలం మహిళలకు మాత్రమే కాదు, పురుషులకు కూడా వర్తిస్తుందని నిపుణులు చెబుతున్నారు. అయితే చాలా వరకు పురుషులకంటే మహిళలు ఒత్తిడి, ఆందోళనలు ఎక్కువగా ఎదుర్కొంటున్నారని, దీనివల్ల నిద్రలేమి లేదా నిద్రా భంగం వంటి సమస్యలు సైతం అనుభవిస్తున్నారని పరిశోధనలు చూపిస్తున్నాయి. అమెరికన్ అకాడమీ ఆఫ్ స్లీప్ మెడిసిన్ సర్వే ప్రకారం.. పురుషులతో పోలిస్తే 74% మంది మహిళలు ఒత్తిడి వల్ల, 68% మంది ఆందోళన వల్ల ఓవర్ థింకింగ్ బారిన పడుతున్నారు. దీనివల్ల నాణ్యమైన నిద్రను కోల్పోతున్నారు. అయితే పర్యవసనాల విషయానికి వస్తే స్త్రీలు పురుషుల కంటే రెండింతలు ఎక్కువగా డిప్రెషన్, ఆందోళనలతో బాధపడుతున్నారు. ఇది వారిలో ఇన్‌సామ్నియాకు దారితీస్తున్నది. ఇక గాలప్ పోల్ ప్రకారం కూడా 18-49 సంవత్సరాల మహిళలు పురుషుల కంటే 53% ఎక్కువ ఒత్తిడిని అనుభవిస్తూ తక్కువ నిద్రను పొందుతున్నారు. ఇక ఓవర్‌థింకింగ్ లేదా పదే పదే వేధించే ఆలోచనలు స్త్రీలలో ఎక్కువగా వస్తూ నిద్రను అడ్డుకుంటున్నాయి. దీనికి ప్రధాన కారకాలు ఒత్తిడి, ఆందోళన, పనుల్లో మల్టీటాస్కింగ్ అంటున్నారు నిపుణులు. చాలామంది స్త్రీలు కుటుంబ బాధ్యతలతో పాటు ఉద్యోగ బాధ్యతలు కూడా నిర్వహించడం. అదనంగా ఇంటి పనులు చేసుకోవడం, పిల్లల్ని చూసుకోవడం వంటి అదనపు బాధ్యతలు మోస్తున్నారు. ఇవి మెదడును నిరంతరం యాక్టివ్‌గా ఉంచుతూ, విశ్రాంతి తీసుకోవడాన్ని కష్టతరం చేస్తున్నాయి. క్రమంగా ఓవర్ థింకింగ్‌కు, హార్మోనల్ మార్పులకు, నిద్రలేమికి కారణం అవుతున్నాయి. తక్కువ నిద్ర వల్ల ఒత్తిడి, కోపం, మానసిక అలసట పెరుగుతాయి. ఇవి డిప్రెషన్, యాంగ్జైటీలకు దారితీస్తాయి. ప్రస్తుతం చాలామంది మహిళలు ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు. దీర్ఘకాలిక నిద్రలేమి మొత్తం ఆరోగ్యం, మానసిక శ్రేయస్సుపై ప్రభావం చూపుతుంది. నిద్ర లోపం వల్ల కాగ్నిటివ్ ఫంక్షన్ దెబ్బతింటుంది, రోగనిరోధక శక్తి తగ్గుతుంది. హార్ట్ ప్రాబ్లమ్స్, ఒబేసిటీ, డయాబెటిస్ వంటి హెల్త్ రిస్క్ పెరుగుతాయి. ఈ సమస్య నుంచి బయటపడాలంటే ఓవర్ థింకింగ్‌ను వదిలేయాలని, కనీసం 6 గంటలకు మించిన క్వాలిటీ స్లీప్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

# బిజినెస్

## హైదరాబాద్‌లో విమానాల పండుగ

### ఈ నెల 28 నుంచి 31 వరకు




**హైదరాబాద్ :** మళ్లీ హైదరాబాద్‌లో విమానాల పండుగ రాబోతున్నది. ఈ నెల 28 నుంచి నాలుగు రోజుల పాటు 31 వరకు 'వింగ్స్ ఇండియా 2026' పేరుతో బేగంపేట్ ఎయిర్‌పోర్ట్‌లో నిర్వహించనున్నారు. 'దేశీయ విమానయానం: భవిష్యత్తుకు బాటలు వేయడం..రూపకల్పన నుంచి అమలు వరకు, తయారీ నుంచి నిర్వహణ వరకు, సమ్మిళితత్వం నుంచి ఆవిష్కరణ వరకు, భద్రత నుంచి సుస్థిరత వరకు' అనే నినాదంతో జరిగే ఈ ఏవియేషన్ షోను పౌర విమానయాన మంత్రిత్వశాఖ, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సంయుక్తాధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. నాలుగు రోజులపాటే జరిగే ఈ సదస్సును కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కే రామ్మోహన్ నాయుడు ప్రారంభించనున్నారు. ఈ సదస్సుకు విమానయాన రంగానికి చెందిన దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడిదారులు, విమాన తయారీ సంస్థలు హాజరుకానున్నాయి. దేశీయ విమానయాన రంగం రాకెట్ వేగంతో దూసుకుపోతున్నదని, భవిష్యత్తులో విమానాల తయారీ హబ్‌గా భారత్ మారుతున్నదని, అలాగే తయారీ, సేవలు, ఆవిష్కరణలు, సుస్థిర విమానయాన పరిష్కారాల కోసం కీలక కేంద్రంగా ఎదగడమే లక్ష్యంగా ఈసారి ఏవియేషన్ షో జరుగుతున్నదని నిర్వాహకులు వెల్లడించారు. ఈ ఎగ్జిబిషన్‌లో పలు విమానయాన సంస్థలు తమ విమానాలను డిస్‌ప్లే చేయడంతోపాటు ఫ్లైయింగ్, ఏరోబెటిక్ షోస్ కూడా జరగనున్నది. అలాగే అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌లు, సీఈవోల రౌండ్‌టేబుల్ సమావేశాలు, బీ2బీ, బీ2జీ మీటింగ్‌లు, ఏవియేషన్ జాబ్ ఫెయిర్, అవార్డు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించబోతున్నారు. 20 దేశాలకు చెందిన డెలిగేట్స్, ప్రభుత్వ ఉన్నతాధికారులు కూడా పాల్గొంటున్నారు.

**వింగ్స్ ఇండియాకు రూ.85 లక్షలు**

వింగ్స్ ఇండియా-2026 కార్యక్రమ ఏర్పాట్లకు తెలంగాణ ప్రభుత్వం రూ. 85 లక్షల నిధులను విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విమానయాన రంగాన్ని ప్రోత్సహించేందుకు ఉద్దేశించి ఆసియాలోనే అతిపెద్దదిగా చెప్పబడే ఈ కార్యక్రమంలో ప్రపంచ ప్రఖ్యాత ఏవియేషన్ సంస్థలు పాల్గొనే అవకాశముంది. ఈ సందర్భంగా వ్యూహాత్మక భాగస్వామ్యాలు, పెట్టుబడుల ఆకర్షణతోపాటు ప్రపంచవ్యాప్తంగా అమలవుతున్న మెరుగైన విధానాలను తెలుసుకునే వీలు కలుగుతుంది.

# ఊహించనంతగా పెరుగుతున్న బంగారం




బంగారం ధరలు రోజు రోజుకి అమాంతం పెరిగిపోతూ ఉన్నాయి. ధరల పెరుగుదల చాలామంది పసిడి ప్రియులలో నిరాశను కలిగిస్తున్నాయి. ఇంతకీ గోల్డ్ రేటును ఎవరు నిర్ణయిస్తారనేది చాలామంది తెలుసుకోవాలనుకునే విషయం. ఈ కథనంలో పసిడి ధరలను నిర్ణయించడంలో అంతర్జాతీయ మార్కెట్ల ప్రభావం ఎంత వరకు ఉంటుంది?, మన దేశంలో గోల్డ్ రేటును ఏఏ అంశాలు ప్రభావితం చేస్తాయనే విషయాలను తెలుసుకుందాం.

బంగారం ధరలను ప్రభావితం చేసే అంతర్జాతీయ అంశాలు

ఎల్‌బీఎంఏ ఫిక్సింగ్: ఎలక్ట్రానిక్ వేలం ప్రక్రియ ద్వారా ఎల్‌బీఎంఏ (లండన్ బులియన్ మార్కెట్ అసోసియేషన్) రోజుకు రెండుసార్లు బెంచ్‌మార్క్ బంగారం ధరలను నిర్ణయిస్తుంది. ఈ ధరలు ప్రపంచ వాణిజ్యం, పెట్టుబడులకు రిఫరెన్స్ పాయింట్‌గా పనిచేస్తాయి. గోల్డ్ ఫ్యూచర్స్ & ట్రేడింగ్ మార్కెట్లు: కమోడిటీ ఎక్స్ఛేంజీ-కామెక్స్ (న్యూయార్క్), షాంఘై గోల్డ్ ఎక్స్ఛేంజ్ (ఎస్‌జీఈ), మల్టీ కామోడిటీ ఎక్స్ఛేంజీ-ఎంసీఎక్స్ (ఇండియా) వంటి ప్రధాన ఫైనాన్షియల్ ఎక్స్ఛేంజీలు బంగారం ధరలను నిర్ణయించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ట్రేడింగ్ యాక్టివిటీ, ఇన్వెస్టర్ల సెంటిమెంట్, స్పెక్యులేషన్ ఆధారంగా నేరుగా ధరల కదలికలను ప్రభావితం చేస్తాయి. సెంట్రల్ బ్యాంక్ రిజర్వ్ & మానిటరీ పాలసీ: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ), యూఎస్ ఫెడరల్ రిజర్వ్ (ఫెడ్), యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ (ఈసీబీ)తో సహా కేంద్ర బ్యాంకులు గణనీయమైన బంగారు నిల్వలను కలిగి ఉన్నాయి. వారి క్రయవిక్రయాలు ప్రపంచవ్యాప్తంగా బంగారం ధరలను ప్రభావితం చేస్తాయి. ద్రవ్యోల్బణం & ఆర్థిక అనిశ్చితి: బంగారం తరచుగా ద్రవ్యోల్బణం, ఆర్థిక తిరోగమనానికి వ్యతిరేకంగా రక్షణ కవచంగా ఉపయోగించబడుతుంది. ప్రపంచ మార్కెట్లు మాంద్యం, వాణిజ్య వివాదాలు లేదా భౌగోళిక రాజకీయ సంఘర్షణలు వంటి అనిశ్చితిని ఎదుర్కొన్నప్పుడు బంగారం ధరలు పెరుగుతాయి.

**మన దేశంలో బంగారం ధరలను ప్రభావితం అంశాలు**

దిగుమతి సుంకాలు, ప్రభుత్వ నిబంధనలు: భారతదేశంలో బంగారం దిగుమతులపై ఆధారపడుతుంది. ప్రభుత్వం కస్టమ్ సుంకాలు పసిడి ధరను నిర్ణయిస్తాయి. ఇది స్థానిక ధరలను నేరుగా ప్రభావితం చేస్తుంది. పన్ను విధానాల్లో మార్పులు బంగారాన్ని మరింత ఖరీదైనవి లేదా సరసమైనవిగా మారుస్తాయి. కరెన్సీ మారకం రేట్లు: బంగారం అమెరికా డాలర్లలో ట్రేడ్ అవుతుంది కాబట్టి, భారత రూపాయి మారకం రేటులో హెచ్చుతగ్గులు దేశీయ పసిడి ధరలను ప్రభావితం చేస్తాయి. రూపాయి బలహీనపడితే భారతీయ కొనుగోలుదారులకు బంగారం ఖరీదుగా మారుతుంది.

పండుగలు, వివాహాలు: దేశంలో బంగారం పట్ల బలమైన సాంస్కృతిక అనుబంధం ఉంది. ముఖ్యంగా దీపావళి, అక్షయ తృతీయ వంటి పండుగలు, వివాహ సీజన్లలో దీన్ని అధికంగా కొనుగోలు చేస్తారు. ఈ సమయంలో డిమాండ్ పెరగడం వల్ల ధరలు పెరుగుతాయి. దేశీయ సరఫరా, మార్కెట్ ధోరణి: బంగారం స్థానిక లభ్యత, ఆభరణాల రూపకల్పనలో వినియోగదారుల ప్రాధాన్యతలు, బంగారు పెట్టుబడి ఉత్పత్తులలో ఆవిష్కరణలు (ఈటీఎఫ్‌లు, డిజిటల్ బంగారం మొదలైనవి) వివిధ ప్రాంతాల్లో ధరల వ్యత్యాసాలను ప్రభావితం చేస్తాయి.

ఐబీజేఏ: ఐబీజేఏ (ఇండియన్ బులియన్ జ్యువెల్లర్స్ అసోసియేషన్) గ్లోబల్ బెంచ్‌మార్క్‌లు, దేశీయ మార్కెట్ పరిస్థితుల ఆధారంగా రోజువారీ ధరల మార్గదర్శకత్వాన్ని అందిస్తుంది. రిటైల్ బంగారం ధరలో స్థిరత్వాన్ని నిర్ధారిస్తుంది. గోల్డ్ రేటును ఒక వ్యక్తి లేదా ఒక సంస్థ మాత్రమే నిర్ణయించదు. ఇది అంతర్జాతీయ మరియు దేశీయ కారకాల కలయికతో నిర్ణయించబడుతుంది. కాబట్టి బంగారం ధరలు ఎప్పుడూ స్థిరంగా ఉండవు. అవి ఆర్థిక విధానాలు, ప్రపంచ ఆర్థిక ధోరణులు, వినియోగదారుల ప్రవర్తనల కారణంగా మారుతాయి. అంతర్జాతీయ, దేశీయ కారకాలను అర్థం చేసుకోవడం ద్వారా పెట్టుబడిదారులు, కొనుగోలుదారులు బంగారాన్ని ఎప్పుడు కొనాలి.. ఎప్పుడు అమ్మాలి లేదా పెట్టుబడి పెట్టాలి అనే దానిపై నిపుణులు సలహాతో నిర్ణయాలు తీసుకోవచ్చు.

## డేటా పంచుకోలేం.. కోర్టును ఆశ్రయించిన గూగుల్!

సెర్చ్ ఇంజిన్ దిగ్గజం గూగుల్‌కు, అమెరికా న్యాయస్థానాలకు మధ్య జరుగుతున్న 'గుత్తాధిపత్య' పోరు కొత్త మలుపు తిరిగింది. తమ సెర్చ్ డేటాను చాట్‌జీపీటీ సృష్టికర్త ఓపెన్‌ఏఐ వంటి ప్రత్యర్థి సంస్థలతో పంచుకోవాలన్న కోర్టు ఆదేశాలను సవాలు చేస్తూ గూగుల్ ఫెడరల్ అప్పీల్స్ కోర్టును ఆశ్రయించింది. అప్పీలుపై తుది నిర్ణయం వచ్చే వరకు ఈ డేటా బదిలీని వాయిదా వేయాలని కంపెనీ కోరింది.

**తీర్పు నేపథ్యం ఏమిటి?**

ఆన్‌లైన్ సెర్చ్ మార్కెట్‌లో గూగుల్ చట్టవిరుద్ధమైన గుత్తాధిపత్యాన్ని ప్రదర్శిస్తోందని 2024లో వాషింగ్టన్ డిస్ట్రిక్ట్ న్యాయమూర్తి అమిత్ మెహతా చారిత్రాత్మక తీర్పునిచ్చారు. యాపిల్, శామ్‌సంగ్ వంటి కంపెనీలకు ఏటా 20 బిలియన్ డాలర్లకు పైగా చెల్లించి, గూగుల్‌ను 'డిఫాల్ట్' సెర్చ్ ఇంజిన్‌గా ఉంచడం ద్వారా పోటీని అణచివేసిందని కోర్టు నిర్ధారించింది. ఈ ఆధిపత్యాన్ని తగ్గించే క్రమంలో గూగుల్ తన సెర్చ్ డేటాను ప్రత్యర్థులకు అందుబాటులో ఉంచాలని న్యాయమూర్తి ఆదేశించారు.

**గూగుల్ వాదన ఏంటి?**

అప్పీలు పెండింగ్‌లో ఉండగానే డేటాను పంచుకుంటే కంపెనీకి చెందిన కీలక వాణిజ్య




రహస్యాలు ప్రత్యర్థుల చేతికి వెళ్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. 'ప్రజలు గూగుల్‌ను బలవంతంగా కాకుండా, మంచి సేవలు అందిస్తుంది కాబట్టే వాడుతున్నారు' అని గూగుల్ రెగ్యులేటరీ వ్యవహారాల వైస్ ప్రెసిడెంట్ లీ-అన్నే ముల్హోలాండ్ స్పష్టం చేశారు. ఇప్పటికే మార్కెట్‌లో గట్టి పోటీ ఉందని, కోర్టు నిర్ణయం ఆవిష్కరణల స్థాయిని తక్కువ అంచనా వేసిందని కంపెనీ వాదిస్తోంది.

**షరతులకు అంగీకారం.. కానీ!**

గోప్యత, భద్రతా రక్షణలకు సంబంధించిన నిబంధనలను పాటించడానికి సిద్ధమని గూగుల్ తెలిపింది. అయితే డేటా షేరింగ్, సిండికేటెడ్ ఫలితాలు, ప్రకటనల పంపిణీ విషయంలో మాత్రమే స్టే కోరుతోంది.

# ఇటలీ ప్రపంచకప్ జట్టులో సౌతాఫ్రికా ఆటగాడు

భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్న టీ20 ప్రపంచకప్ 2026కు ఇటలీ అర్హత సాధించింది. ఈ మెగా టోర్నీకి ఆ జట్టు తొలిసారి క్వాలిఫై అయ్యింది. ఈ టోర్నీ కోసం 15 మంది సభ్యుల జట్టును నిన్న (జనవరి 17) ప్రకటించారు. వేన్ మ్యాడ్సన్ ఈ జట్టుకు నాయకత్వం వహిస్తాడు.

ఈ జట్టులో ఓ ఆసక్తికర ఎంపిక జరిగింది. 2017-21 మధ్యలో సౌతాఫ్రికా జాతీయ జట్టుకు ఆడిన 37 ఏళ్ల జేజే స్మట్స్ ఈ జట్టులో చోటు దక్కించుకున్నాడు. స్మట్స్ సౌతాఫ్రికా తరఫున 6 వన్డేలు, 13 టీ20లు ఆడాడు. స్మట్స్ ఇటీవల జరిగిన వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్-2025లో (ఔజూ) సౌతాఫ్రికా లెజెండ్స్‌కు ప్రాతినిథ్యం వహించాడు. ఆ టోర్నీలోని ఓ మ్యాచ్‌లో అతను ఏబీ డివిలియర్స్‌తో కలిసి విధ్వంసం సృష్టించాడు. 53 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్సర్ల సాయంతో 85 పరుగులు చేశాడు. కుడి చేతి వాటం ఓపెనింగ్ బ్యాటర్, స్లో లెఫ్ట్ ఆర్మ్ స్పిన్ బౌలర్ అయిన స్మట్స్.. ప్రస్తుతం జరుగుతున్న సౌతాఫ్రికా టీ20 లీగ్‌లో డర్బన్ సూపర్ జెయింట్స్ తరఫున కూడా ఆడుతున్నాడు. స్మట్స్ ఇటలీ పౌరసత్వం తన భార్య నుంచి సంక్రమించుకున్నాడు. కాగా, ఇటలీ వరల్డ్‌కప్ యూరప్ క్వాలిఫయర్స్‌లో రెండో స్థానంలో నిలవడం ద్వారా ప్రపంచకప్‌కు అర్హత సాధించింది. ఈ విభాగం నుంచి మరో జట్టుగా నెదర్లాండ్స్ ఉంది. ప్రపంచకప్ 2026లో ఇటలీ.. టు టైమ్ ఛాంపియన్స్ ఇంగ్లండ్, వెస్టిండీస్, బంగ్లాదేశ్, నేపాల్‌తో పాటు గ్రూప్-సిలో ఉంది.





ఇటలీ జట్టు ఫిబ్రవరి 9న బంగ్లాదేశ్ మ్యాచ్‌తో టీ20 వరల్డ్‌కప్ అరంగేట్రం చేయనుంది. కోల్‌కతా వేదికగా ఈ మ్యాచ్ జరునుంది. అనంతరం ఈ జట్టు ఫిబ్రవరి 12న ముంబైలో నేపాల్‌తో తలపడుతుంది.

**టీ20 ప్రపంచకప్ 2026కు ఇటలీ జట్టు..**

వేన్ మాడ్సెన్ (కెప్టెన్), మార్కస్ కాంపోపియానో, జియాన్ పియరో మీడే, జైన్ అలీ, అలీ హసన్, క్రిషన్ జార్జ్, హ్యారీ మానెంటి, ఆంథోనీ మోస్కా, జస్టిన్ మోస్కా, సయ్యద్ నఖ్వీ, బెంజమిన్ మానెంటి, జస్‌ప్రీత్ సింగ్, జేజే స్మట్స్, గ్రాంట్ స్టీవర్ట్, థామస్ డ్రాకా.

## బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డుకు మరో షాక్..

టీ20 ప్రపంచకప్-2026లో పాల్గొనేందుకు తమ జట్టును భారత్‌కు పంపబోమని మొండి పట్టుతో ఉన్న బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డుకు మరో భారీ షాక్ తగిలింది. బీసీబీ తాజాగా చేసిన 'గ్రూప్ స్వాపింగ్' ప్రతిపాదనను క్రికెట్ ఐర్లాండ్ నిర్మొహమాటంగా తిరస్కరించింది. తమ లీగ్ మ్యాచ్‌లను శ్రీలంకలోనే ఆడుతామని ఐరిష్ క్రికెట్ బోర్డు స్పష్టం చేసింది. ఈ మెగా టోర్నీలో బంగ్లాదేశ్ గ్రూపు-సిలో ఉంది. షెడ్యూల్ ప్రకారం బంగ్లా జట్టు తమ గ్రూపు మ్యాచ్‌లను కోల్‌కతా, ముంబై వేదికలగా ఆడాల్సి ఉంది. అయితే భద్రతా కారణాలను సాకుగా చూపిస్తూ ఈ మెగా టోర్నీ కోసం భారత్‌కు రాబోమని బంగ్లాదేశ్ పట్టుబడుతోంది. తాజాగా శనివారం ఢాకాలో ఐసీసీ ప్రతినిధి బృందం, బీసీబీ అధికారుల మధ్య సుదీర్ఘ చర్చలు జరిగాయి. భారత్‌లో కట్టుదిట్టమైన భద్రత కల్పిస్తామని ఐసీసీ హామీ ఇచ్చినా, బంగ్లాదేశ్ ప్రభుత్వం, బోర్డు మాత్రం వెనక్కి తగ్గడం లేదు. ఈ భేటిలో బంగ్లా క్రికెట్ బోర్డు ఐసీసీ ముందు మరో సరికొత్త ప్రతిపాదనను ఉంచింది. గ్రూప్-బిలో ఉన్న ఐర్లాండ్‌తో తమ గ్రూపును మార్పు చేయాలంటూ ఐసీసీని బీసీబీ కోరింది. ఐర్లాండ్‌తో గ్రూప్ స్వాపింగ్ చేసుకుంటే లీగ్ దశ మ్యాచ్‌లన్నింటినీ శ్రీలంకలో ఆడవచ్చని బంగ్లాదేశ్ భావించింది. కానీ అందుకు ఐర్లాండ్ నో చెప్పడంతో కథ మళ్లీ మొదటికే వచ్చింది. ఇదే విషయంపై ఐర్లాండ్ క్రికెట్ బోర్డు అధికారి ఒకరు




మాట్లాడుతూ.. "మేము మొదట నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారమే ఆడతాం. గ్రూప్ స్టేజ్ మొత్తం శ్రీలంకలోనే జరుగుతుంది" అని చెప్పుకొచ్చారు. కాగా ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను ఐపీఎల్ నుంచి విడుదల చేయడంతో ఈ వివాదం మొదలైంది. ఒకవేళ టోర్నీలో పాల్గొనేందుకు బంగ్లాదేశ్ జట్టు భారత్‌కు రాకపోతే పాయింట్లను కోల్పోవల్సి ఉంటుంది.

# స్పోర్ట్స్

## ఇటలీ జట్టులో దక్షిణాఫ్రికా మాజీ క్రికెటర్.. అన్నదమ్ములకు వరల్డ్‌కప్ బెర్తు..!




పొట్టి ప్రపంచకప్ పోటీలకు తొలిసారి అర్హత సాధించిన ఇటలీ పెద్ద జట్లకు షాకిచ్చేందుకు సిద్ధమవుతోంది. భారత్, శ్రీలంక వేదికగా ఫిబ్రవరి 7వ తేదీ నుంచి మొదలవ్వనున్న మెగాటోర్నీ కోసం ఆ దేశ బోర్డు స్క్వాడ్‌ను ప్రకటించింది. వెనే మ్యాడ్‌సెన్ కెప్టెన్‌గా 15 మందితో కూడిన బృందాన్ని ఆదివారం సెలెక్టర్లు వెల్లడించారు. అయితే.. క్వాలిఫయర్స్‌లో ఇటలీని సమర్థంగా నడిపించి.. ప్రపంచకప్ బెర్తు కట్టబెట్టిన జో బర్న్స్‌కు మాత్రం స్క్వాడ్‌లో చోటు దక్కలేదు. మొదటిసారి టీ20 ప్రపంచకప్ ఆడబోతున్న ఇటలీ పటిష్టమైన స్క్వాడ్‌తో వస్తోంది. భారత్, శ్రీలంక పరిస్థితులకు తగ్గట్టుగా.. కాంబినేషన్లను సరిచూసుకున్న ఇటలీ వెనే మ్యాడ్‌సెన్ నేతృత్వంలో వరల్డ్‌కప్ బరిలోకి దిగనుంది. ఆదివారం ప్రకటించిన స్క్వాడ్‌లో దక్షిణాఫ్రికా మాజీ క్రికెటర్ జేజే స్మట్స్(జీజీ ాఎబ్ం)కు చోటు దక్కింది. ఇక అన్నదమ్ములు హ్యారీ మనేటి, బెంజమిన్ మనేటిలను తీసుకున్నారు సెలెక్టర్లు.

ఇటలీ స్క్వాడ్ : వెనే మ్యాడ్‌సెన్(కెప్టెన్), మార్కస్ కంపోపియానో(వికెట్ కీపర్), గియాన్ పీరో మీడె, జియాన్ అలీ, అలీ హసన్, క్రిషాన్ జార్జ్, హ్యారీ మనేటి, ఆంథోని మొస్కా, సయ్యద్ నఖ్వీ, బెంజమిన్ మనేటి, జస్ప్రీత్ సింగ్, జేజే స్మట్స్, గ్రాంట్ స్టెవార్ట్, థామస్ డ్రాకా,

ఐసీసీ నిర్వహించే ఒక్క ప్రపంచకప్ అయినా ఆడాలనుకున్న ఇటలీ కల త్వరలోనే సాకారం కానుంది. షెడ్యూల్ ప్రకారం గ్రూప్ సీలోని ఇటలీ ఫిబ్రవరి 9న బంగ్లాదేశ్‌తో తలపడనుంది. అనంతరం.. ఫిబ్రవరి 12న నేపాల్‌తో, ఫిబ్రవరి 16న ఇంగ్లండ్‌తో, ఫిబ్రవరి 19న వెస్టిండీస్‌తో మ్యాడ్‌సెన్ బృందం ఢీకొననుంది.

# ఓవర్సీస్‌లో మెగా రికార్డ్.. 'మన శంకర వరప్రసాద్ గారు'తో చిరంజీవి కెరీర్ బెస్ట్!

మెగాస్టార్ చిరంజీవి బాక్సాఫీస్ వద్ద తన స్టామినాను మరోసారి నిరూపిస్తున్నారు. ఆయన కథానాయకుడిగా నటించిన 'మన శంకర వరప్రసాద్ గారు' అన్ని ఏరియాల్లోనూ అద్భుతమైన వసూళ్లతో దూసుకుపోతోంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు ఓవర్సీస్ మార్కెట్లలో కూడా ఈ చిత్రం సాలిడ్ రన్ కొనసాగిస్తూ సరికొత్త రికార్డులను నమోదు చేస్తోంది. విడుదలైన ఆరు రోజుల్లోనే బ్రేక్ ఈవెన్ పూర్తి చేసుకున్న ఈ సినిమా ఇప్పటికే లాభాల బాట పట్టింది. మేకర్స్ వెల్లడించిన వివరాల ప్రకారం, కేవలం ఆరు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.261 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్లు సాధించింది. ఆదివారం వసూళ్లు కలుపుకొని ఈ చిత్రం రూ.300 కోట్ల మార్క్‌ను కూడా టచ్ చేసినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఓవర్సీస్‌లో ముఖ్యంగా యూఎస్ మార్కెట్‌లో 'మన శంకర వరప్రసాద్ గారు' సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమా $3 మిలియన్ల మైలురాయిని అధిగమించింది. దీంతో చిరంజీవి కెరీర్‌లోనే నార్త్ అమెరికాలో అత్యధిక వసూళ్లు రాబట్టిన చిత్రంగా ఇది నిలిచింది. ఈ విషయాన్ని మేకర్స్ సోషల్ మీడియా ద్వారా అధికారికంగా ప్రకటించారు. ఇప్పటివరకు మెగాస్టార్ ఓవర్సీస్‌లో హయ్యెస్ట్ గ్రాస్ సాధించిన సినిమాగా 'సైరా నరసింహారెడ్డి' ($2.7 మిలియన్లు) ఉండగా, ఇప్పుడు ఆ రికార్డును 'మన శంకర వరప్రసాద్ గారు' బ్రేక్ చేసింది. ప్రస్తుతం ఉన్న ట్రెండ్ చూస్తుంటే, ఈ సినిమా పూర్తి రన్‌లో మరిన్ని రికార్డులు సృష్టించే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. సంక్రాంతి సీజన్‌లో విడుదలై, కంటెంట్‌తో పాటు చిరంజీవి మాస్ ఇమేజ్‌ను పూర్తిగా క్యాష్ చేసుకుంటూ 'మన శంకర వరప్రసాద్ గారు' టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద మెగా విజేతగా నిలుస్తోంది.






# మృణాల్- ధనుష్ పెళ్లి వార్తల వెనుక అసలు కథ.. రూమర్స్‌కు ఫుల్ స్టాప్


సినీ ఇండస్ట్రీలో ఒక పుకారు మొదలైతే అది ఎంత వేగంగా వ్యాపిస్తుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. తాజాగా అలాంటి ఒక రూమర్ సోషల్ మీడియాను హోరెత్తిస్తోంది. బాలీవుడ్ నటి మృణాల్ ఠాకూర్, కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ త్వరలో వివాహం చేసుకోబోతున్నారనే వార్తలు కొన్ని రోజులుగా నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. వాస్తవానికి వీరిద్దరూ కలిసి పబ్లిక్ ఈవెంట్స్‌లో అరుదుగా మాత్రమే కనిపించారు. అయినా సరే, అదే ఆధారంగా ఇద్దరి మధ్య సన్నిహిత బంధం ఉందంటూ కథనాలు మొదలయ్యాయి. ఇక ఫిబ్రవరి 14న పెళ్లి అంటూ డేట్ కూడా ఫిక్స్ చేసి సోషల్ మీడియాలో ప్రచారం జరగడంతో ఈ రూమర్ మరింత బలపడింది. ఇందుకు తోడు మృణాల్ సోషల్ మీడియాలో షేర్ చేసే పోస్టులకు తరచూ తమిళ పాటలు జత చేయడం కూడా ఈ ఊహాగానాలకు కారణమైంది. ఆమె తమిళ ఇండస్ట్రీకి దగ్గరవుతోందని, అందుకే ధనుష్‌తో రిలేషన్ ఉందని కొందరు నెటిజన్లు వ్యాఖ్యానించడంతో విషయం మరింత వైరల్‌గా మారింది. ధనుష్ ఎప్పటిలాగే ఇలాంటి వార్తలపై స్పందించకుండా తన సినిమాలపైనే దృష్టి పెట్టారు. అయితే పెళ్లి వార్తలు హద్దు దాటడంతో మృణాల్ టీమ్ రంగంలోకి దిగింది. తాజాగా ఆమె టీమ్ విడుదల చేసిన ప్రకటనలో ఈ రూమర్స్‌కు పూర్తిగా చెక్ పెట్టింది. "మృణాల్ ధనుష్ పెళ్లి గురించి వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదు. ఫిబ్రవరి 14న మృణాల్ వివాహం చేసుకోవడం లేదు. ప్రస్తుతం ఆమె వరుస సినిమాలతో బిజీగా ఉంది. ఒక సినిమా త్వరలో రిలీజ్‌కు సిద్ధమవుతుండగా, మరో సినిమా షూటింగ్‌లో ఉంది. ఇలాంటి సమయంలో పెళ్లి అన్న వార్తలకు లాజిక్ లేదు. ఆధారాలు లేని పుకార్లను నమ్మవద్దు" అని స్పష్టం చేసింది. అటు ధనుష్‌కు సన్నిహితులు కూడా ఇదే విషయాన్ని వెల్లడించారు. ఈ వార్తలు పూర్తిగా ఫేక్ అని, ఎలాంటి వాస్తవం లేదని కొట్టిపారేశారు. దీంతో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న పెళ్లి రూమర్స్‌కు అధికారికంగా బ్రేక్ పడినట్టే. మొత్తానికి, అభిమానులను గందరగోళానికి గురిచేసిన ఈ కథనాలన్నీ కేవలం ఊహాగానాలేనని తేలింది. ప్రస్తుతం మృణాల్, ధనుష్ ఇద్దరూ తమ తమ కెరీర్‌లపై ఫోకస్ పెట్టారని స్పష్టమవుతోంది. ఇక వీరి పెళ్లి గురించి మళ్లీ ఎలాంటి వార్తలు వస్తాయా? లేదా అన్నది కాలమే నిర్ణయించాలి.

# ధనుష్ సినిమాపై రూ. 84 కోట్ల నష్టపరిహారం..



కోలీవుడ్ నటుడు ధనుష్, బాలీవుడ్ హీరోయిన్ కృతి సనన్ జంటగా నటించిన రొమాంటిక్ డ్రామా మూవీ 'తేరే ఇష్క్ మే' వివాదంలో చిక్కుకుంది. తెలుగులో 'అమర కావ్యం' పేరుతో ఈ మూవీ రిలీజ్ అయిన విషయం తెలిసిందే. నవంబర్ 28న మొదట హిందీలో థియేటర్స్‌లోకి వచ్చిన ఈ చిత్రంపై ఈరోస్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ముంబై కోర్టును ఆశ్రయించింది. ఈ మూవీ దర్శకుడు, నిర్మాత ఆనంద్ ఎల్. రాయ్‌పై నష్టపరిహారం కోసం కోర్టు మెట్లు ఎక్కిందని బాలీవుడ్‌లో కథనాలు వస్తున్నాయి. 'తేరే ఇష్క్ మే' విడుదల సమయంలో 'రాంఝణా' చిత్రానికి సీక్వెల్ అని ప్రచారం చేశారు. ఇదే వారికి చిక్కులు తెచ్చింది. ధనుష్, దర్శకుడు ఆనంద్ ఎల్. రాయ్ కాంబినేషన్‌లో 'రాంఝణా' (ఝుఅయిష్ఘుఋఋ) చిత్రాన్ని 2013లో తెరకెక్కించారు. రూ. 35 కోట్ల బడ్జెట్‌తో ఈరోస్ ఇంటర్నేషనల్ సంస్థ ఈ మూవీని నిర్మించింది. బాక్సాఫీస్ వద్ద రూ. 105 కోట్లు రాబట్టి రికార్డ్ క్రియేట్ చేసింది. దీంతో ఈ చిత్ర యూనిట్‌కు మంచి ఇమేజ్ వచ్చింది. ఈ చిత్రానికి సీక్వెల్ అంటూ తేరే ఇష్క్ మే చిత్రాన్ని మేకర్స్ పబ్లిసిటీ చేసుకున్నారు. దీనిని ఈరోస్ సంస్థ తప్పుబట్టింది. తమ ప్రమేయం లేకుండా సీక్వెల్ అని ఎలా ప్రకటిస్తారంటూ ముంబై కోర్టును ఆశ్రయించింది. 'రాంఝణా' సినిమాకు సీక్వెల్ అని చెప్పుకుని భారీగా లాభపడ్డారని ఆ సంస్థ పేర్కొంది. ఆనంద్ ఎల్. రాయ్ చర్యల వల్ల తమ సినిమా ఇమేజ్ దెబ్బతిందని, అందుకు గాను రూ. 84 కోట్ల నష్టపరిహారం చెల్లించాలని ఈరోస్ కోరింది. 'రాంఝణా' సినిమాకు ఆనంద్ ఎల్. రాయ్ కేవలం దర్శకుడు మాత్రమేనని ఆ మూవీకి సంబంధించిన పూర్తి హక్కులు తమ వద్దే ఉన్నాయని ఈరోస్ చెప్పింది. తమ ప్రమేయం లేకుండా 'రాంఝణా' చిత్రానికి సీక్వెల్ అంటూ 'తేరే ఇష్క్ మే' చిత్రాన్ని ప్రమోట్ చేసుకున్నారని ఆ సంస్థ ఆరోపించింది. మరీ ముఖ్యంగా, తేరే ఇష్క్ మే టీజర్‌లో 'ఫ్రమ్ ది వరల్డ్ ఆఫ్ రాంఝణా, చవరల్డ్ ఆఫ్ రాంఝనా' వంటి హ్యాష్ ట్యాగ్‌లు ఉపయోగించబడ్డాయని ఈరోస్ హైలైట్ చేసింది. ప్రస్తుతానికి, తేరే ఇష్క్ మే నిర్మాతలు స్పందించలేదు.

# దుల్కర్ సల్మాన్ ఆకాశంలో ఒ ఒక తార టీం క్రేజీ న్యూస్.. హీరోయిన్ ఫస్ట్ లుక్, గ్లింప్స్ టైం ఫిక్స్




మాలీవుడ్ స్టార్ యాక్టర్ దుల్కర్ సల్మాన్ బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్టులను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో పవన్ సాదినేని దర్శకత్వంలో నటిస్తోన్న ఆకాశంలో ఒక తార ఒకటి. ఇప్పటికే రిలీజ్ చేసిన టైటిల్, ఫస్ట్ లుక్‌కు మంచి స్పందన వస్తోంది. చాలా రోజుల తర్వాత ఆకాశంలో ఒక తార చిత్రం హెడ్‌లైన్స్‌లో నిలిచింది. మేకర్స్ ఫైనల్‌గా హీరోయిన్ ఎవరనేది అధికారికంగా క్లారిటీ ఇవ్వనున్నారు. రేపు ఉదయం 11 గంటలకు హీరోయిన్‌ను ఫస్ట్ లుక్‌ను విడుదల చేయనున్నట్టు ప్రీ లుక్ ఒకటి షేర్ చేశారు. ఈ మూవీతో సాత్విక వీరవల్లి డెబ్యూ ఇస్తోంది. ఫస్ట్ లుక్‌తోపాటు గ్లింప్స్ కూడా లాంచ్ చేయనున్నట్టు ఇన్‌సైడ్ టాక్. ఈ చిత్రంలో శృతిహాసన్ ప్రముఖ పాత్రలో నటిస్తోంది. తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానున్న ఈ చిత్రాన్ని లైట్ బాక్స్, స్వప్నా సినిమాస్, వైజయంతీ మూవీస్, గీతా ఆర్ట్స్ పై సందీప్ గున్నం, రమ్య గున్నం నిర్మిస్తున్నారు.

### డెలివరీ సమయంలో మహిళకు సంభవించే గుండె వైఫల్యాన్ని

# అధునాతన ఎక్మో పద్ధతి సహాయంతోతల్లి ప్రాణాలను కాపాడిన హైదరాబాద్ హైటెక్ సిటీ యశోద హాస్పిటల్స్

**మహబూబ్ నగర్, జనవరి 21(స్పైన్యూస్):** ప్రసవ సమయంలో సంభవించే ప్రాణాంతక పరిస్థితి నుండి 23 ఏళ్ల ఒక మహిళ ప్రాణాలను కార్డియోజెనిక్ షాక్ ద్వారా యశోద హాస్పిటల్ డాక్టర్ల బృందం కాపాడింది. ఆమె ఆసుపత్రిలో చేరే సమయంలో వేరొక ఆసుపత్రి నుండి సిజేరియన్ అనంతరం యశోదలో చేర్చబడింది.ఈమె ఆ సమయంలో పెరిపార్టమ్ కార్డియోమయోపతితో బాధపడుతున్నపటికిని తమ అధునాతన సాంకేతిక విధానంతో విజయవంతంగా మహిళ ప్రాణాలను కాపాడిన యశోద వారికి అందరు అభినందనలు తెలిపారు గత ఏడాది డిసెంబర్ 17 న గుండె వైఫల్యం, తక్కువ స్పృహ స్థాయిలు కార్డియాక్ అరెస్ట్?తో నారాయణపేట జిల్లాకు చెందిన బిందు ప్రియ అనే 23 ఏళ్ల మహిళ యశోద హాస్పిటల్?లో చేరారు, ఈ పరిస్థితుల్లో ఆమె మూత్రపిండాలు కాలేయానికి సంబంధించిన బహుళ-అవయవ వైఫల్యంతో పాటు, 10-12% ఎజెక్షన్?తో బైవెంట్రిక్యులర్ పనిచేయడం లేదని, వైద్య పరీక్షలలో బయట పడింది. ఆమె పరిస్థితి తీవ్రతను గుర్తించి, కార్డియాలజీ, క్రిటికల్ కేర్, వాస్కులర్ సర్జరీ, ప్రసూతి, నెఫ్రాలజీ గ్యాస్ట్రోఎంటరాలజీ నిపుణులతో కూడిన బహుళ విభాగ బృందం అధునాతన ఎక్స్ట్రాకార్పోరియల్ మెంబ్రేన్ ఆక్సిజనేషన్ (ఎక్మో) మద్దతును ప్రారంభించడానికి త్వరిత నిర్ణయం తీసుకుంది. పేషేంట్ కు విఎ, విఎవి ఎక్మో మెకానికల్ వెంటిలేషన్?ను అందించి ఆమె అవయవాలు కోలుకుంటున్నప్పుడు ప్రాణాలను కాపాడే గుండె ఊపిరితిత్తుల మద్దతును అందించారు.డాక్టర్ల బృందం కృషితో ఇంటెన్సివ్ చికిత్స సమయంలో, పేషేంట్ క్రమంగా స్థిరమైన మెరుగుదలను చూపించారు. ఆమె స్థిరంగా కోలుకున్న తర్వాత ఎక్మో మద్దతు విజయవంతంగా తొలగించారు. అదే సమయంలో ఆమె గుండె, మూత్రపిండాలు, కాలేయ పనితీరు మెరుగుపడింది. నిర్మాణాత్మక తదుపరి సంరక్షణతో ఆమె డిసెంబర్ 29, 2025న వారం రోజుల్లోనే ఆరోగ్యకరమైన స్థితిలో డిశ్చార్జ్ చేయబడింది. "ప్రసవం సమయంలో కార్డియోమయోపతి త్వరగా క్షీణిస్తుందని, సరైన సమయంలో చికిత్స చేయకపోతే తరచుగా ప్రాణాంతకం కావచ్చని డాక్టర్




బృందం తెలియచేసింది. ఈ సందర్భంలో, ముందస్తు గుర్తింపు, వేగంగా ఎక్మో ప్రారంభించడం, ప్రత్యేక విభాగాలలో సజావుగా సమన్వయం కార్డియోజెనిక్ షాక్ తో పాటు బహుళ- అవయవ వైఫల్యానికి ట్రీట్మెంట్ చేయడానికి తమకు సహాయపడ్డాయని తెలిపారు. ఈ ఫలితం అధునాతన లైఫ్- సపోర్ట్ సిస్టమ్లు, అధిక-రిస్క్ ప్రసూతి అత్యవసర పరిస్థితులకు సిద్ధంగా ఉన్న అనుభవజ్ఞులైన బృందాలను కలిగి ఉండే ప్రాముఖ్యతను బలోపేతం చేస్తుంది" అని యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ డాక్టర్. దామోధర్ రెడ్డి గౌని (కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్) పేర్కొన్నారు.హైటెక్ సిటీ యశోద హాస్పిటల్స్ కన్సల్టెంట్ వాస్కులర్ ఎండోవాస్కులర్ సర్జన్ డాక్టర్ భవిన్ ఎల్. రామ్ మాట్లాడుతూ. "ఇటువంటి గుండె సంబంధిత అత్యవసర పరిస్థితుల్లో, పేషేంట్ ఆరోగ్యం నిలకడగా ఉంచడానికి సకాలంలో వాస్కులర్ యాక్సెస్, ఖచ్చితమైన ఎక్మో కాన్యులేషన్ చాలా ముఖ్యమైనవి. ఈ సమయంలో విఎ, విఎవి ఎక్మో సమన్వయంతో వెంటనే రక్తప్రసరణ జరగడానికి సహాయం చేస్తుంది, గుండె, బహుళ-అవయవ పునరుద్ధరణకు కీలకమైన సమయాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ విజయం అత్యంత నైపుణ్యం కలిగిన, బహుళ-విభాగ ఎక్మో బృందం బలాన్ని ప్రతిబింబిస్తుంది." అని అన్నారు." హైటెక్ సిటీ యశోద హాస్పిటల్స్ కన్సల్టెంట్ ఇంటెన్సివిస్ట్ (క్రిటికల్ కేర్) డాక్టర్ వెంకట్ రామన్ కోలా మాట్లాడుతూ, "బహుళ-అవయవ వైఫల్యంతో తీవ్రమైన కార్డియోజెనిక్ షాక్?ను నిర్వహించడానికి ప్రతీ నిమిషం క్లిష్టమైన సంరక్షణ నిర్ణయాలు అవసరం. నిరంతర పర్యవేక్షణ, అధునాతన వెంటిలేటరీ, మూత్రపిండ మద్దతు, బహుళ-విభాగ సహకారం పేషేంట్ ను ఆమె అనారోగ్యం అత్యంత క్లిష్టమైన దశ నుండి సురక్షితంగా కోలుకోవడంలో కీలకంగా మారాయి."అని అన్నారు. యశోద హాస్పిటల్స్ హై-రిస్క్ కార్డియాక్ ప్రసూతి అత్యవసర పరిస్థితులను నిర్వహించడంలో ముందంజలో ఉదన్నారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, అధునాతన ఎక్మో సేవలు 24 గంటల నిపుణుల సంరక్షణను అందిస్తోంది.

**యశోద హాస్పిటల్స్ గురించి :**

గత 30 సంవత్సరాలుగా హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్స్ ప్రపంచ స్థాయి ప్రమాణాలతో 4 బ్రాంచ్ లు (సికింద్రాబాద్, సోమాజిగూడ, మలక్పేట్, హైటెక్ సిటీ) 4 వేల పడకలు కలిగి ఉన్న అతిపెద్ద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్. వైద్య అవసరాలకు అనుగుణంగా అనుభవంతులైన వైద్యులచే, అధునాతన సాంకేతికతలతో ఇప్పుడు అందరికి చేరువలో కార్పొరేట్ వైద్య సేవలు, చురుకైన నాయకత్వం బలమైన నిర్వహణ వైద్య చికిత్సలో అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలను అందించే అత్యుత్తమ కేంద్రంగా యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ అభివృద్ధి చెందింది. పేషంట్ అవసరాలకు అనుగుణంగా అనునిత్యం మార్గనిర్దేశం చేస్తుంది. అరుదైన సంక్లిష్టమైన విధానాలకు కూడా సంపూర్ణ మిళిత విప్లవాత్మక సాంకేతికత ద్వారా చికిత్సలను అందిస్తోంది. యశోద గ్రూప్ మెడిసిన్, సర్జరీకి సంబంధించిన ప్రతి స్పెషాలిటీ, సబ్ స్పెషాలిటీలో అధునాతన రోగనిర్ధారణ, చికిత్సా సంరక్షణను అందించడం ద్వారా వైద్య నైపుణ్యం, అధునాతన విధానాలను నిర్వహిస్తుంది. భారతదేశంలోనే అతిపెద్ద వైద్య సదుపాయాలలో ఒకటిగా భావిస్తున్న తెలంగాణలోని హైదరాబాద్లో 4000 పడకల సామర్థ్యంతో 20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి ఉంది. సరసమైన ఖర్చులతో యశోద హాస్పిటల్స్ ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తుంది.

# బీజేపీ చేతిలోనే దేశం సురక్షితం

భారతీయ జనతా పార్టీ చేతిలోనే దేశం సురక్షితంగా ఉంటుందని ప్రజలు భావిస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. గత 12 ఏళ్లలో ఎన్నో రాష్ట్రాల్లో బీజేపీ ఘన విజయం సాధించిందని గుర్తు చేసుకున్నారు. తొలిసారి బంగాల్, తెలంగాణలో కూడా అధికారంలోకి రానున్నామని ఆశాభావం వ్యక్తం చేశారు. బీజేపీది మాత్రం ఎల్లప్పుడూ అభివృద్ధి మోడల్ అంటూ చెప్పుకొచ్చారు. దిల్లీలో బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, పలు వ్యాఖ్యలు చేశారు. అయితే బీజేపీలో సాధారణ కార్యకర్త కూడా పార్టీ జాతీయ అధ్యక్షుడు కాగలరని ప్రధాని మోదీ తెలిపారు. భారతీయ జనతా పార్టీ నిర్ణయాలు, ఎంపిక అన్నీ ప్రజాసామ్యయుతంగా ఉంటాయని చెప్పారు. దేశ సేవ, ప్రజాసేవ లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేస్తున్నాయన్నారు. కార్యకర్త కేంద్రంగా పార్టీ సిద్ధాంతాలు ఉంటాయని తెలిపారు. బీజేపీ కార్యకర్త అని అనిపించుకోవడమే తన గర్వకారణంగా ఉంటుందని ప్రధాని పేర్కొన్నారు.

**పార్టీ నిర్మాణం పటిష్టంగా ఉంది: ప్రధాని**

గతంలో ఎల్కే అద్వాణీ, వెంకయ్యనాయుడు నేతృత్వంలో ఘన విజయాలు సాధించామని మోదీ గుర్తు చేసుకున్నారు. అందరి కృషితోనే వరుసగా మూడుసార్లు అధికారంలోకి వచ్చేలా పార్టీ ఎదిగిందని చెప్పారు. గ్రామస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు పార్టీ నిర్మాణం పటిష్టంగా ఉందని తెలిపారు. బీజేపీ చేతిలోనే దేశం సురక్షితంగా ఉంటుందని ప్రజలు భావిస్తున్నట్లు మోదీ తెలిపారు.

**నాయకత్వం మారినా, గమ్యం మారొద్దు!**



"బీజేపీలో ప్రత్యేకంగా పదవులు, బాధ్యతలు ఇవ్వాల్సిన అవసరం లేదు. ప్రతి ఒక్క కార్యకర్త స్వయంగా బాధ్యతలు తీసుకోవాలి. పార్టీ కోసం కృషి చేయాలి. కొత్తగా వస్తున్న మార్పులను పార్టీ అందిపుచ్చుకోవాలి, అనుసరించాలి. రేడియో నుంచి ఏఐ పరిజ్ఞానం వరకు అన్నింటినీ ఉపయోగించుకోవాలి. పార్టీ బాధ్యతలను జీవనశైలిగా భావించాలి. బాధ్యతలు ఒకరి నుంచి ఒకరికి మారుతాయి, లక్ష్యం మారదు. నాయకత్వం మారినా మన గమ్యం మారొద్దు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలి" అంటూ మోదీ పిలుపునిచ్చారు.

**కేరళలో కూడా అవకాశాలు**

గత 12 ఏళ్లలో ఎన్నో రాష్ట్రాల్లో బీజేపీ ఘన విజయం సాధించిందని ప్రధాని మోదీ తెలిపారు. గతంలో గెలవని రాష్ట్రాల్లోనూ ఈ 12 పన్నెండేళ్లలో గెలిచి చూపించామని అన్నారు. తొలిసారి బంగాల్, తెలంగాణలో కూడా అధికారంలోకి రానున్నామని ఆశాభావం వ్యక్తం చేశారు. కేరళలో కూడా బీజేపీ గెలిచే అవకాశాలు ఉన్నాయని మోదీ అన్నారు. దేశంలో ఒక్కో పార్టీది ఒక్కో విధానమని, కాంగ్రెస్ పార్టీది కుటుంబ మోడల్ అంటూ విమర్శించారు. బీజేపీది మాత్రం ఎల్లప్పుడూ అభివృద్ధి మోడల్ అంటూ చెప్పుకొచ్చారు.

**నితిన్ నబీన్కు మోదీ అభినందనలు**


ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా తాను అభివర్ణించిన బీజేపీకి అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు నితిన్ నబీన్కు అభినందనలు తెలిపారు మోదీ. ఆయన బాధ్యత కేవలం బీజేపీని నిర్వహించడంతోనే ముగిసిపోదని అన్నారు. "పార్టీ విషయానికి వస్తే, నితిన్ బాస్, నేను ఒక పార్టీ కార్యకర్తను. ఇప్పుడు గౌరవనీయులైన నితిన్ నబీన్ జీ మనందరికీ అధ్యక్షుడు. ఆయన బాధ్యత కేవలం బీజేపీని నిర్వహించడం మాత్రమే కాదు, ఎన్డీఏ మిత్రపక్షాలన్నింటి మధ్య సమన్వయం ఉండేలా చూడటం కూడా" అని ప్రధానమంత్రి అన్నారు. రాబోయే దశాబ్దాల ప్రాముఖ్యాన్ని నొక్కి చెబుతూ, ప్రధాని మోదీ, "రాబోయే 25 సంవత్సరాలు చాలా ముఖ్యమైనవి. ఈ కాలంలోనే అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించాల్సి ఉంది. అది జరగడం ఖాయం" అని అన్నారు. నితిన్ పార్టీ వారసత్వాన్ని ముందుకు తీసుకువెళ్తారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. నితిన్ నబీన్లో ఉన్న యువశక్తి, అనుభవం పార్టీకి పనికొస్తుందని చెప్పారు. 45 ఏళ్ల నబిన్ ఆర్థిక, సామాజిక, సాంకేతిక రంగాలలో పెద్ద మార్పులను చూసిన తరానికి చెందినవారని తెలిపారు.

# తమిళనాడులో మళ్లీ గవర్నర్ Vs సర్కార్

అసెంబ్లీ ఎన్నికలు సమీపించిన వేళ తమిళనాడులో గవర్నర్ వర్సెస్ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహారం మళ్లీ మొదలైంది. తాజాగా మంగళవారం ఉదయం అసెంబ్లీ సెషన్ ప్రారంభం కాగానే రాజకీయ రగడ రాచుకుంది. శాసన సభను ఉద్దేశించి ప్రసంగించడానికి గవర్నర్ ఆర్ఎన్ రవి అసెంబ్లీకి చేరుకున్నారు. తొలుత తమిళనాడు రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. అనంతరం జాతీయ గీతాన్ని ప్లే చేసి, అందరూ ఆలపించాలని అసెంబ్లీ స్పీకర్ ఎం అప్పావుకు గవర్నర్ సూచించారు. అయితే అందుకు స్పీకర్ నిరాకరించారు. దీంతో అసెంబ్లీలో ప్రసంగించకుండానే గవర్నర్ ఆర్ఎన్ రవి వాకౌట్ చేశారు. అలా అసెంబ్లీ ప్రసంగించకుండా గవర్నర్ వాకౌట్ చేయండి ఇది మూడోసారి.

**మైక్ను స్విచ్ఛాఫ్ చేశారు, మాట్లాడనివ్వలేదు : గవర్నర్ కార్యాలయం**

అసెంబ్లీ నుంచి గవర్నర్ వాకౌట్ చేసిన వెంటనే, సభలో జరిగిన పరిణామాల వివరాలతో తమిళనాడు గవర్నర్ కార్యాలయం లోక్ భవన్ ఓ మీడియా ప్రకటన విడుదల చేసింది. 'సభలో పదేపదే గవర్నర్ ఆర్ఎన్ రవి మైక్ను స్విచ్ఛాఫ్ చేశారు. ఆయనను మాట్లాడనివ్వలేదు. దళితులపై దాడులు, దళిత మహిళలపై లైంగిక హింసాకాండ వంటి వ్యవహారాలను గవర్నర్ ప్రసంగంలో రాష్ట్ర ప్రభుత్వం చేర్చలేదు' అని గవర్నర్ కార్యాలయం విమర్శించింది. రాష్ట్ర ప్రభుత్వం తప్పులతడకగా ఉన్న ప్రసంగాన్ని తయారుచేసి గవర్నర్కు ఇచ్చిందని, అందుకే ఆయన ప్రసంగించేందుకు నిరాకరించారని స్పష్టం చేసింది. తమిళనాడుకు రూ.12 లక్షల కోట్లు విలువైన పెట్టుబడులు వచ్చాయనే అంశాన్ని



ప్రసంగంలో రాశారని, అది వాస్తవదూరమైన అంశమని పేర్కొంది. మరోసారి తమిళనాడు అసెంబ్లీలో జాతీయ గీతం అవమానాన్ని ఎదుర్కోవాల్సి వచ్చిందని లోక్భవన్ పేర్కొంది. ప్రాథమిక రాజ్యాంగ విధిని అసెంబ్లీ స్పీకర్ అమలు చేయలేదని తెలిపింది. ఈ కారణాల వల్లే అసెంబ్లీ నుంచి గవర్నర్ వాకౌట్ చేశారని వెల్లడించింది.

**మేం ఇచ్చిన ప్రసంగాన్నే చదవాలి : సీఎం స్టాలిన్**

రాష్ట్ర అసెంబ్లీ సంస్కృతి, సంప్రదాయాలకు తిలోదకాలిస్తూ గవర్నర్ ఆర్ఎన్ రవి వాకౌట్ చేశారని తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ ఆరోపించారు. అసెంబ్లీ సెషన్ ప్రారంభంలో గవర్నర్ ప్రసంగించాలనే సంప్రదాయానికి తూట్లు పొడిచారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తయారుచేసి ఇచ్చిన ప్రసంగాన్నే గవర్నర్ చదవాల్సి ఉంటుందని, అందులో ఆయన అభిప్రాయాలను చేర్చే అవకాశమే ఉండదని సీఎం స్టాలిన్ తేల్చి చెప్పారు. ప్రసంగంలోకి గవర్నర్ అభిప్రాయాన్ని చేర్చేలా అసెంబ్లీ రూల్స్ ఏవీ లేవన్నారు. ఆర్ఎన్ రవి ఉద్దేశపూర్వకంగానే గత కొన్నేళ్లుగా ఇలా చేస్తున్నారని సీఎం ఆరోపించారు. ఈవిధంగా చేయడం రాష్ట్ర అసెంబ్లీని అవమానించడమే అవుతుందన్నారు. అందుకే రాష్ట్రానికి గవర్నర్ అక్కరలేదనే వైఖరికి డీఎంకే కట్టుబడి ఉందని స్టాలిన్ చెప్పారు. గత సీఎంలు అన్నాదురై, కరుణానిధి కూడా ఇదే విధమైన వైఖరితో పనిచేశారన్నారు. తాను కూడా వారి బాటలోనే నడుస్తున్నట్లు పేర్కొన్నారు.

**గవర్నర్ ప్రసంగించినట్టుగానే నమోదు చేయిస్తాం : సీఎం**

"తమిళనాడు ప్రజల ఓట్లతో ఎన్నికైన మెజారిటీ ప్రభుత్వాన్ని గవర్నర్ గౌరవించి తీరాలి. ఆర్ఎన్ రవి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజా వేదికల్లో విష ప్రచారం చేస్తున్నారు. అసెంబ్లీలోనే ప్రభుత్వానికి వ్యతిరేకంగా గవర్నర్ మాట్లాడుతా నంటే ఒప్పుకోం. గవర్నర్ వాకౌట్ చేసి వెళ్లిపోయినా ఆయన ప్రసంగం ఇంగ్లిష్ కాపీని అందరు ఎమ్మెల్యేల సిస్టమ్లలోకి అప్లోడ్ చేశాం. వారంతా దాన్ని చదువుకుంటారు. అందు వల్ల గవర్నర్ ప్రసంగించినట్టుగానే అసెంబ్లీ ప్రొసీడింగ్స్లో వివరాలను నమోదు చేయిస్తాం. దీనిపై అసెంబ్లీలో ఒక తీర్మానాన్ని కూడా ఆమోదించాం" అని సీఎం స్టాలిన్ వెల్లడించారు.

**తమిళనాడు స్పీకర్కు ఓంబిర్లా బర్త్డే విషెస్**

ఇక ఇదే సమయంలో మంగళవారం రోజు తమిళనాడు అసెంబ్లీ స్పీకర్ ఎం అప్పావుకు లోక్సభ స్పీకర్ ఓంబిర్లా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా ఒక ట్వీట్ చేశారు.

## ఢిల్లీ ప్రజలకు గుడ్న్యూస్

**ఢిల్లీ :** దేశ రాజధాని వాసులకు వాసులకు ఎయిర్ క్వాలిటీ మెనేజ్మెంట్ శుభవార్త తెలిపింది. అక్కడి వాయికాలుష్య తీవ్రత గతంతో పోలిస్తే కొంతమేర తగ్గినట్లు పేర్కొంది. దీంతో గ్రేడ్-4 నేపథ్యంలో విధించే కఠిన ఆంక్షలకు తాత్కాలిక సడలింపు ఇస్తున్నట్లు పేర్కొంది. ఢిల్లీ నగరం తీవ్రమైన గాలికాలుష్య సమస్యతో సతమతమవుతున్న సంగతి తెలిసిందే. గాలి నాణ్యత గత ఆదివారం 440కి చేరుకొని అత్యంతప్రమాదర స్థాయికి చేరుకుంది. ఈ నేపథ్యంలో గ్రేడ్-4కు విధించే కఠిన ఆంక్షలు విధిస్తూ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ఆదేశాలు జారీ చేసింది. అయితే ఈ రోజు ఉదయం గాలినాణ్యత 378గా నమోదైంది. దీంతో ఆంక్షలకు తాత్కాలిక సడలింపు ఇచ్చింది. అయితే గ్రేడ్-4 ఆంక్షల సమయంలో నగరంలో కఠిన ఆంక్షలు ఉంటాయి. నిర్మాణ రంగ కార్యకలాపాలు పూర్తిగా నిలిచిపోతాయి. అత్యవసరమైతే తప్ప డీజిల్ ట్రక్కులను నగరంలోకి అనుమతించరు. జనరేటర్లతో నడిచే పరిశ్రమలను తాత్కాలికంగా నిలిపివేస్తారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో వర్క్ ఫ్రమ్ హోమ్ సిఫారసు చేస్తారు. కాగా సాధారణ సమయంలోనే వాయు కాలుష్యం అధికంగా ఉండే ఢిల్లీలో శీతాకాలంలో దాని ప్రభావం మరింత అధికంగా ఉంటుంది.

## సత్యం కుంభకోణం మరోసారి తెరపైకి..

### రామలింగరాజు సహా 213 మందికి ఈడీ కోర్టు నోటీసులు

**ముంబై :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ను, దేశ కార్పొరేట్ రంగాన్ని కుదిపేసిన సత్యం కంప్యూటర్స్ కుంభకోణం మరోసారి వార్తల్లోకి వచ్చింది. ఈ స్కామ్తో ముడిపడి ఉన్న జన్వాడ భూముల వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ప్రత్యేక కోర్టు.. సత్యం వ్యవస్థాపకుడు బైర్రాజు రామలింగరాజు, ఆయన కుటుంబ సభ్యులు నందిని రాజు, తేజ రాజులతో పాటు మొత్తం 213 మందికి నోటీసులు జారీ చేసింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ఈడీని ఆదేశిస్తూ, తదుపరి విచారణను ఈ నెల 27వ తేదీకి వాయిదా వేసింది.ఈ కేసులో ఏ-153గా ఉన్న శతభిష కంపెనీలో డైరెక్టర్గా పనిచేసిన అభినవ్ అల్లాడి (ఏ-12) అనే వ్యక్తి ఇటీవల ఈడీ కోర్టులో పిటిషన్ దాఖలు చేయడంతో ఈ వ్యవహారం మళ్లీ మొదటికొచ్చింది. జన్వాడ భూముల కొనుగోళ్లలో జరిగిన మోసపూరిత లావాదేవీల గురించి తనకు పూర్తి సమాచారం తెలుసని, తన వాంగ్మూలాన్ని సాక్షిగా నమోదు చేసుకోవాలని ఆయన కోర్టును అభ్యర్థించారు. సత్యం స్కామ్ ద్వారా వచ్చిన వేల కోట్ల రూపాయలను హైదరాబాద్ శివార్లలోని విలువైన భూముల కొనుగోలుకు మళ్లించారని ఆయన తన పిటిషన్లో ఆరోపించారు.ప్రధానంగా, శంషాబాద్ సమీపంలోని జన్వాడ గ్రామ పరిధిలో సర్వే నంబర్లు 306 నుంచి 316 మధ్య ఉన్న సుమారు 90 ఎకరాల భూమిని శతభిష కంపెనీ, దాని డైరెక్టర్లు మోసపూరితంగా కొనుగోలు చేశారని పిటిషనర్ పేర్కొన్నారు. ఈ భూముల ప్రస్తుత మార్కెట్ విలువ రూ.5,000 కోట్లకు పైగా ఉంటుందని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. కొందరు ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులతో కుమ్మక్కై, రెవెన్యూ రికార్డులను తారుమారు చేసి బినామీ లావాదేవీలకు పాల్పడ్డారని ఆరోపించారు.మనీ లాండరింగ్ నిరోధక చట్టం (ఖఓఒం) ప్రకారం ఈ భూములను నేరపూరిత ఆస్తులుగా గుర్తించాల్సి ఉన్నప్పటికీ, ఈడీ అధికారులు కొందరితో కుమ్మక్కై అలా చేయలేదని వాదించారు. ఈ మోసంలో తాను కూడా బాధితుడినేనని, అసలు భూ యజమానులతో ఒప్పందాలు చేసుకుని తాను కూడా నష్టపోయానని అభినవ్ తన పిటిషన్లో పేర్కొన్నారు. ఆయన వాదనలు విన్న న్యాయస్థానం, ప్రతివాదులందరికీ నోటీసులు జారీ చేసింది.2009లో వెలుగుచూసిన సత్యం కంప్యూటర్స్ కుంభకోణంలో కంపెనీ ఖాతాలను తారుమారు చేసి, షేర్ల ధరలను కృత్రిమంగా పెంచి రామలింగరాజు భారీ మోసానికి పాల్పడ్డారని ఆరోపణలు ఎదుర్కొన్నారు. ఈ కేసులో ఆయనకు జైలు శిక్ష కూడా పడింది. ఇప్పుడు జన్వాడ భూముల రూపంలో ఈ కేసు మళ్లీ తెరపైకి రావడం సర్వత్రా ఆసక్తిని రేపుతోంది.

## భారత్లోకి పాకిస్థాన్ ఎయిర్లైన్స్ లలోగో బెలూన్- భద్రతాసంస్థలు అలర్ట్




పాకిస్థాన్ ఇంటర్నేషనల్ ఎయిర్ లైన్స్ (పీఐఏ) లోగో కలిగిన విమానం ఆకారపు బెలూన్ హిమాచల్ప్రదేశ్లో కలకలం రేపింది. కులు జిల్లా బష్లా గ్రామంలోని ఓ రైతు పొలంలో పాకిస్థాన్ విమానయాన గుర్తుతో ఒక అనుమానాస్పద బెలూన్ కనిపించింది. దీంతో భయాందోళనలకు గురైన స్థానిక ప్రజలు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే స్పందించిన పోలీసులు అక్కడకి చేరుకుని ఆ బెలూన్ స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేపట్టారు. బష్లా గ్రామంలోని రజనీ అనే మహిళా రైతు తన పొలంలో బెలూన్ను మొదటగా చూశారు. దీనిని చూసి భయపడిన ఆమె గ్రామ సర్పంచ్ జోగింద్ర ఠాకూర్కు సమాచారమిచ్చారు. దీంతో ఆయన ఈ విషయాన్ని పోలీసులకు చెప్పడంతో, వారు దాన్ని ఎవరూ తాకవద్దని ప్రజలను అప్రమత్తం చేశారు. వెంటనే ఆ ప్రాంతానికి చేరుకుని బెలూన్ను స్వాధీనం చేసుకుని దానిపై విచారణ చేపట్టారు. ఆ బెలూన్ను పరిశీలించిన పోలీసులు దానిపై 'పీఐఏ' లోగోతో పాటు ఉర్దూ, ఇంగ్లిష్లో 'ఎస్జీఏ' అని రాసి ఉన్నట్లు వివరించారు. అయితే, ఇలా జరగడం ఇదే మొదటి సారి కాదని, గత కొన్నేళ్లుగా, జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఈ లోగోతో ఉన్న బెలూన్లు లభించాయని పోలీసులు వెల్లడించారు. కాగా, ఇప్పటి వరకూ ఆ బెలూన్లు ఎలా వస్తున్నాయి? వాటి వెనుక ఉన్న ఉద్దేశమేంటి? అనేది తెలియడం లేదని చెబుతున్నారు. ఈ విషయాన్ని తాము అంత తేలికగా తీసుకోబోమని, తీవ్రంగా పరిగణిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

దీనిపై కులు సూపరింటెండెంట్ మదన్ లాల్ కౌశల్ మీడియాతో మాట్లాడారు. "మేము స్వాధీనం చేసుకున్న బెలూన్పై ఇప్పటి వరకు జరిపిన దర్యాప్తులో ఎలాంటి చిప్గానీ, గూఢచారానికి సంబంధించిన ఇతర అనుమానాస్పద పరికరాలు ఆ బెలూన్లో లభించలేదు. దీని గురించి సమగ్ర దర్యాప్తు జరుపుతున్నాం. ప్రజలకు ఏవైనా అనుమానాస్పద వస్తువులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే మాకు సమాచారం ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశాం" అని ఆయన వివరించారు.

**మైనర్లను గూఢచర్యానికి ప్రేరేపిస్తూ**

అంతకుముందు ఇటీవల పాకిస్థాన్కు చెందిన నిఘా సంస్థ ఐఎస్ఐ కోసం గూఢచర్యం చేస్తున్న 15 ఏళ్ల బాలుడిని పఠాన్కోట్ పోలీసులు అరెస్ట్ చేశారు. భారత్కు చెందిన మైనర్లతో గూఢచర్యం నెట్వర్క్ను ఏర్పాటు చేయడానికి ఐఎస్ఐ ఏజెంట్లు కుట్ర పన్నినట్లు గుర్తించామని పోలీసులు వెల్లడించారు. ఇందులో భాగంగా జమ్మూకశ్మీర్, పంజాబ్, హరియాణాకు చెందిన పలువురు మైనర్లను ట్రాప్ చేసి, ఉగ్రవాదం వైపు ఆకర్షితులయ్యేలా వారు ప్రేరేపిస్తున్నారని వివరించారు. ఇప్పటివరకు హరియాణా, పంజాబ్కు చెందిన 12 మంది, జమ్మూకశ్మీర్కు చెందిన 25 మంది మైనర్లను ఐఎస్ఐ ఏజెంట్లు ట్రాప్ చేసినట్లు గుర్తించామని తెలిపారు. వారి కదలికలపై దర్యాప్తు బృందాలు నిఘా పెట్టినట్లు పేర్కొన్నారు. వీరంతా 14 నుంచి 17 ఏళ్లలోపు వారేనన్నారు. మొదట పాక్ హ్యాండ్లర్లు మైనర్ల ఫోన్లకు లింక్లు పంపిస్తున్నారని, వాటిని క్లిక్ చేయగానే వారి ఫోన్లను క్లోన్ చేస్తున్నారని చెప్పారు. వారి ఫోన్లు క్లోన్ చేసి ఉండడంతో బాలురు తమ ఫోన్లలో సేవ్ చేసే కంటెంట్ను వారి ప్రమేయం లేకుండానే హ్యాండ్లర్లు సేకరిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉన్న బాలుడి ఫోన్ను స్కాన్ చేయగా అతడు పాక్కు చెందిన ఐఎస్ఐ ఆధారిత ఏజెన్సీలు, ఉగ్రవాద గ్రూపుల నిర్వాహకులతో పలుమార్లు సంప్రదింపులు జరిపినట్లు తేలిందని చెప్పారు. వారి సూచనల ఆధారంగా అతడు సైనిక స్థావరాల వీడియోలను చిత్రీకరిస్తున్నట్లు, భద్రతా కాన్వాయ్ల కదలికలను లీక్ చేస్తున్నట్లు గుర్తించామని తెలిపారు. ఐఎస్ఐ ఏజెంట్లతో సంప్రదింపుల కోసం అతడు ఎన్క్రిప్టెడ్ యాప్లను కూడా వినియోగిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇటువంటి ప్రమాదకర ముఠాల చేతిలో పడకుండా పిల్లలను రక్షించాలంటే, తల్లిదండ్రులు తమ పిల్లల ఆన్లైన్ కార్యకలాపాలను నిరంతరం పర్యవేక్షించాలని పోలీసులు సూచించారు.

VaarthaTarangalu Printed Published Edited and Owned by K.A.Vijayaraju Printed at SR Publications,Amberpet,Hyderabad. Published from PRME Home.Old Bus Stand Road Mahabubnagar - 509001 ,Editor K.A.Vijayaraju Ph.08542-222208 ,Website: www.vaarthatarangalu.com,Email: vtarangalu_222208@rediffmail.com,RNI.NO:APTEL 2004/14137